ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి 112607

సంపుటి 12 : సంచిక 153 * సికిందరాబాద్ 5—3—1972 ఆదివారం * 8 పేజీలు : 20 పైసలు (Inclusive of Excise Duty)

బర్త్‌డే అండ్ వెడ్డింగ్ కేక్స్ స్పెషలిస్ట్స్
KARACHI BAKERY
మొజంజాహి మార్కెట్ సిండికేట్‌బ్యాంక్ ఎదురుగా హైదరాబాద్ ఫోన్ 43502

నాణ్యతకు దారుడ్యానికి మన్నికకు పేరుపొందింది
గణేష్
రోలింగ్ షట్టర్సు
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్సు
1-8-1024 చిక్కడపల్లి సికిందరాబాద్-3 ఫోన్: 77757



ఆంధ్రప్రదేశ్‌తో సహా ఆరు రాష్ట్రాల్లో 576 అసెంబ్లీ స్థానాలకు నేడే పోలింగ్

రాష్ట్రంలో 124 లక్షల మంది వోటర్లు కల 144 నియోజక వర్గాల్లో ఈరోజే వోటింగ్

న్యూఢిల్లీ, మార్చి 4 (యు.యన్.ఐ)

విధానసభ ఎన్నికలలో రేపు మొదటిరోజు పోలింగ్‌నాడు ఆరు రాష్ట్రం లోని 576 నియోజక వర్గాలలోని వోటర్లు వోటింగులో పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో 144 బీహార్‌లో 86, గుజరాత్‌లో 88, హిమాచలప్రదేశ్‌లో 48, మహారాష్ట్రలో 103, మైసూరులో 107 నియోజకవర్గాలలోను పోలింగ్ జరుగుతుంది.

రేపు పోలింగ్ జరిగే నియోజకవర్గాలలో ఆంధ్రప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో రెండింటిలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనప్పటికీ అక్కడ రేపు పోలింగు జరుగదు.

మంచుకురుస్తున్న దృష్ట్యా హిమాచలప్రదేశ్‌లోని మూడు నియోజకవర్గాలలో పోలింగు వాయిదావేసారు. మొత్తం 2727 నియోజకవర్గాలలోని ఐదువందల నియోజకవర్గాలలో రేపు పోలింగ్ జరుగుతుంది. మొత్తం మూడుకోట్ల 50 లక్షలమంది వోటింగులో పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్

రేపు ఉదయంనుండి ఆంధ్రప్రదేశ్‌లోని 144 నియోజకవర్గాలలో పోలింగ్ ప్రారంభమవుతుంది. కోటి 24లక్షలమంది వోటింగ్‌లో పాల్గొంటారు.

21 జిల్లాలలో రేపు జరిగే మొదటి ఎన్నికల్లో తదేకంగా ... జిల్లా పరిషత్తు చైర్మన్ పోటీచేస్తున్న నియోజకవర్గాలు కూడా ఉన్నవి.

మిగతా 126 నియోజకవర్గాలలో 8వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

17 నియోజకవర్గాలలోని వోటర్ల ప్రాతం ఎన్నికల సంరంభాన్ని కాస్తా కూడా చవిచూడరు ఆ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనందున ఇక్కడ పోలింగ్ జరుగదు.

పోటీలేకుండా ఎన్నికైన వారిలో విధానసభ స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి పి.సి.సి. మాజీ అధ్యక్షుడు శ్రీ వి. నర్సారెడ్డి ఉన్నారు.

రేపు పోలింగ్ జరిగే 144 నియోజకవర్గాలలోను పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య 144 మంది కాంగ్రెస్ 31 మంది మితవాదకమ్యూనిస్టులు 15మంది,మార్క్సిస్టులు,స్వతంత్ర 12 జనసంఘం26 సంపూర్ణ తెలంగాణా ప్రజాసమితి 99, ప్రతిపక్ష కాంగ్రెస్ 6, డి.ఎమ్.కె ఇండిపెండెంట్లు 4, 298 మందివీరిలో చాలాభాగం కాంగ్రెస్ తిరుగుబాటుదార్లు ఉన్నారు.

1967 సంవత్సరం జనరల్ ఎన్నికలలో 9,400 వోట్ల మెజారిటీతో స్వతంత్ర జిల్లా కరీంనగర్‌లోని మంథని నియోజకవర్గంనుండి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఎన్నికైనారు. ఇప్పుడు ఆయన అదే నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు ఆయన ప్రత్యర్థి సంపూర్ణ తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఇ.వి. పద్మనాభన్. ఇదే జిల్లాలోని సిరిసిల నియోజకవర్గంలో ... తున్న వనమహ...

ఎన్నికల కొట్లాటలు

హైదరాబాద్ మార్చి 4 (పి. టి. ఐ)

హొస్నూరు నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిని బలపరుస్తూ గత రాత్రి నిర్వహించిన జరిగిన ఊరేగింపుపై ప్రత్యర్థి వర్గాల కర్రలు ఆయుధాలతో దాడి చేయగా 60 మంది గాయపడ్డారు. పది మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

గుంటూరు జిల్లా రేపల్లె రోడ్డు వద్ద యీ సంఘటన జరిగినది.

నేటి ఉదయం వరకు అరెస్టులేమీ జరుగలేదు.

శ్రీ కాకుళం జిల్లాలో ఇద్దరికి కత్తి పోట్లు

శ్రీ కాకుళం జిల్లాలోని బారువా పట్టణంలో స్వతంత్ర పార్టీ కార్యకర్తలు ఇద్దరిని కత్తితో పొడిచి మరి కొందరికి తీవ్రంగా గాయాలు తగిలేటట్లు ప్రత్యర్థివర్గాలకుచెందిన కార్యకర్తలు దాడిచేసారని స్వతంత్ర పార్టీ వర్గాలవారు విశాఖపట్టణంలో చెప్పారు.

గాయాలు తగిలిన వారిని సోంపేట ... ఆసుపత్రిలో చేర్చారు.

కోటగిరి, సాలాడరోడ్డువద్ద ఎర్రొండ గ్రామంవద్ద ఇండిపెండెంట్ అభ్యర్థి అనుయాయులు ప్రయాణం చేస్తున్న లారీ తల క్రిందుకాగా 18 సంవత్సరాల యువకుడు అక్కడి కక్కడే మరణించాడు. మరి ఎనిమిదిమంది గాయపడ్డారని హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కేంద్రానికి సమాచారం అందినది.

పాకిస్తాన్‌లోని బెంగాలీలు : బంగ్లాదేశ్‌కు పంపటానికై రష్యా యత్నాలు

న్యూఢిల్లీ, మార్చి 4 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్‌లోని బంగాలీలను బంగ్లాదేశ్‌కు పంపే విషయమై అనుమతించాలని సోవియట్ రష్యా ... బంగ్లాదేశ్ ... రేడియో ప్రకటించింది.

నిన్న మాస్కోలో రష్యా విదేశాంగ మంత్రి ఆంద్రే గ్రామికో బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుస్ సమదఆజాద్ ... ఇద్దరూ చర్చలు జరిపారని రేడియో తెలియజేసింది.

13 వరకు నగరంలో నిషేధాజ్ఞలు అమలు

హైదరాబాద్, మార్చి 4

ఊరేగింపులు, ప్రదర్శనలపై లాఠీలు వగైరాలు పట్టుకొన్ని తిరగడం రాళ్ళు పోగుచేయడంవంటి వాటిపై నిషేధాజ్ఞలు 6వ తేదీనుండి 13వ తేదీవరకు అమలులో ఉంటాయని జంటనగరాల పోలీసు కమిషనర్ ... ఒక ప్రకటనలో తెలియజేశారు.

కిసింజర్ అపహరణకు 'సన్యాసిని' కుట్ర

అమెరికా రహస్య పోలీసు శాఖ ఆరోపణ

హారిస్‌బర్గ్, మార్చి 4 (రాయిటర్)

ఇండో-చైనాలో అమెరికన్ బాంబు దాడులను ఆపించే నిమిత్తం నిక్సన్ ప్రధాన సలహాదారు డాక్టర్ హెన్రీ కిసింజర్‌ను అపహరించుటకు సిస్టర్ ఎలిజబెత్ మెకాలిస్టర్ అనే సన్యాసిని ఒక పథకాన్ని రూపొందించినట్లు అమెరికా రహస్య పోలీసు శాఖ ఆరోపించింది.

సిస్టర్ ఎలిజబెత్, మరి ఆరుగురిపై ఆరోపించిన కుట్ర కేసులోని ప్రధాన ఆరోపణలలో కిసింజర్ అపహరణ పథకంకూడా ఒకటి.

ఈ పథకాన్ని గురించి సిస్టర్ ఎలిజబెత్ ఫాదర్ ఫిలిప్ బెరిగాన్ అనే వ్యక్తితో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించినట్లు రహస్య పోలీసుశాఖ ఆరోపించింది.

కిసింజర్‌ను అపహరించి ఆయన విడుదలకు కొన్ని షరతులను విధించాలని, ఎలిజబెత్ ఒక లేఖలో పేర్కొన్నట్లు పోలీసు శాఖ ఆరోపించింది. ఉత్తర వియత్నాం, లావోస్, కాంబోడియాలపై అమెరికా బాంబు దాడుల విరమణ, రాజకీయ ఖైదీల విడుదల ... ఉన్నాయని ...

'పాకిస్తాన్‌పై దాడి జరిపామన్న' చైనీస ఆరోపణ నిర్హేతుకం

సమితి సంఘంలో భారత ప్రతినిధి ఖండన

ఐక్యరాజ్యసమితి, మార్చి 4 (యు.పి.ఐ)

పాకిస్తాన్‌పై ఇండియా దాడి జరిపినదనే చైనా ఆరోపణను భారత ప్రతినిధి బరకత్ అహ్మద్ ఖండించారు.

సాధారణ కార్యకలాపాల నిర్వహణకై ఒక బృందాన్ని ఏర్పాటుచేసే నిమిత్తం వలసరాజ్య నిర్మూలనా సంఘం సమావేశమైన సందర్భంలో ప్రసంగిస్తూ భారత ప్రతినిధి పైవిధంగా ఖండించారు.

పాకిస్తాన్‌పై దాడికి తలపడి, ఆక్రమిత ప్రాంతం నుండి సేనల ఉపసంహరణకు ఇంకా నిరాకరిస్తుండడం ద్వారా ఐక్యరాజ్య సమితి నియమావళిని భారత ప్రభుత్వం ఉల్లంఘించినదనే చైనా ఆరోపణ నిరాధారమనీ పలు రాజ్యాలు గుర్తించిన దేశానికి భారత ప్రభుత్వం కేవలం తోడ్పడినదని అహ్మద్ అన్నారు.

తొమ్మిదిమంది సభ్యులుండే ఆకార్యావరణ బృందంలో భారత ప్రతినిధిని కూడా చేర్చుకోవాలని వలసతత్వ నిర్మూలన సంఘం ... (యుగోస్లావియా) ప్రతిపాదించినప్పుడు చైనా ప్రతినిధి చాంగ్‌యంగ్ కువాన్ తన సమ్మతి ప్రకటించకుండా పైవిధంగా ఆరోపణ చేశారు.

ఆ బృందంలో భారతదేశానికి సభ్యత్వం లభింపచేయాలనే ప్రతిపాదనను ఇండోనేషియా బలపరిచినది.

భారత ఉపఖండంలో జరిగిన యుద్ధం లను చైనీస్ ప్రతినిధి వక్రీకరించి చెప్తున్నారని సోవియట్ ప్రతినిధి విమర్శించారు. శాంతి నియమాలను బంగ్లాదేశ్ ప్రజలపై పాకిస్తాన్ సైనిక పాలకులు హత్యాకాండకు తలపడ్డారని, ఇప్పుడు బంగ్లాదేశ్‌ను నిర్మిష్ట దేశాల ప్రభుత్వాలు గుర్తించాయని ఆయన అన్నారు.

రష్యా ప్రభుత్వంతో వ్యవహరిస్తున్నదని వాస్తవాలను మరుగు పరుస్తున్నదని, ఆటలు రష్యా మద్దతువల్లనే పాకిస్తాన్‌పై ఇండియా దురాక్రమణకు తలపడినదనీ చైనీస్ ప్రతినిధి ప్రత్యారోపణ చేసారు.

దురాక్రమణ అనే పదాన్ని చైనీస్ ప్రతినిధి ఉపయోగించడంపట్ల అహ్మద్ ఆక్షేపణ తెలిపారు. అవిధమైన ఆరోపణ అసంగతము నిర్హేతుకమునని ఆయన అన్నారు.

నిక్సన్, చౌ ప్రకటనలో కాశ్మీర్ ప్రస్తావనపై 'ప్రావ్దా' ఆందోళన

మాస్కో, మార్చి 4 (పి.టి.ఐ)

నిక్సన్, చౌ-ఎన్-లై సంయుక్త ప్రకటనలో కాశ్మీర్ సమస్యను ప్రస్తావించడంపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతోపాటు సోవియట్ పత్రికలు కూడా ఆందోళన ప్రకటించాయి.

... "అనుచితపు జోక్యం" అనే శీర్షిక క్రింద 'ప్రావ్దా' వ్యాఖ్యానించింది.

...

నోటీసు
మార్చి ఐదవతేదీ జంటనగరాలలో పోలింగ్ జరిగే రోజు అయినకారణంగా ఉద్యోగుల సంఘం కోర్కెపై మా కార్యాలయానికి సెలవు ప్రకటిస్తున్నాము. కనుక 6వ తేదీ సంచిక వెలువడదు. పాఠకులు, ప్రకటనకర్తలు గమనించ ప్రార్థన.
—మేనేజిమెంట్

పాక్ రాజకీయాలలో తీవ్రవాదుల ప్రాబల్యం

సైన్యంలో జరిగిన మార్పులపై ఢిల్లీలో పరిశీలకుల అభిప్రాయం: శాంతికి ముప్పు చేటని వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 4 (పి.టి.ఐ)

రకరకువనానికి పేరు మోసిన జనరల్ టిక్కాఖాన్‌ను సైన్యాధిపతి పదవిని కట్టబెడుతూ పాకిస్తాన్ సైన్యంలో జరిగిన పెద్ద మార్పులవల్ల ఉపఖండంలో శాంతి గురించి భయాందోళనలకు దారితీయ గలవని యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ పరిణామాల దృష్ట్యా పాకిస్తాన్‌లో రాజకీయ కార్యకలాపాలను పూర్తిగా పడిని పెట్టి, దేశాన్ని ఇనుప పిడికిలిలోకి తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయని, భుట్టో అధ్యక్షుడుగానున్న సైనిక శాసనం పరిపాలకుడుగా మార్పు చెందుతున్నారని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

'డాన్', 'జంగ్' వంటి పత్రికలలో వెలువడిన కొన్ని వ్యాసాలను బట్టి కొంత కాలంపాటు కనిపించిన సామరస్యవాదుల ప్రాబల్యానికి యిక అస్తిత్వం ఉండబోదన్నది.

ఇట్టి పరిస్థితిలో అమెరికా కోసి, లేదా ఉదాహరణకు చైనావంటి మరొక దేశంకాని పాకిస్తాన్‌కు ఆయుధాలను తిరిగి సమకూర్చి నట్లైతే పరిస్థితి విషమించగలదనీ, ఏదో ప్రమాదాన్ని అయినా ఎదుర్కొనగలిగిన రీతిలో భారతదేశం సిద్ధంగా ఉన్నట్లైతే ఉంతకతప్పదని పరిశీలకులు భావిస్తున్నారు.

రెండు మాసాలలో ఉద్రిక్త ...

(మిగతా 2 వ పేజీలో)

ప్రతిపక్ష పార్టీల నాయకులతో భుట్టో చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 4 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్‌లో రాజకీయ పరిస్థితిపై నేషనల్ అవామీపార్టీ,జమాయితుల్‌ఉలేమా-ఇ-ఇస్లామ్ పార్టీ నాయకులతో ప్రెసిడెంట్ భుట్టో నేడు చర్చలు జరిపారని పాకిస్తాన్ రేడియో ప్రకటించినది.

భుట్టోతో రెండున్నర గంటలసేపు చర్చల అనంతరం నేషనల్ అవామీ పార్టీ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్, జమాయత్ పార్టీ ప్రధానకార్యదర్శి మౌలానా ముఫ్తీ మహమ్మద్ యీ చర్చలు ఫలవంతం కాగలవనే ఆశాభావం వెలిబుచ్చారని రేడియో పేర్కొన్నది.

అయితే, భుట్టో నాయకత్వంలోని పీపుల్స్ పార్టీతో తమ పార్టీలకు ఉన్న విభేదాలు సర్దుబాటు అయినట్లు సూచన ప్రాయంగానైనా వారేమీ చెప్పలేదు.

చర్చలు అరమరికలు లేకుండా సాగిన వనీ, ఇవి ప్రయోజనకరమైన చర్చలని వలీఖాన్ అన్నారు. ఈ చర్చల ఫలితాలకు విశేష ప్రాముఖ్యం ఉంటుందని కూడా ఆయన చెప్పారు.

త్వరలో బంగ్లాదేశ్‌కు అమెరికా గుర్తింపు

వాషింగ్టన్, మార్చి 4 (యు.ఎన్.ఐ)

వచ్చే నాలుగు లేక ఆరు వారాలలోగా అమెరికా బంగ్లాదేశ్‌ను గుర్తిస్తుందని ప్రభుత్వ వర్గాల నుండి అందిన వార్తలు తెలియజేశాయి.

పాకిస్తాన్‌కూ బంగ్లాదేశ్‌కు కూడా సహాయం అందజేయటానికై నిర్ణయించిన కార్యక్రమాలు సత్వరంగా అమలుచేయటానికై నిక్సన్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదని వారు చెప్పారు.

ఈ ప్రాంతాలకు సహాయానికై అమెరికా నుండి 15 కోట్ల 50 లక్షల డాలర్ల విలువగల వస్తుధాన్యాలు ఐక్యరాజ్య సమితికి ఈ వరకే పంపినట్లు కూడా వారు తెలియజేశారు.

కాశ్మీర్‌లో ఎన్నికలు 'పచ్చి మోసమని' అబ్దుల్లా ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 4 (యు. ఎన్. ఐ.)

జమ్మూ, కాశ్మీర్ విధానసభకు పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరికీ తన ఆశీస్సులు, మద్దతు ఇవ్వబోవని షేక్ అబ్దుల్లా నేడు ప్రకటించారు.

కాశ్మీర్‌లో ఎన్నికలు "ప్రజాస్వామ్యంపై లజ్జ విడిచి చేసే దాడియనీ" వాటి ఫలితం, న్యాయంగా, స్వేచ్ఛగా జరిగిన ఎన్నికల ఫలితం కాబోదని ఆయన అన్నారు.

1971లోకసభ అర్థాంతర ఎన్నికలలో శ్రీనగర్ నియోజకవర్గంలో షేక్ అబ్దుల్లా వర్గీయులు బలపరచిన ఇండిపెండెంట్ అభ్యర్థి షమీం అహ్మద్ షమీం ఓడించి గెలిచారు.

తాను ఏ అభ్యర్థిని బలపరచక పోవ డానికి అబ్దుల్లా చెప్పిన కారణం: "ఇప్పుడు పోటీలో ఉన్నవారి అధికార పక్షానికి చెందిన అభ్యర్థులు. ఇండిపెండెంటుగా చెప్పుకొనే మన్నా కుక్కగొడుగులవంటి వ్యక్తులు"

(మిగతా 2వ పేజీలో)

ధనికస్వామ్య వ్యవస్థపై సార్వత్రిక యుద్ధానికి ప్రధాని ఇందిర పిలుపు

ఇండోర్, మార్చి 4 (యు.ఎస్.ఐ)

సోషలిజాన్ని వ్యతిరేకించే భూస్వాములపై, బడా పెట్టుబడిదారులపై సమరం సాగించటానికై సమాజంలోని అరిష్టాలను తుడిచిపెట్టే ప్రయత్నంచేస్తున్న వారిని ప్రజలు బలపరచాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ఒక పెద్ద సభలో చెప్పారు.

భూస్వాములు, బడా పెట్టుబడి దారుల వలనే మనదేశం ఇంత పేదదేశంగా వెనకబడి యుండగా సామాజిక న్యాయం పేరిట ఆ భూస్వాములనే, ఆ పెట్టుబడిదారులనే మరల అధికారానికి తీసుకొని రావాలని ప్రయత్నిస్తూ ఉండటం హాస్యాస్పదంగా ఉన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

"గరీబీహటావో" ఉద్యమం కేవలం నినాదం మాత్రమే కాదనీ, దారిద్ర్య నిర్మూలనకై పెద్ద ఎత్తున కృషి ఇప్పటికే ప్రారంభమైందనీ ఆమె చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీతో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ఒప్పందంగురించి ప్రస్తావిస్తూ ఇందులో ఏదో గూడుపుఠాణి ఉన్నదని ప్రజలు భావించ నక్కరలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హామీ ఇచ్చారు.

ఈ విషయమై తన పార్టీ సభ్యులే కొంతమంది అసంతృప్తి ప్రకటించారనీ అయినా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా మాత్రమే ఈ నిర్ణయం తప్పనిసరి అయిందనీ ఆమె అన్నారు.

ఎన్నికల సభలో గలభా: బ్రహ్మానందరెడ్డికి గాయాలు

హైదరాబాద్, మార్చి 4 (యు.ఎస్.ఐ)

మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిపై రాళ్లు విసరగా ఆయన గాయపడ్డారు.

నిన్న రాత్రి కాళహస్తిలో ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా ఇండిపెండెంటు అభ్యర్థి అనుయాయులు ఆయనపై రాళ్ళు విసిరారని అధికారవర్గాలు తెలిపాయి.

ఎన్నికల బహిష్కరణకు ఏదులాబాద్ గ్రామ ప్రజల నిర్ణయం

హైదరాబాద్, మార్చి 4

మేడ్చల్ నియోజకవర్గంలోని ఏదులాబాద్ గ్రామప్రజలు ఎన్నికలను బహిష్కరించడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు.

గడచిన ఇరవై సంవత్సరాలలో గ్రామాన్ని అభివృద్ధి పరచడానికిఏవిధమైన కృషి జరగలేదనీ, తమకు దేశభక్తి, కాంగ్రెస్ సంస్థపై అభిమానం, విశ్వాసం పూర్తిగా ఉన్నవనీ, అయితే తమ కష్టనష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికై ఈ పర్యాయం ఎన్నికల బహిష్కరణకు తీర్మానించినట్లు ఒక ప్రకటనలో చెప్పారు.

ప్రకటనపై సంతకం చేసినవారిలో గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొండల వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ లచ్చంగు జయనారాయణ, ... మంది పంచాయితీ సభ్యులు ఉన్నారు.

ఇస్లామాబాద్, ఢాకా మధ్య రాజీకి ముస్లిం దేశాల సభ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 4 (యు.ఎన్.ఐ)

"ఉభయ పాకిస్తానులతో ఎన్నడైన పరాజానాయకులమధ్య రాజీ కుదర్చడానికై ఆరు దేశాల ప్రతినిధులను ఇస్లామాబాద్, ఢాకాలకు పంపాలని జెడ్డా (సౌదీ అరేబియా)లో జరుగుతున్న ముస్లిం దేశాల విదేశాంగ మంత్రుల మహాసభ నిర్ణయించినట్లు పాక్ రేడియో ప్రకటించినది.

ట్యునీసియా, ఇరాన్, మొరాకో, అల్జీరియా, సొమాలియా, మలేసియా ప్రతినిధులు ఈ రాయబారం నెరపుతారని ఆ రేడియో పేర్కొన్నది.

ఈ రాయబార వర్గం వారి వెంట సెక్రటరీ జనరల్‌గా మలేసియా మాజీ ప్రధాని మంత్రి రాజ్యాల మహాసభ ప్రధాన కార్యదర్శి అయిన టుంకు అబ్దుల్ రహమాన్ ఆదేశిస్తూ ఈసమావేశం తీర్మానించినది.

"తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ మధ్య భవిష్యత్ సంబంధాలు ఆయా ప్రాంతాలలో ఎన్నికైన నాయకులమధ్య స్వేచ్ఛాయుత వాతావరణంతో చర్చల ద్వారా నిర్ణయించాలని" ఆ తీర్మానం కోరినదట.

భుట్టోతోను, ముజీబుర్‌రహమాన్‌తోను చర్చించి వారితో ఈ రాయబారవర్గంవారి సమావేశాన్ని టుంకు అబ్దుల్‌రహమాన్ ఏర్పాటుచేస్తారని పాక్ రేడియో పేర్కొన్నది.



పంచాంగం

ఆదివారం మార్చి 5

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్ నామసంవత్సర ఫాల్గుణ కృష్ణ పంచమి సాయంత్రం గం. 7-01 ని॥ల వరకు. తదుపరి షష్ఠి స్వాతి మధ్యాహ్నం గం॥ 8-46 ని॥ల వరకు. తర్వాత విశాఖ వర్జ్యం రాత్రి గం. 10-08 ని॥ల నుండి గం. 12-50 ని॥ల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహవసతి యందు మార్పులకు, శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:- వెండిబంగారములు, స్టాకులు షేర్ల ధర హెచ్చును నూనెలు, నూనెగింజలు వృత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, 5 మార్చి 1972

పాక్ సంక్షోభం ఎక్కడికి దారితీస్తుంది?

ఆసియా భూఖండమంతటిలోనూ సాటిలేని మేటి సైనిక శక్తిని నిర్మించుకోవడం తన దేశం ప్రజల "పవిత్ర కర్తవ్య"మని పాకిస్తాన్ ప్రెసిడెంట్ జుల్ఫికర్ అలీ భుట్టో ఎలుగెత్తి ప్రకటించాడు.

అదే ప్రసంగంలో మన ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ యిలా అన్నాడు:- "భారత ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించాలని నా ఆశ:- అందుకోసమే ఎదురు చూస్తున్నాను:- క్రమంగా షేక్ ముజీబుర్‌రహమాన్‌తో కూడా మాటాడి, ముఖ్య విషయాలు చర్చించాలి:- ఇండియాతో శత్రుత్వాలకు స్వస్తి చెప్పి, శాంతియుతంగా జీవించాలని పాకిస్తాన్ అభిలషిస్తున్నది:- సంఘర్షణల, సంగ్రామాల, పథాన్ని విడనాడి, దేశగౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించని సద్భావ, సహకార పథాన్ని అనుసరించాలని పాకిస్తాన్ మనసారా వాంఛిస్తున్నది:- ఉభయదేశాలూ శాంతియుతంగా వీలైనంత సంతృప్తితో జీవించడానికి ఎలాంటి సహకార పథం ఉపకరిస్తుందో, అలాంటి రకం సహకార సరళిని పాకిస్తాన్ కోరుకుంటున్నది."

—ఐతే, "ఆసియా అంతటిలోకీ మహాశక్తివంతమైన" సైనికబల నిర్మాణం దేనికి?

ఎవరూ తేరి చూడలేనంత మిలిటరీబలం కావాలట:- కేవలం అందుకోసమే—

పాకిస్తాన్ సైనిక, వైమానిక, దళాల అధిపతులను అమాంతం పీకి పారేసి, కొత్త నేతలను నియోగించాడు:- శుక్రవారంనాడు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాడు:- అల్లకల్లోలం సృష్టించాడో, లేదా, తన అధికారానికే ఉద్వాసన సంభవించబోయే తిరుగుబాటును ఎదుర్కొన్నాడో, ప్రస్తుతానికి తెలియదుగాని, ఏదో గొడవ జరిగింది:- అంతవరకూ ఖాయం.

మిలిటరీ దళాల ప్రధాన సేనానిగా లెఫ్టనెంట్ జనరల్ గుల్‌హసన్ స్థానంలో, నరరూపరాక్షసుడు లెఫ్టనెంట్ జనరల్ "టిక్కాఖాన్"ను నియమించాడు:- పైగా టిక్కాఖాన్‌ను ప్రొమోట్ చేసి, "జనరల్" హోదా యిచ్చాడు:- అలాగే వైమానికదళాధిపతి ఎయిర్ మార్షల్ రహీమ్‌ఖాన్‌ను లాగిపారేసి ఎయిర్ వైస్-మార్షల్ జఫార్ చౌధురీకి పట్టంకట్టాడు. వైమానికదళం సీనియర్ ఆఫీసర్లు ఆరుగురికీ పింఛనీ యిచ్చేసి, యింటికి పొమ్మన్నాడు.

గుల్‌హసన్, రహీమ్‌ఖాన్, యిద్దరూ ప్రస్తుతం "గృహనిర్బంధం"లో ఉన్నారనే వదంతి ప్రపంచమంతటా వ్యాపించింది:- శుక్రవారంనాడు రావల్పిండిలో రేడియో, టెలివిజన్, స్టేషన్లు-మూసివేశారు:- టెలిగ్రాఫ్ ఆఫీసు తలుపులు బంధించారు:- ముఖ్యమైన, కీలకమైన, ప్రభుత్వ భవనాలన్నింటినీ మిలిటరీవాళ్లు పహరా కాస్తున్నారు.

దేనికి?- ఏం జరిగింది?- సరియైన వార్తలు అందడంలేదు:- ఏదో తీవ్రమైన తిరుగుబాటు ప్రయత్నం జరిగిందనీ, దాన్ని అణచివేశారనీ, అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు:- ఎవరు ఎవరిమీద తిరుగుబాటు చేశారు? ప్రస్తుతానికి గెలిచిందెవరు?- భుట్టో మహాశయుడా?- టిక్కాఖాన్ రాక్షసుడా?

గుల్‌హసన్, రహీమ్‌ఖాన్ యిద్దరూ కలిసి యాహ్యాఖాన్‌ను పదవీచ్యుతుడిని చేసి, అధికారంలో భుట్టోను కూర్చోబెట్టారు:- డిసెంబరు 20నుండి యాహ్యాఖాన్ "గృహనిర్బంధం"లో ఉన్నాడు:- అతడిని పదవీభ్రష్టుడిని చేసిన వాళ్లిద్దరూ ఇవాళ అధికార భ్రష్టులై గృహనిర్బంధంలో ఉన్నారు.

మిలిటరీ ప్రధాన సేనాని పదవి తనకు దక్కాలని డిసెంబరు 20 నుండి టిక్కాఖాన్ ఒత్తిడి చేస్తున్నాడు:- తను గుల్‌హసన్‌కంటె సీనియర్ జనరల్:- అంచేత ఎదురుతిరిగాడు:- భుట్టోను బెదిరిస్తూ వస్తున్నాడు:- టిక్కాఖాన్ బలంచూసి భుట్టో భయపడ్డాడు:- సైన్యంలో టిక్కా పలుకుబడి హెచ్చియుండాలి:- లేకపోతే, పట్టుమని పదివారాలు తిరక్కుండానే తన స్నేహితుడు, ఆత్మీయుడు, ప్రెసిడెంట్ పదవిలో తనను కూర్చోబెట్టిన గుల్‌హసన్‌ను అవతలకు పొమ్మనవలసిన అవసరం భుట్టోకు రాదు:- గుల్‌హసన్‌ను బర్తరఫ్ చేయడం ప్రమాదం:- అలాగే టిక్కాఖాన్‌ను ఎదిరించడం ప్రమాదం:- రెండింటిలోనూ తక్కువ ప్రమాదం ఏది? అంచనా వేసుకున్నాడు భుట్టో:- మిత్రద్రోహమే క్షేమం అనుకున్నాడు:- టిక్కాను మంచి చేసుకుంటేనే తన పదవి నిలుస్తుందనుకున్నాడు.

ప్రస్తుతానికి భుట్టోకు గండం గడిచింది:- ఐతే ఎంతకాలమని? జనరల్ టిక్కాఖాన్‌కు గుల్‌హసన్, రహీమ్‌ఖాన్ యిద్దరిపట్లా చిరకాల శత్రుత్వం ఉంది:- ఇప్పటికి కక్ష తీర్చుకుని, మిలిటరీ ప్రధాన సేనాని కుర్చీలో కూర్చున్నాడు.

భుట్టో మహాశయుడి కుర్చీ ప్రస్తుతానికి భద్రం:- రేపటి సంగతి చెప్పలేము.

ఒకే ప్రసంగంలో భుట్టో ప్రదర్శించిన ధూర్త లక్షణాలు యిన్నీ అన్నీ కావు:- ఆసియా అంతటిలోకీ బ్రహ్మాండమైన, అతి తీవ్రమైన మిలిటరీ బలాన్ని సమకూర్చుకోవడం పాకిస్తాన్ ప్రజల "పవిత్ర కర్తవ్యం" అన్నాడు:- మళ్లీ అదే గుక్కలో భారత దేశంపట్ల ద్వేషభావాన్ని విడనాడి, సహకారభావంతో ప్రవర్తిస్తానంటున్నాడు:- ఉభయ దేశాలూ శాంతియుతంగా జీవించాలంటున్నాడు:- కంఠధ్వని మారింది:- వెయ్యి సంవత్సరాలదాకా మనతో ఎడతెగని యుద్ధం చేస్తానన్న పెద్దమనిషి యివాళ పరమ సౌమ్యంగా మాటాడు[illegible] పెద్దది:- [illegible]ంది:- భారతప్రభుత్వం కొంచెం విశాల దృక్పథంలో వ్యవహరిస్తే బాగుంటుంది:- ఉభయదేశాలమధ్యా నలుగుతున్న తక్కిన సమస్యల నుండి యుద్ధఖైదీల వ్యవహారాన్ని విడదీసి, వాళ్ళను స్వదేశానికి పంపించడానికి దారితీసే సుముఖ వాతావరణాన్ని కల్పించాలని అభ్యర్థిస్తున్నాను:- నా అభ్యర్థనను పరిశీలించాలని ఆశిస్తున్నాను."- అన్నాడు.

మనల్ని "అభ్యర్థించే" స్థితికి భుట్టో రావడం చాలావిచిత్రం:- అంత బేలతనం దేనికి? బెదిరింపులూ, హుంకారాలూ, ఏమైనాయి?

ముఖాముఖి సంభాషణలకు సుముఖంగా ఉన్నట్లు శ్రీమతి గాంధీ పదేపదే ప్రకటించారు:- అంచేత, కాలయాపనకు బాధ్యత మనదికాదు:- సమస్యను ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులూ కలిసి చర్చించడానికి భుట్టోకు అభ్యంతరం లేకపోతే, వెంటనే వర్తమానం పంపించవచ్చునుకదా? ఉభయదేశాలమధ్యా "నిర్యుద్ధ ఒడంబడిక"ను కూడా శ్రీమతి గాంధీ సూచించారు:- భుట్టో తిరస్కరించాడు:- ఎందువల్ల? ఒక్క అడుగైనా ముందుకు వెయ్యకండా, మాయదారి "అభ్యర్థనలు" దేనికి?

యుద్ధఖైదీల సమస్య పాకిస్తాన్‌కు బాధాకరంగా పరిణమించిందట:- తన బాధలే భుట్టోగారికి ముఖ్యం:- ఇతరులను తను ఎంతగా బాధించాడో, మనదేశంపట్ల ఆతడి ద్వేషప్రవర్తన ఎంత అసహ్యమైనదో, బాంగ్లాదేశ్‌ను చిత్రవధ చెయ్యడానికి యాహ్యాఖాన్ ఎంతగా ప్రోత్సహించాడో, అవన్నీ భుట్టో మర్చిపోయాడు:- ఇవాళ ధర్మపన్నాలు వల్లిస్తున్నాడు.

ఎప్పుడైతే టిక్కాఖాన్‌ను సైన్యాధిపతిగా నియమించాడో, అప్పుడే భుట్టో ఆంతర్యం బైటపడింది:- టిక్కాఖాన్‌కు మనదేశంపట్ల ఉన్న శత్రుభావం యింతా అంతాకాదు:- సూదిమొనంత అవకాశం దొరికినా మళ్లీ దాడిచేస్తాడు:- భుట్టోలో మాత్రం పరివర్తన వచ్చిందా? ఆసియా అంతటిలోకీ శక్తివంతమైన సైన్యం నిర్మిస్తానంటున్నాడు:- పాకిస్తాన్‌మీద దాడిచెయ్యాలనే సంకల్పం దానిచుట్టూరా ఉన్న దేశాల ప్రభుత్వాలలో వేటికీ లేదు:- ప్రక్కనున్న, పశ్చిమాసియా రాజ్యాలన్నీ పాకిస్తాన్‌కు బంధురాజ్యాలు:- చైనా సరేసరి:- ఎటువంటి ప్రమాదమూలేని పాకిస్తాన్‌కు మహాశక్తివంతమైన మిలిటరీ బలం దేనికి?- మనదేశంమీద దాడిచెయ్యడానికే కదా?

లక్షమంది యుద్ధఖైదీలను ఎలాగైనాసరే స్వదేశానికి రప్పించుకోవాలి:- దేశంలో ఒత్తిడి ఎక్కువైంది:- సమస్య వాయిదావేస్తూ కాలక్షేపం చేసేదశ దాటిపోయింది:- అదొక కారణం:- అంతేకాక, లక్షమంది సైనికులు తిరిగివచ్చేస్తే, మళ్లీ తనదేశ సైనికబలం పెరుగుతుంది:- అందుకోసం సామరస్యభావం నటిస్తున్నాడు.

సమస్యల పంజరంలో యిరుక్కున్న భుట్టో, గిలగిలలాడుతున్నాడు:- అతడి మాటలకు రవ్వంత విలువలేదు:- రేపు అధికారంలో ఉంటాడో ఊడతాడో తెలీదు:- సైన్యాన్ని తన చేతుల్లోకి తీసుకున్న టిక్కాఖాన్ విజృంభించే సూచనలున్నాయి:- భుట్టోను అధికారభ్రష్టుడిని చేయవచ్చును:- ఇద్దరికిద్దరూ ధూర్తులు:- మనకేంద్ర ప్రభుత్వం దేనికీ తొందరపడకండా, పాకిస్తాన్ అరాచకం చివరకు ఎక్కడికి దారితీస్తుందో నిరీక్షించి చూడాలి:- ముందుజాగ్రత్తలన్నీ తీసుకోవాలి.

ఫక్తూన్లే పెషావర్ యూనివర్సిటీలో టీచర్లుగా ఉండాలట

విద్యార్థి ఫెడరేషన్ ఆలజడి

న్యూఢిల్లీ మార్చి 4 (యు. ఎన్. ఐ)

పెషావర్ యూనివర్సిటీలో ఫక్తూన్‌లు కాని ఉపాధ్యాయులను తొలగించి వేయాలనీ, వారిస్థానే ఫక్తూన్ ఉపాధ్యాయులను నియమించాలనీ ఫక్తూన్ విద్యార్థి ఫెడరేషన్ కోరిందని (పి.పి.ఐ) వార్తా సంస్థ తెలియ చేసింది.

కళాభవన్‌లో జానపద సరస్వతీ సమారోహం

హైదరాబాద్, మార్చి 4

జానపద సరస్వతీ సమారోహము డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారి అధ్యక్షతన రేపు ఉదయం 10-30 గంటలకు కళాభవన్‌లో జరుగుతుంది. శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు సమీక్షకులుగా వ్యవహరిస్తారు.

శ్రీ లింగారెడ్డి, కుమారి జె. శకుంతల, పి. సరస్వతి పాల్గొంటారు.

సాయంత్రం 6 గంటలకు జరిగే కార్యక్రమానికి శ్రీ శ్రీపాదగోపాల కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారు. శ్రీహరి ఆదిశేషువు సమీక్షిస్తారు.

శ్రీ జి. మోహన్, ఆర్. ప్రేమలత, పి. శ్యామల పాల్గొంటారు.

శ్రీమతి నాయిని కృష్ణకుమారి ఈ కార్యక్రమాలకు అధ్వర్యం వహిస్తున్నారు.

'యథాప్రజా, తథారాజా' నాటక ప్రదర్శనం వాయిదా

హైదరాబాద్, మార్చి 4

"నవోదయ ఆర్ట్స్"వారు ఈ నెల 6వ తేదీన రవీంద్రభారతిలో ప్రదర్శించనున్న నాటకం "యథాప్రజా-తథారాజా" ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసుకోవలసివచ్చిందని నిర్వాహకులు తెలుపుతున్నారు. ఒక విదేశీ సాంస్కృతిక ప్రతినిధివర్గం సత్కారార్థం రవీంద్రభారతి థియేటర్‌ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్నందున ఈ మార్పు అనివార్యమైనది.

సాలార్‌జంగ్ మ్యూజియంలో ఆధునిక భారతీయ చిత్రకళా విభాగం ప్రారంభోత్సవంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి ప్రసంగించినప్పటి దృశ్యం

సమష్టి కృషిద్వారా అభివృద్ధి సాధనకై రాష్ట్రపతి హితవు

ప్రభుత్వమూ, కార్మికులూ, పారిశ్రామికవేత్తలూ కలసికట్టుగా విప్లవం సాధించాలని సూచన

బరంపురం, మార్చి 4 (పి.టి.ఐ)

జాతీయ అభివృద్ధి కార్యక్రమాలలో విశేషమైన ఫలితాలు సాధించగలిగేట్టు దేశ ప్రజలందరూ సమిష్టిగా కృషి చేయడం అవసరమని రాష్ట్రపతి వి. వి. గిరి నేడిక్కడ అన్నారు.

బరంపురం విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి గిరి ప్రసంగిస్తూ "మనం ప్రస్తుతం వ్యవసాయిక విప్లవాన్ని సాధిస్తున్నాం. దీని అనంతరమే పారిశ్రామిక వేత్తలు, కార్మికులు ప్రభుత్వం ఏకీభావంతో పారిశ్రామిక విప్లవాన్ని సాధించవలసియున్నదని అన్నారు.

ఇతోధికమైన అభివృద్ధి సాధనకై లక్షలాది ప్రజలు ఎదురుచూస్తున్నారు. మారుతున్న సామాజిక అవసరాలకనుకూలంగా ప్రభుత్వ నిర్వహణకు మార్గదర్శకమైన రాజ్యాంగమూ, చట్టాలూకూడా మారవలసియుంటుంది అన్నారాయన.

అధికార దుర్వినియోగాన్ని అరికట్టటంలో నిస్సందేహంగా సమర్థవంతమైన న్యాయ నిర్ణయాలు మౌలిక సంస్కరణలను ప్రతిఘటించేవిగా ఉండవని రాష్ట్రపతి వి.వి. గిరి తెలియజేశారు.

విద్యార్థులూ ఉపాధ్యాయులూకూడా రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉండటం అవసరమనీ, అలా జరగని పక్షంలో విద్యార్జన, విద్యావ్యాప్తి ప్రయోజ[illegible] లోపిస్తుందనీ రాష్ట్రపతి వి.వి. గిరి నేడు హెచ్చరించారు.

ఖమ్మంలో లారీ యజమానుల సంఘం పెట్రోల్ బంక్

ఖమ్మం, మార్చి 4

ఖమ్మం లారీ ఓనర్సు అసోసియేషన్ ఆధ్వర్యాన నెలకొల్పిన కాల్టెక్స్ (ఇండియా) లిమిటెడ్ పెట్రోలు, డీసెల్ ఆయిల్ "స్యూ సర్వీసు స్టేషన్"కు ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెనుమూరి కేశవరావు ఈనెల 2వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఖమ్మం జిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. గురునాథం అధ్యక్షత వహించారు.

బంకుల్లో కల్తీ నూనెలు వాడరాదనీ, దానివలన లారీలకు, వాహనములకు చాలా హాని కలుగుతుందనీ శ్రీ కేశవరావు పేర్కొన్నారు.

కాల్‌టెక్స్ (ఇండియా) లిమిటెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బిల్గ్రామి మాట్లాడుతూ స్యూ సర్వీస్‌స్టేషన్‌కు తమ సహకారంలో లోపం చేయమని అన్నారు.

కృష్ణాజిల్లా లారీఓనర్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జితేంద్రరావు ఖమ్మం జిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్ మాజీ కార్యదర్శి శ్రీ కె రాఘవయ్యకూడా ప్రసంగించారు. శ్రీ కాటికొండ సోమయ్య వందన సమర్పణ చేశారు. శ్రీ దేవప్రియ జాతీయ గీతం పాడారు.

[illegible] దీలో వార్తలు 7-02 మా కార్య[illegible] గేయాలు [illegible]

గోల్డెన్ టుబాకో కంపెనీ బహుమతి

హైదరాబాద్, మార్చి 4

బంగ్లాదేశ్ విముక్తికై భారత సైన్యానికి సర్వవిధాలా తోడ్పడుతూ వీరోచితంగా పోరాడిన బంగ్లాదేశ్ సైనికులపట్ల ఆదరపూర్వకంగా గోల్డెన్ టుబాకో కంపెనీ 10 లక్షల సిగరెట్లను బహూకరించింది.

ఈ బహుమతిని బంగబంధు శ్రీ షేక్ ముజిబర్ రహమాన్‌కు కంపెనీ స్థానిక డైరెక్టర్ శ్రీ రోషన్‌లాల్ జస్వాల్ అందజేశారు.

మరో 5 లక్షల సిగరెట్లను గోల్డెన్ టుబాకో కంపెనీ బంగ్లాదేశ్ సర్వ సైనికాధికారి శ్రీ ఎమ్.జి. ఉస్మానీకి అందజేసింది.

ఆర్మూర్, బాల్కొండలలో ముఖ్యమంత్రి పర్యటన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 4

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 2వ తేదీన కరీంనగర్ వెళుతూ బాలకొండ, ఆర్మూర్‌లను సందర్శించారు. రెండు చోట్లలోను ముఖ్యమంత్రి ఎన్నికల సభలలో ప్రసంగించారు.

కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ జి. రాజారామ్ శ్రీ టి. రంగారెడ్డి ఆయనకు స్వాగతం చెప్పారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజరెడ్డి, ఆర్మూర్ సమితి అధ్యక్షుడు శ్రీ మధుసూదనరెడ్డి ఈ సభలకు హాజరు కాలేదు. సభలకు ప్రజలు కొద్ది సంఖ్యలో మాత్రమే హాజరయ్యారు.

ముఖ్యమంత్రి సభలో ప్రసంగిస్తూ తిరుగుబాటు కాంగ్రెస్ వాదులను విమర్శించారు. కాంగ్రెస్‌ను బలపరచవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

2వ తేదీ ఉదయం ముఖ్యమంత్రిని పోచంపాడు ప్రాజెక్టు వద్ద కలుసుకున్న కొందరు నాయకులు నిజామాబాద్‌లో ఫిబ్రవరి 29న ఈనెల 1వ తేదీన జరిగిన సంఘటనలను గురించి చర్చించారు.

ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు తగిన చర్యలు గైకొనవలసిందిగా ముఖ్యమంత్రి జిల్లా కలెక్టరును, పోలీసు సూపరింటెండెంట్‌ను ఆదేశించినట్లు తెలిసింది.

పరిశీలకుల వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

యంత్రాంగంలో పెద్దమార్పులు చేశారంటే దానికి రెండు కారణాలు ఉండవచ్చునని పరిశీలకుల విశ్వాసం. నిన్నటి మార్పులు భుట్టో తనకు తానుగా తీసుకున్న నిర్ణయం కావచ్చు. లేదా సైన్యం, జనరల్ టిక్కాఖాన్ కలిసి తమ నిర్ణయాన్ని అధ్యక్షునిపై రుద్ది ఉండవచ్చు.

కారణం ఏదైనప్పటికీ, పాకిస్తాన్ రాజకీయాలలో తీవ్రవాదులు ప్రాబల్యంలోకి వస్తున్న సూచనలు వ్యక్తమౌతున్నాయి.

పాక్ సైనిక యంత్రాంగంలో భుట్టో చేసిన మార్పుల గురించి పెకింగ్ రేడియో ప్రసారాలలో అసలు ప్రస్తావనేలేదు. మాస్కో రేడియో వ్యాఖ్యానం లేకుండా వార్తను నేడు ప్రసారం చేసినది.

బంగ్లాదేశ్ రేడియో జనరల్ టిక్కాఖాన్ పేరు ప్రస్తావన లేకుండా వార్తను ప్రసారం చేసినది.

షేక్ అబ్దుల్లా ఆరోపణ

(1వ పేజీ తరువాయి)

మాత్రమే.

మార్చి 1వ తేదీన ఆయన సంతకం చేసిన ప్రకటన నేడు పత్రికలకు జారీ అయినది.

ఇండిపెండెంట్లుగా ఉన్న అభ్యర్థులలో పలువురు నిజానికి కాంగ్రెస్ "రహస్యంగా" బలపరుస్తున్న వారో లేక "భారత ప్రభుత్వ కేంద్ర గూఢచారి శాఖ" బలపరుస్తున్న వారో అని ఆయన అన్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌కు చెందిన వారితో సహా వివిధ రాజకీయ అభిప్రాయాలు కల వేలాది మంది" ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద జైలులో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు వ్యతిరేకంగా పోటీ చేయాలనే సంకల్పం ప్రకటించిన మౌలానా మహమద్ సయీద్ మసూదీ, ఖాజీ మొయినుద్దీన్‌కారా, వంటి పలువురిని ఎన్నికలకు ముందుగా అరెస్టు చేశారనీ, ఎన్నికల ప్రచారంలో పాల్గొనగలరన్న భయంతో బేగమ్ అబ్దుల్లాను కాశ్మీర్ నుండి ముందుగానే బహిష్కరించారనీ ఆయన పేర్కొన్నారు.

గతంలో ఎప్పుడో ప్లెబిసైట్ ఫ్రంట్ సభ్యులుగా ఉన్నారనోలేక, దానిఅనుబంధ సంస్థలతో సంబంధం కలిగి ఉన్నారనో, పలువురి నామినేషన్లు పరిశీలనలో త్రోసిపుచ్చారని ఆయన పేర్కొన్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ పాల్గొన్న పంచాయతీ ఎన్నికల ఫలితాలను పరిపాలకులు పూర్తిగా తారుమారు" చేశారని ఆయన ఆరోపించారు.

1972 ఎన్నికలలో పోటీ చేయడానికి ఫ్రంట్ యావత్తు బలగాన్ని, కార్యకర్తలను సమీకరించుకోగా, తమకు ఆ అవకాశం లేకుండా చేసే విధానాన్ని పరిపాలకులు ఎంచుకున్నారని ఆయన అన్నారు.

144 నియోజకవర్గాల్లో నేడే పోలింగ్

(1వ పేజీ తరువాయి)

వర్గంలో సి.పి.ఐ. అభ్యర్థి శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జి. నరసింగరావు మధ్య పోటీ తీవ్రంగా ఉన్నది. 1962 సంవత్సరం [illegible] ఎన్నికలనుండీ వీరిద్దరు పోటీ చేస్తున్నారు.

తెలంగాణా ప్రాంతం కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య ముషీరాబాద్ నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు. ఆయన లోగడ రెండుసార్లు ఇదే నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

నెల్లూరు నియోజకవర్గంలో జనసంఘం అభ్యర్థి శ్రీ అన్నదాత మాధవరావు ఆయన గురు ప్రత్యర్థులుం పోటీలో తిరిగి ఎన్నికకావడానికి తీవ్రకృషి చేస్తున్నారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ చొక్కారావు (కరీంనగర్), శ్రీ ఎ. భగవంతరావు (కూచిపూడి), శ్రీ ఎన్. వెంకటరామా నాయుడు (కందుకూరు), శ్రీ పి. బసిరెడ్డి (పులివెందుల), శ్రీ పి. మహేంద్రనాథ్ (అచ్చంపేట), శ్రీ మదన్‌మోహన్ (సిద్దిపేట), శ్రీ సి. రాజనర్సింహ (ఆందోలు), శ్రీ కె. గోపాలనాయుడు (నగరి) పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో రేపు పోలింగ్ జరుగుతుంది. 97 మంది ప్రస్తుత శాసన సభ్యులు రేపటి పోలింగ్‌లో అభ్యర్థులుగా ఉన్నారు. ప్రస్తుత సభ్యులలో రేపటి పోలింగులో ఉన్నవారి సంఖ్య పార్టీలవారిగా ఈ క్రిందివిధంగా ఉన్నది

కాంగ్రెస్ 59, సి.పి.ఐ. 7, మార్క్సిస్టులు 2, జనసంఘ్ 2, స్వతంత్ర 6 ఇండిపెండెంట్లు 21. ఒకరు ఎస్.టి.పి.ఎస్.

గుజరాత్

గుజరాత్‌లోని 88 నియోజకవర్గాలలో రేపు పోలింగు జరుగుతుంది. మిగతా 80 నియోజకవర్గాలలో 8వతేదీన పోలింగ్ జరుగుతుంది.

8వతేదీన పోలింగ్ పూర్తి కావడంతో పదినెలలుగా ఉన్న రాష్ట్రపతి పాలనకు ముగింపు ప్రారంభమౌతుంది

గుజరాత్‌లోని నగరాలు పట్టణాలలో ఉన్న 67 లక్షలమంది వోటర్లు మొత్తం 437 మంది అభ్యర్థులలో 88 మందిని ఎన్నుకోవాలసిఉన్నది.

దాదాపు గ్రామీణ ప్రాంతపు నియోజకవర్గాలన్నింటిలో 8వతేదీన పోలింగు జరుగుతుంది.

సి.పి.ఐ. అభ్యర్థి శ్రీ సుబోధ్‌మెహతా భావనగర్ నియోజకవర్గం నుండి ఆయన భార్య హేమా నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు.

ఈ రెండు నియోజకవర్గాలలోను రేపు పోలింగ్ జరుగుతుంది.

జనసంఘ్ రాష్ట్రశాఖ నాయకుడు [illegible]

అహమదాబాద్ మాజీ మేయర్ మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ దినకర్ మెహతా దారియాపూర్-కాజీపూర్ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్నారు.

బొంబాయి

లోగడ సంపూర్ణ మహారాష్ట్ర సమితిలో భాగస్వామిగాఉన్న మితవాదకమ్యూనిస్టుపార్టీ ఇప్పుడు వేరుగా 42 స్థానాలకు పోటీ చేస్తున్నది. లోగడకన్న పార్టీఎక్కువ స్థానాలకు పోటీ చేస్తున్నది. గయక్వాడ్ వర్గానికి చెందిన రిపబ్లికన్‌పార్టీతో ఎన్నికల ఒప్పందం కూడా మితవాద కమ్యూనిస్టుపార్టీ ఏర్పరచుకున్నది. పార్టీ నాయకుడు శ్రీ ప్రభాకర వైద్య కార్మికులు ఎక్కువగాఉన్న బొంబాయిలోని పరేల్ నియోజక వర్గంనుండి ఆయన పోటీ చేస్తున్నారు

9 మంది ప్రస్తుత సభ్యులతో సహా మొత్తం 52 మంది సోషలిస్టుపార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

రిపబ్లికన్‌పార్టీ ఖోబర్‌గాడెవర్గం జనసంఘంతో పొత్తు ఏర్పరచుకున్నది. ఈసారి జనసంఘం పక్షాన [illegible] అభ్యర్థులుగా ఉన్నారు.

శివసేన అధికారంకోసంగాక కేవలం ప్రతిపక్షంగా ఉండడానికి పోటీ చేస్తున్నదనీ తమపార్టీ అభ్యర్థులు విజయంసాధిస్తారనీ శివసేన నాయకుడు బాల్‌థాకరే అన్నారు.

మొదటి దఫా పోలింగులో మహారాష్ట్రలోని 19 మంది మంత్రుల భవిష్యత్తు కూడా తేలిపోతున్నది.

బీహార్

318 నియోజకవర్గాలుగల బీహార్ రాష్ట్రంలో రేపు మొదటిదఫా 86 నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది. రేపటి పోలింగ్‌లో 90లక్షల 60వేలమంది వోటర్లు పాల్గొంటారు.

మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్‌లోని మధ్యభారత్, మహాకోస్తా ప్రాంతంలో కాంగ్రెస్ గట్టిపోటీని ఎదుర్కొంటున్నది. జనసంఘ్, గ్వాలియర్ మహారాణి ఆధ్వర్యంలో [illegible] కాంగ్రెస్‌కు తీవ్ర ప్రతిఘటనను ఇస్తున్నది. కాంగ్రెస్ తిరుగుబాటుదారులు అధికార అభ్యర్థులను చాలాచోట్ల వ్యతిరేకిస్తున్నారు.

మొత్తంమీద లోగడకన్న పరిస్థితి చెడిపోదని రాష్ట్రంలో కాంగ్రెస్ విజయావకాశాల గురించి వివరిస్తూ శ్రీ డి. పి. మిశ్రా అన్నారు.

వింధ్య ప్రాంతంలోని 40 స్థానాలలో 30 స్థానాలను లోగడ పార్టీ గెలుచుకున్నది. అయితే పార్టీ నాయకులు ఈసారి అధికార అభ్యర్థులను వ్యతిరేకించడంవల్ల శ్రీ మిశ్రా ఆందోళన వ్యక్తపరిచారు. తాను ఈ ప్రాంతంలో అభ్యర్థుల విజయానికి ఎక్కువగా శ్రద్ధతీసుకోదలచినట్లు ఆయన చెప్పారు.

మైసూర్

107 నియోజకవర్గాలలో రేపు పోలింగు జరుగుతున్న దృష్ట్యా ప్రచారం హడావిడి సద్దుమణిగిపోయింది. ప్రత్యర్థివర్గాలు ప్రచారం [illegible] తిరుగ [illegible].

మిగతా 109 నియోజకవర్గాలలో 9వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

రేపు 75 లక్షల మంది వోటర్లు పోలింగ్‌లో పాల్గొంటారు.

ఇక్కడ ప్రధానంగా పోటీ ప్రతిపక్ష కాంగ్రెస్, అధికార కాంగ్రెస్‌లమధ్య ఉన్నది.

విధానసభలో కాంగ్రెస్ నాయకుడు శ్రీ సిద్ధవీరప్ప ప్రతిపక్షకాంగ్రెస్‌అభ్యర్థి శ్రీ గంజి వీరప్పతో తీవ్రపోటీని ఎదుర్కొంటున్నారు.

హిమాచల ప్రదేశ్

హిమాచల ప్రదేశ్‌లోని 68 నియోజకవర్గాలలో రేపు పోలింగు జరుగుతుంది. మొత్తం 221 మంది అభ్యర్థులలో 48 మంది కాంగ్రెసువారు 29 మంది తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు ఉన్నారు. ప్రతిపక్షకాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీ కె.బి. బుటైల్, పరిశ్రమలమంత్రి శ్రీ సుఖరామ్ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. పార్మార్ పోటీ చేస్తున్న నియోజకవర్గాలు కూడా రేపు పోలింగ్ జరిగే వాటిలో ఉన్నాయి.

అస్సాం లో మంగళవారంనాడు పోలింగ్ ప్రారంభమవుతుంది మొదటి దఫా 68 నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది ఇక్కడ మొత్తం స్థానాలు 114 మాత్రమే.

నగరంలో సినిమాలు

స్కైలైన్, ప్యారడైజ్	మహమ్మద్ బిన్ తుగ్లక్
దీపక్, శ్యామ్, చిత్రాణి	పిల్లా పిడుగా
సుదర్శన్	కొరడారాణి
స్వామి (సనత్‌నగర్)	కొరడారాణి
రీగల్	వరలక్ష్మీవ్రతం
అలంకార్	అమ్మమాట
ప్రభాత్	అమ్మమాట
అజంతా	హమ్‌రాహీ
అశోక్, మనోహర్	హరేరామ్ హరేకృష్ణ
విక్రాంతి సంగీర్	దుష్మన్
కాంతి	రైతుకుటుంబం
రాజేశ్వరి	రైతుకుటుంబం
మినర్వ, కల్పన, బసంత్, లత, అప్సర	[illegible]
రామకృష్ణ 35 ఎం.ఎం.	ఉపహార్
వెంకటేశ్	వెంకటేశ్వర వైభవం
బాలాజి	ప్రేమనగర్
రామకృష్ణ 70 ఎం.ఎం.	పరాహో
నటరాజ్	వార్‌డెవిల్స్
టివోలి	నయాజమానా
లైట్‌హౌస్	ఏ లౌలీ వేటూ డై
అమర్	శ్రీకృష్ణ సత్య
కమల్	అమర్ ప్రేమ్
షాజా	అమర్‌ప్రేమ్
జమరుద్	అమర్‌ప్రేమ్
అంజలి	బులెట్ బుల్లోడు
సాగర్	అగ్గిదొర

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకార్	భార్యాబిడ్డలు
చిత్రాలయ	పిల్లా పిడుగా
కృష్ణా	సాంజ్ ఔర్ సవేరా
మహాలక్ష్మి	లక్షాధికారి
సపరంగ్	రైతు కుటుంబం
పరమేశ్వరి	కొరడారాణి
పూర్ణ	తెనాలిరామకృష్ణ
ప్రభాత్	బుల్లెమ్మ బుల్లోడు
రాజేశ్వరి	మేరీమాత
రామకృష్ణ	అమ్మమాట
సరస్వతి	ఇంటిగుట్టు
లక్ష్మి	దుష్మన్
జగదాంబ	దుష్మన్
మనోరమ	మహమ్మద్ బిన్ తుగ్లక్

నగరంలో నేడు

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం. ఎ. తెలుగు విద్యార్థులు ఆధ్వర్యంలో ఉదయం 10-30కి కళాభవన్‌లో జానపద సరస్వతీ సమారోహమునుగోష్ఠికార్యక్రమానికి శ్రీదివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు జి. లింగారెడ్డి, కొత్తపల్లి వీరభద్రరావు, కుమారి పి. సరస్వతి, జె. శకుంతల గోష్ఠిలో పాల్గొంటారు.

సాయంత్రం 6 గంటల నుండి జరిగే చర్చా గోష్ఠి కార్యక్రమానికి శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారు. జి. ఎస్. మోహన్. శ్రీమతి ఆర్ ప్రేమలత కుమారి పి. శ్యామల శ్రీహరి ఆదిశేషువు గోష్ఠిలో పాల్గొంటారు.

* * *

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం (చిక్కడపల్లి)లో సాయంత్రం 6 గంటల నుండి "నిజమైన మనః శాంతి పొందడం ఎలా అనే అంశంపై చర్చాగోష్ఠి.

ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

ఆదివారం 5-3-1972

సీరియల్ నవల

సుగంధి

— శ్రీమతి పరిమళా సోమేశ్వర్

(గతవారం తరువాయి)

(9)

పరీక్షలన్నీ అయినయ్ అన్ని పేపరూ సంతృప్తి కరంగానే వ్రాసింది సుగంధి సుశీల జనరల్ నాలెడ్జి పేపరు తప్ప మిగతా వన్నీ బాగానే వ్రాసింది జనరల్ నాలెడ్జిలో టోటాలొడిగా ప్యాన్ మార్కులు మాత్రం వస్తాయన్న అభిప్రాయం కలిగింది సుశీలకు.

పరీక్ష లైపోయిన రోజున సాయంత్రం సుగంధి, సుశీల కలిసి దగ్గరలో ఉన్న పార్కుకి వెళ్ళారు

అప్పుడే సూర్యాస్తమయం కాబోతోంది పగలల్లా తన తీక్షణమైన కిరణాలతో నగర వాసులందరిని బాధించి సంధ్యకు పశ్చాత్తాపంతో సిగ్గుతో కుంగి పోతున్నాడా అన్నట్టు వెలగా పడమటి కొండల క్రిందికి జారుకుంటున్నాడు భాస్కరుడు. పార్కులోని చెట్లఆకులమీద భాస్కరుని చరమ కిరణాల కాంతి పతనమై నూ పసుపుపొడి పల్చగా చటి మీద జల్లినట్టు భ్రాంతి కలిగిపోంది

లేత నువ్వు ఛాయలోని నీ రెండలో అక్కడున్న మనుష్యులు నగున ప్రకృతి ఒక దివ్యమైన కాంతిలో మెరిసి పోతున్నారు.

ఎంతో ఆహ్లాద కరంగా ఉన్న ఆ సంధ్యా సౌందర్యాన్ని పరికించే సుగంధికి తమ ఊళ్ళోని కాలవగట్టూ, తాటి తోపులూ పచ్చని పొలాలు, ఆ పరిసరాలలో చిన్నతనం నుండ గడిపిన బాల్యం తాలూ గురుతు వచ్చినయ్. ఆ క్షణంలో తమ ఊళ్ళోకి అమాంతంరెక్కలు కట్టుకుని వెళ్ళాలన్న కోరిక కలిగిందామెకు

"రేపు ఉదయం పన్నెండు బస్సుకి మా ఊరు వెళుతున్నాను సుశీలా! మళ్ళీ మనం కలుసుకునేది మూడునెల్ల తరువాతనే కదా!" అంది సుగంధి

"నీ వనే హాయిగా ఉంది. సెలవు లనగానే యింటికి పోతావు నాకు ఎప్పుడూ ఆ యింట్లోనే పడి ఉండవలసి వస్తుంది నాక్కూడా సెలవలు రాగానే ఏదో కొంత బేజారు తాలానివినుంది సుగంధీ" అన్నది సుశీల కొద్దిసేపుండి అంది సుగంధి "పోనీ రేపు నాతో పాటు మా ఊరు రాకూడదూ! సర్దాగా వారం పదిరోజులుండి వద్దువు గాని"

"అమ్మో! నీతో రావటమే! ఒంటరిగా యింట్లోనుండి నేనొక్కదాన్నే ఎప్పుడూ పొరు గూరికి పోలేదు మా అన్నా వదినా ఏమంటారో! ఒప్పుకుంటారో లేదో!"

"మీ వదినతో మాటాడాలంటే నాకు కద్దే భయ్యం అవిడెప్పుడూ కొత్త మనుషులను శల్య పరీక్షచేస్తున్నట్టుగా, విరసిస్తున్నట్టుగా-అదో రకంగా చూస్తుంది అలాటి మనుషులంటే భయం అయిష్టం కూడానాకు కాని మీ అన్నయ్యతో మాత్రం చెప్పి ఎలాగైనా ఆయన ఒప్పించ గలనన్న ధైర్యం ఉంది నాకు" అన్నది సుగంధి.

సుశీలకు మాటలు రాలేదు వెంటనే సుగంధి అలా అనటం వల్ల ఆమెకు ఎక్కడలేని సంతోషం కలిగింది అప్పుడే తను వెళ్ళటానికి అన్నయ్య అనుమతించినట్టు సుగంధితో కలిసి తను పచ్చని పొలాల మధ్య పరుగులు పెడూ ఆడుకుంటున్నట్టు ఊహించుకుని తన్మయురాలై పోయింది కాసేపు

"మరి చెప్పు. మీ అన్నయ్య నడగమంటావా? అడిగితే యివ్వాడే యింటికి వెళాలి మనం. రేపు ఉదయమే కదా ప్రయాణం!" అంది సుగంధి

సుశీల తేరుకుని "పద మా యింటికి పోదాం. మా అన్నయ్య యీ పాటికి యింటికి వచ్చే ఉంటాడు" అంటూ లేచింది.

ఇద్దరూ కలసి సుశీల వాళ్ళ యింటికి వెళ్ళేరు. వాళ్ళువెళ్ళే సరికి సతీష్ ఇపా యింటి ఎదురుగా ఉన్న యిసుక కుప్ప మీద కూర్చుని పిచ్చిక గూళ్ళు కడ్తున్నారు తడి యిసుకను కాలిమీద పోసుకుంటూ.

వీళ్ళను చూస్తూనే "అత యొచ్చింది అత్తయొచ్చింది" అంటూ పేలు పరుగుత్తుకుంటూ వచ్చి సుశీలమీద పడబోయేరు

"ఉండెండ్రా. నన్ను తాకకండి మీ వంటినిండా యిసుకా. పోయి ఆడుకోండి" అంది నవ్వుతూ సుశీల అప్పుడే అటు వచ్చిన సరోజ "అవతలకి పొండ్రా కాలేజీ అమ్మాయి లౌనున్నారు మీరు ముట్టుకుంటే వాళ్ళ బట్టలు మాసిపోతాయ్!" అంది దీర్ఘం తీస్తూ

వదిన చేసిన నిష్ఠూరానికి సుశీల మనసు చిన్నబుచ్చుకుంది సుగంధికి వళ్ళుమండింది

అప్పుడే చిరు చీకట్లు అలుముకుంటున్నయ్

ఇంట్లోకి ప్రవేశించగానే పక్కనే ఉన్న గదిలో లైటు లేకుండా కుర్చీలో ఒంటరిగా కూర్చుని సిగరెట్ కాలుస్తున్నాడు మోహన్

"నువ్విక్కడే నుంచో సుగంధీ! దీపం తీసుకు వస్తాను" అంటూ లోపలికి వెళ్ళింది,

సుగంధి అక్కడ రెండు నిమిషాల పాటు నిల్చుంది బయట వీధి వెల్తురు ఉన్నా దూరపు లోపలి మనుషులకు బయటి వాళ్ళు కొంచెం మసకగా కనిపిస్తారు. కాని బయటి వాళ్ళకు లోపలి మనుషుల వెంటనే కనిపించరు

యథాలాపంగా గదివైపుకు చూసిన సుగంధి ఎఱ్ఱగా కాలుతున్న సిగరెట్ కొనను చూసి ఉలిక్కి పడింది కళ్ళు కొంచెం చిట్లించి తీక్షణంగా అటువైపుకే చూసే సరికి కుర్చీలో కూర్చున్న ఆకారం కనిపించింది

అతను మోహన్ అయి ఉంటాడని ఊహించుకున్నది ఆచేస్తే పట్టలేదు సుగంధికి ఆనలా తదేకంగా అటువైపుకు చూడటం మోహన్ గమనించి ఉంటా దనుకునే సరికి వెంటనే సిగ్గేసింది సుగంధికి

ఇంతలో సుశీల హరికెన్ లాంతరు పట్టుకుని వచ్చింది. వచ్చిన వెలుతురు వరండా నంతటినీ వ్యాపించి గదిలోకి కూడా వెళ్ళటానికి ప్రయత్నిస్తోంది

"అన్నయ్యా! ఓసారిలా వస్తావూ?" అంటూ గదివైపుకు చూసింది సుశీల.

"ఏమిటి?" అంటూ బయటకు వచ్చేడు మోహన్.

అతను రాగానే "నువ్వు చెప్పు"అన్నట్టు స్నేహితురాలి వంక చూసింది సుశీల

సుగంధి మొహమాటంగా నవ్వుతూ "మిమ్మల్ని కోరిక అడగాలను కుంటున్నానండీ" అంది

"ఏమిటా కోరిక?" ద్వారబంధం మీద రెండు చేతులూ వేసి చిరునవ్వుతో ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగేడు మోహన్

"మరి... మరే... సుశీలను నాతోపాటు మా ఊరు తీసుకు వెళ్ళాలనండీ—" అంటూ బిడియంగా అని వెంటనే తల దించుకుంది సుగంధి

"ఓస్ అంతేనా ఇంకా యేం కోరికో అనుకున్నాను" అన్నాడు మోహన్

సుశీల సంతోషానికి అంతులేదు "ఐతే ఒప్పుకున్నావేనా అన్నయ్యా! రేపు ఉదయమే ప్రయాణం" అంది యించుమించు కేక పెడ్తున్నట్టు.

"ఇకేం ఐతేం నరకో" అన్నాడు ప్రేమగా చెల్లెలివంక చూస్తూ మోహన్

చంగున గంతేసి లోపలికి వెళ్ళింది సుశీల ఆమె వెంట సుగంధి కూడా వెళ్ళగానే లోపల నిల్చుని వాళ్ళ సంభాషణ వింటున్న సరోజ చివ్వున బయటకు వచ్చింది "హొహొమ్మని చెల్లెల్ని పంపిస్తున్నారు! రానుపోను ఛార్జీలకే పదిరూపాయలవుతయ్ ఎక్కణ్ణుంచి తెస్తారని అంత డబ్బు" అంది రుసరుసలాడుతూ

"పదిరూపాయలకే తక్కువైనయ్యా పాపం అదేదో సరదా పడుతోంది పోనీయ్ ఎప్పుడూ యీ నరకంలో పడి మగ్గటమే కాని సర్దాగా బయటకు పోవటమంటూ లేదుగదా" అన్నాడు నెమ్మదిగా మోహన్.

"ఔను నేను వచ్చే వరకే పీకు మీ చెల్లెళ్ళకి యిలు నరకమై పోయింది అంతకు ముందదో స్వర్గంలా ఉన్నట్లు ఐనా వచ్చి వచ్చి యిలాటి దరిద్రపు కొంపలో పడటం నా ఖర్మ ఎవర్నని యేంలాభం?" అంటూ లోపలికి వెళ్ళి పోయింది

వాళ్ళిద్దరి సంభాషణను సుగంధి విన్నది కాని పయాణ ప్రయత్నంలో ఉన్న సుశీల చెవులకు మాత్రం చేరలేదు ఆమె కనుక విని ఉన్నట్లయితే వదినకు అంత అయిష్టం ఉన్న ఆ ప్రయాణాన్ని తక్షణం విరమించుకునేది

అదరా బాదరా పది నిమిషాల్లో బట్టలు పరచి గదినంచిలో పెట్టుకుంది సుశీల

ఆ హడావిడంతా చూస్తూ నిలబడ్డ సరోజకు సుశీల ప్రవర్తన ఏమీ నచ్చలేదు.

"ఎంత స్నేహితురాలైతే మటుకు సుగంధి వెంటపడి ఆ గడ్డ సందితో ఎలా వెళ్ళాలో? అక్కయ్యా! నీ చీ అక్కయ్యలు నగా లేజా యేమిలేవు, మాసి పోయిన పాత చీరలు. సరే చూసి సుగంధి వాళ్ళ యింట్లో వాళ్ళు యేమనుకుంటారో తాము ఎంతో ... వాళ్ళు చులకనగా చూడరూ? సుగంధి వాళ్ళు గొప్ప ధనవంతులు కాకపోవచ్చు గాని తమలాగ బీదవాళ్ళు మాత్రం కాదు సుగంధి చీరలు అక్కయ్య చీరల కంటె ఖరీదైనవి! సుశీలలో కూడా ఎక్కువే... సుగంధి ఏ చీర కట్టుకున్నా అందంగానే ఉంటుంది అక్కయ్యైనా ... యేదాది పోతే చాలు దగ్గిరుండా నాకు పోలేది ఐనా యిప్పటికి దానికి దగ్గిరి అన్నదే రాలేదు కొందరు మనుషుల తీరే అంత వాళ్ళకిని, పండులిచ్చినా ఎన్ని దేశాలు తిప్పినా వాటిని ఆనందించే యోగ్యత ఉండదు వాళ్ళకు పరి చయ్య మనుషులు...వచ్చే సంవత్సరం తనుకూడా కాలేజీ గర్ల్ అవుతుంది పియుసీలో చేరి తన అందాలు చూపించాలి అందరికీ ఎంతో ముందు వెంటబడను పొరనాల కత్తిగి ... హోహిలు మాన్ వేసుకుని టకటక మని నడుస్తూ కాలేజీకి వెళ్తుంటే విద్యార్థులందరూ తన చుట్టూ మూగరూ?"

అలా యేవేమో ఊహించుకుంటూ నిండ్రపోతున్న ఆలోచనలు ... తన చుట్టూ ... పురుగుల్లా ఏటుకుతున్న మనుషులు ... కలిగించేరు తన ఒక్కకొద్దీ యిలాటి కటుంబంలో పుట్టింది కాని, తనలో ఉన్న గ్లామర్‌కి, తనకున్న రసికతకి ఏ భాగ్యవంతుల యింట్లోనో పుటినట్టయితే తను రాణిలా ఉండేదిగ తన తీవికి దర్జాకి తోడు ఐశ్వర్యం కూడా ఉంటే ఎంతో సముచితంగా ఉండేది అనుకుంది తనకు

భగవంతుడి కిసలు బుద్ధిలేదు. తనలాటి మహోన్నతమైన వ్యక్తులను గర్భదరిద్రుల యింటోను, చెప్పు తీసుకుగ వంటి మనుషులను ఐశ్వర్యవంతుల యిందలో మా పుట్టించటంలో అతనికేమైనా ఆలోచనా జ్ఞానం ఉందా?" అనుకుంది కసిగా

సుశీల సరుకోవటం అయినాక "వెళ్ళొస్తా నొదినా!" అంటూ వదినతో చెప్పింది

సరోజ మాట్లాడకుండా ముఖం తిప్పుకుని అవతలకి పోయింది

"ఎన్నాళ్ళుంటావే?" అని అడిగాడు మోహన్

"నీ యిష్టం. ఎన్నాళ్ళుండమంటే అన్నాళ్ళుంటాను" అంది సుశీల.

"నా యిష్టమేముంది? నీ ఇష్టం. నీ స్నేహితురాలి యిష్టం" అన్నాడు సుగంధి వంక చూస్తూ మోహన్

"తనకిష్టమైనన్నాళ్ళుంటుంది ఇప్పుడేం మీరడగటం ఎందుకండి? వచ్చే ముందు ఉత్తరం రాసి పంపుతుంది మీరు బస్టాపుకు వచ్చి మీ చెల్లెల్ని తీసుకు వెళ్ళరుగాని సరేనా?" అంది సుగంధి

మోహన్ సమాధానంగా చిరునవ్వు నవ్వేడు.

"ఈ రోజు సుగంధి వాళ్ళయింట్లోనే భోజనంచేసి పడుకుంటాను రేపు ఉదయం యిద్దరం కలిసి పోతాం" అంది సుశీల బయలుదేరుతూ మోహన్ "రేపు సతీష్ ఇపో అత్తయ్య ఊరెళ్ళింది టాటా చెప్పా పదండి" అన్నాడు

ముందు సుశీల సుగంధి వెళుతుంటే వెనకాలే పిల్లల్ని, వెంట బెట్టుకుని మోహన్ కూడా వెళ్ళేడు

వీధి గుమ్మం దగ్గర నిల్చుని పిల్లలిద్దరూ "టాటా టాటా" అనగానే అరుస్తుంటే, స్నేహితురాళ్ళిద్దరూ వెనక్కి తిరిగి చేతులూపుతూ నడచివెళ్ళి పోయేరు

ఇంటికి వెళ్ళగానే వరండాలో కూర్చుని కుర్రాళ్ళకు ట్యూషను చెపుతున్న కృష్ణమూర్తి చెల్లెలి వెంట చేతిలో సంచితోనిహా వచ్చిన సుశీలవంక ఓసారి ప్రశ్నార్థకంగా చూసి వెంటనే తన పనిలో మునిగిపోయేడు

సుశీల తమ యింట్లో ఆ రాత్రి భోజనం చేసి పడుకుంటుందని తెల్లవారి తనతో పాటు ఆమెకూడా ఊరికి పోతుందని వివరంగా వదినకు చెప్పింది సుగంధి.

ఆ రాత్రి తమ యింటో పడుకుంటుందనే వరకి సుమిత్ర ఓసారి సుశీలను పరికించి పర్యంతం విశితంగా చూసింది

సుశీల పెద్ద అందమైనదేమీ కాదు దానికితోడు ఆమె ఎప్పుడూ కొంచెం విచారంగా, ముభావంగా ఉండటంవల్ల ఆమె ముఖంలో ... కూడా కనపడదు కొత్త వాళ్ళకి ఇవన్నీ గమనించేక తృప్తిపడింది సుమిత్ర

సుగంధితో చాలు సుశీలకూడా ఎంతో ఆప్యాయంగా లోపల పెట్టింది ఆమెతో ఎంతో ఆదరంగా మాట్లాడింది అవన్నీ చూసి సుశీల "సుగంధి! నువ్వు చాలా అదృష్టవంతురాలివి సుగంధి! మీ వదిన ఎలా ఎంతటి నిన్ను ఎంత ప్రేమగా చూస్తోంది నీ స్నేహితులను గౌరవించటం కూడా ఎంత బాగుంది" అంటూ తన వదిన మనస్తత్వాన్ని గుర్తు తెచ్చుకుంటుంటే సుగంధి పక్క నవ్వి ఊరుకుంది లోపల మాత్రం "వేను అప్పగించింది రాంగానే కాని మా వదిన తన అన్ని పనులు తానే చేసుకుని చెప్పి చేసుకుని సరదాల్ని తృప్తిపడుతోంది" అనుకుంది

కృష్ణమూర్తి జనానికూడా తన వంక సుగంధి స్నేహితురాలని గురించి అన్నయాతో చెప్పింది అక్కడి నిల్చున్న సుశీలకూడా ముభావంగా ఉంటే బాగుండదని రెండు మాటలు మాటాడింది

ఆ మాటాడిన కాసేపుకు సుశీలనూ సుగంధినూ మార్చి మార్చి చూస్తూనే ఉంది వదిన సంభాషణాన్ని అప్పటికి పూర్తిగా అంతం చేసుకున్నందుకు సుగంధి వెంటనే స్నేహితురాలిని తీసుకుని గదిలోకి వెళ్ళి పోయింది

ఇదరూ అక్కడే పడుకుని కబుర్లు చెప్పుకుంటూ చాలా అర్థరాత్రిగా నిద్ర పోయేరు

ఆ రాత్రి సుశీలకు ఎన్నో అందమైన కలలు వచ్చినయ్ ఆ రాత్రే కాదు ప్రతి రాత్రీ కూడా ఆకలి తీర్చని కలలు కంటూనే నిద్రపోతుంది తను నిప్పుల పరిస్థితులు నానాటికీ దుర్భరమై పోతున్న కొలది వాటిని మర్చిపోయే నిమిత్తం ఆ పిల్ల తను కోరుకునే అందాల జీవితాన్ని గురించి కలలు కనటం ప్రారంభించింది ఆ కలలనే వాస్తవంగా భ్రమపడి ఆ కొపాటి సమయంలో అమితమైన ఆనందాని పొందసాగింది తను

అక్కడ యీ ... తెలియటాని గురించి ఆలోచిస్తూ పడుకున్న తనకు ఆ రాత్రి ఓ చిత్రమైన కల వచ్చింది

రైలు పొగ చిమ్ముకుంటూ వచ్చి ప్లాట్ ఫాం మీద ఆగింది పచ్చకాగితం వార్త మేటులోనుండి అందంగా నాజూకుగా ఉన్న ఓ పడుచు పెళ్ళికొడుకు వయ్యారంగా క్రిందకు దిగింది ఆమె ధరించిన ఖరీదైన దుస్తులతో వజ్రాల దిద్దులతో ముత్యాల హారంతో ... ఆ రంగులో మెరిసిపోతోంది రెండు అడలు వేసుకున్న ఆమె ఓ జడ ముందుకు వేసి రెండో జడలో ముందుకు కనిపించేలా తల గులాబి తురుముకుంది చేతిలో అందమైన చిన్న సూట్‌కేసు ... ఆ పడుచు ఎవరో కాదు తనే! ముమ్మూర్తులా తనే! తను ఆ దుస్తుల్లో ఎంత అందంగా ఉంది!

అలా వయ్యారంగా రెండడుగుల వేసిందో లేదో యెంతలో ఎవరో నున్నటిమైన పాసింజర్ తాలూకు మూట ఆరలో తొక్కి మీదపడి ఆ దురుసు తాకిడికి తన కాలి ఎముక విరిగి పోవటం నిందే! కాని తృటిలో వచ్చి ఎవరో తనని గట్టిగా పట్టుకున్నారు

... పడిపోయిందేమోనన్న భయ తో "అమ్మో" అని గట్టిగా అవ్యక్తంగా కేక పెట్టుకుంది

"పరవాలేదు డోన్ట్ ఫియర్ నథింగ్ హాపెండ్" ఎవరో తన చెవిలో మధురంగా పలుకుతున్నారు కనురెప్పలు నిదానంగా తెరిచి చూసింది తను

గ్రీకుశిల్పంలా ఉన్న ఓ అందమైన యువకుడియొక్క బలిష్ఠమైన చేతుల్లో తను ఉంది!

ఆ యువకుడి స్పర్శ తనకెంతో ఆనం

(మిగతా 6వ పేజీలో)

పుడుప చిత్రం

కథానిక

కుమారి మేడం రామసుబ్బమ్మ

'ఇంజను' ముందున 'హెడ్‌లైట్' కాంతి కిరణాలు వెదజల్లుతూ ... రంగనాయ ... ప్రస్తుతంగా ... పురం ఉన్న స్టేషన్ అయినా అవేళ జన సమ్మర్దం ఎక్కువగానే ఉంది 'ఎక్స్‌ప్రెస్' రెండే రెండు నిమిషాల ఆగుతుందేమో పల దూరాన ఆగగానే ప్రయాణికులు మూటముల్లె సర్దుకుని ... కూలీలు హడావిడిగా 'ప్లాట్ ఫాం' అంచుకు చేరుకోసాగారు

బండి ఆగీఆగక ముందు కొందరు యువక ప్రయాణీకులు 'ఫుట్‌బోర్డు' మీదకి లంఘించారు ఇంకొందరు కిటికీల సందు లోంచి లోపలికి దిగటానికి లేచిన స్థానాలలో తమ సామాను పడవేసుకుంటున్నారు

ప్రతి కంపార్టుమెంటులో కాలు మోపేందుకూడా సందులేకుండా కిక్కిరిసి ... జనం పుట్‌బోర్డుమీదికెక్కి ... లోపలివారు దిగటానికిగాని బయటవారు ఎక్కటానికిగాని అవకాశంలేక తుమ్మలాటలు ప్రారంభమయ్యాయి

ఒకయువతి ఒక కంపార్టుమెంటువైపు తదేకంగా చూస్తూ ఎక్కడా కాలు మోపే అవకాశం ... బండిచివర కంపార్టుమెంటువద్దకు చేరింది ఆమె వెనుక ఒకకూలీవాడు ఒకచిన్న సూట్ కేస్ 'బెడ్ హోల్డు' మోసుకొస్తున్నాడు. సామాన్యంగా రైలు ప్రయాణీకులు తమకుముందు ... చివర కంపార్టుమెంటుకు ... పాచ్చుగా ఉండదులేమ్మని ఉద్దేశంతో ఆ అమ్మాయి చివరిపెట్టె ... కొంత ఆశతో వచ్చింది కాని అందులోగూడా రద్దీ భయంకరంగానే ఉంది పుట్‌బోర్డు మీద ఓ అరడజనుమంది వేలాడుతున్నారు ఆమె హతాశురాలైపోయింది కూలివాడు 'ఎక్కు ఎక్కు' అని తొందర పెడుతున్నా ఆమె ఏమీ పాలుపోలేదు తంటాలుపడి ఎలాగోలాపల కాలుమోపినా అంతమంది'-అదీ మగజాతి మందిలో' నిలదొక్కుకొవటం అసాధ్యమనిపించింది ఇంతలో 'గార్డు'విజిల్ మోత వినిపించింది ఇంజన్ తనరాకలో సన్నద్ధమైనట్లు కూత పెట్టినట్లుగా రంగు పాయు పాడింది పాపం యువతి ఒకసారి పుట్‌బోర్డుమీద నిలుచున్న వారివైపు జాలిగా చూసినట్టూరుచ్చు విడిచింది

కంపార్టుమెంటులోనుండిటిక్కెట్టు ఉన్నయువకుడొకడు తనవైపు తదేకంగా చూడటం ఆమెగమనించింది ఉన్నట్టుండి ఆ యువకుడు ఎలా సందుచేసుకున్నాడో క్కడి దూకి కూలివాని దగ్గిరకివెళ్ళి పెట్టె బెడ్ తన చేతికియ్యమన్నాడు ఆమె ఆశ్చర్యంగా అనుమానంగా అతని వైపుచూచి ది అతడామె ముఖం చూడకుండానే 'పుట్‌బోర్డు' మీద కాలుమోపి ఎక్కమనించిన్నట్లు చేతితో సంజ్ఞచేశాడు ఇంకా ఆ మెట్టుమీద నలుగురున్నారు ఆమె దగ్గరకొచ్చి సంకోచంతో ఆగిపోయింది. యువకుడు వెళ్ళి ... కాలు పెట్టి "ఫర్వాలేదు ఇలారండి! ఊ ఎక్కండి ఇదుగోనయ్యా ఈ సమవతనికి తిరిగండి పీజీ! అమెనలోపలకి ఎప్పటి మనతంటాలు మనం పడవచ్చు" అని హెచ్చరించాడు

ఓ పుమన్ పనుః అంటూ ఒకడు క్రిందకు దిగటంతో ఇంకొకడు ఎక్కకు ఒ దిగిటంతో కాసనందు దొరికింది ఆమె ఊపిరి బిగబట్టి కంపార్టుమెంటులో కాలు మోపింది. రైలు కదిలింది లోపం మరీ ఊపిరాడకుండా ఉంది మనిషిమనిషి ఆతుక్కుని నిలుచున్నారు.

ఆ ఒడులోనే యువకుడు సూట్‌కేస్‌తో మెల్లగా ఆడాన్ని నెట్టి అతికష్టంమీద రెండు చదరపుటంగుల నేలను సృష్టించగలిగాడు. అక్కడే సూట్‌కేస్‌పెట్టి దాని మీద 'బెడ్‌హోల్డు'ఉంచి ఆ యువతిని మెల్లగా నసముందుకు తప్పి బెడ్ మీద గూర్చో బెట్టాడు సూదిలావచ్చి దబ్బనమై అంటే టు దురా క్రమణచేసుకొని హాయిగా కూర్చున్నా యువతిచూచి అక్కడ నిలుచున్నవారిలో కొందరికి ఉక్రోషంవచ్చింది

"ఏం! ఆడవాళ్ళకు వేరేపెట్టె ఉందిగా! ఈ యిరుకులో మా పాణాలు తియ్యాలని నవ్వు రావాలాతల్లి!" అన్నాడొకడు వినుకుంటూ వానికాలు అవతలివాని బూటు కింద నలిగిపోతూఉంది

"మీ అడల్లు కంపార్టుమెంటులో మగ ముండాకొడుకు పొరపాటున కాలుమోపితే 'రూల్' మని లగ్గలకిలేసారు గదా! మం అడవారు సుగవాళ దబ్బాలో ఎక్కటం 'రూల్సు'కు విరుద్ధం కాదూ" వళ్ళించాడొక సన్నదాలకిళ్ళ యువకుడు

"పాపం ఆ అమ్మాయిది తప్పులేదురా: పిడుగో ఈతగాడు తెరా బండి కదులున్నప్పుడు ఆమెను బలవంతంగా లోనికి ఎక్కించాడు"అని ఇంకొకడు యువకుని వైపు కొంటెగాచూచాడు

యువకుడు ఆవేగా అన్నాడు "చూడండి! పాపం ఈ అమ్మాయి బండి ఎక్కలేక సన్నపాయ గాఉండిపోయింది ఆమె అదురాచూసి నాకు జాలివేసింది అందుకని......"

"అందుకని 'ఫస్టుకాస్ టిక్కెట్‌కొనియివ్వలేక స్తాయుయ్యాపుతంటం జాలకన్నమహానుభావుడివి!"అని వేళిగా నవ్వాడు సన్దాల యువకుడు

యువకుని మనస్సు చివుక్కుమన్నది "మిస్టర్ ప్లీజ్! జాగత్తగామాటాడటం నేర్చుకో విలా నాకు నాలుగు కధలేవు ఉంటే నిగిలవారూకారంతోనే ఉందును ఆడవాళ్ళ పెట్టెలలోకి మగవాళ్ళు ఎక్కరాదు కాని వాళ్ళు మన కంపార్టుమెంటులోకి నిషేధంగా ఎక్కవచ్చు అడపిల్లల హిస్కూలులో మగపిల్లల్ని చేర్చుకోరు, సరి మగపిల్లలబడిలో అడపిలలు చదవొచ్చు అది ఆచారం సంపదాయం. ధర్మం నువ్వేదో 'రూల్సు' అన్నావు 'రూల్సు'అంటే ఏమిటో తెలియకుండానే మాట్లాడావు తెలియనిదంతా తెలిసినట్లు బుకాయించటం అంకాలపు మనబోటివారికి మామూలే రైల్వే ప్రయాణీకుల'రూల్సు'లో

(మిగతా 6వ పేజీలో)

సింహాచలక్షేత్రం

సింహాచలమును సింహగిరి అని కూడా పిలుస్తారు విశాఖపట్టణమునకు పది మైళ్ళ దూరములో సింహాచలక్షేత్రము వున్నది కొండమీద గాని బస్సు మీద కాని వెళ్ళేందుకు వీలవుతుంది సముద్రమట్టానికి ... అడుగుల ఎత్తులో సింహాచల దేవాలయమున్నది. ... స్థలమునుండి పెద్దకన్ను సింహాచలస్వామి ఉన్న దేవమును కోవెల చేరుటకు కాలినడకను కూడా పోవచ్చును వెయ్యి మెట్లున్నాయి మధ్యమధ్య ... అలసిపోయినపుడు త్రాగుటకు మంచినీటి సదుపాయములు కలవు బస్సులోడు ... సౌకర్యముగానుండును ... సింహాచలమునందు మీది సింహాచలమును బస్సులో చేరుటకు పదినిమిషములు పట్టును

యాత్రికుల బసచేయుటకు ఎన్నియో సత్రములు ధర్మశాలలు దిగువ సింహాచలములోను ఎగువ సింహాచలములోను కలవు ఇచ్చట యాత్రికులకు నివాసమైన వంటదినుసులు, స్నానపానాది సౌకర్యములు లభించును ఇచ్చటకొక ... దూరములోనున్న పుష్కరిణిలో యాత్రికులు స్నానము చేయుదురు గోవిందా గోవిందాఅని యాత్రికులు మెట్లెదారివెంబడి భక్తితత్పరులై భగవద్ధ్యానముతో దేవాలయ సందర్శనార్థము ప్రతిరోజు వందల కొలదీ పోవుచుంటారు చుట్టూవున్న అందమైన దృశ్యాలు. పీడసిబ్బి ... మైన వృక్షరాజులు. అలసిపోతే ... టానికి అమృతంలాంటి నీరు యాత్రికులకి చాల హాయిగా వుంటుంది అలసట తనఅనేదే వుండదు అందుకే ఈ పవిత్రస్థలము నాస్తికులకు కూడా భక్తిని కలిగించేదిగా వుంటుంది. చాలామంది స్కూలు పిలలు కాలేజి విద్యార్థులు వినోదపర్యటనకుగాను ఇక్కడికి వస్తూవుంటారు

శ్రీ వరాహనృసింహస్వామి ఇచ్చట దేవము కాని గర్భగుడిలో నృసింహస్వామి విగ్రహము దర్శనం కానరాదు. స్వామి రుద్రమూర్తి ఆ ఉగ్రరూపాన్ని ఎవ్వరూ చూడలేరు కనుక స్వామిని చలపరచుటకు విగ్రహమును సదా చందనపుపూతలోనే కావుంచుతారు లింగాకారంలోని చందనపుతప్ప విగ్రహమెవరికి కన్పించదు... సంవత్సరానికి కొకసారియే మొదటి వారంలో చందన యాత్రోత్సవము జరుగుతుంది వ్యాసపూర్ణిమ. ఆషాఢ పూర్ణిమ రోజులలో జరిగే కళ్యాణోత్సవము కూడా ముఖ్యమైనది. చందనయాత్రోత్సవమునాడు విగ్రహముపై పూసిన చందనము ఒలిచివేస్తారు. పూజారులు కళ్ళకు. గంతలు కట్టుకుంటారు. ప్రజలెవ్వరికి విగ్రహదర్శనము లభించదు. కొలగా మరి చందనపుపూత జరిగాక ప్రజలకు దర్శనము లభించును.

గన్ని పద్మనాభరావు

పురాణ కథ ఇటులున్నది పూర్వం ఈ దేశంలో పురూరవుడనే రాజువుండేవాడు బ్రహ్మను మెప్పించి అతను పుష్పక విమానాన్ని పొంది ప్రపంచమంతా పర్యటించాడు పురూరవుడు ఆ పర్యటనలో అతను కైలాసము చేరుకున్నాడు అందమైన అచ్చటి పూదోటలు సెలయేరులు, వృక్షసంపద అతన్ని ఆనందపరచింది అందమైన ఆ పూదోటలో అతను ఒక పువ్వుతీస్తిపై విశ్రమించాడు శివకోటిలేక వచ్చిన ఊర్వశి పురూరవుని చూచి అతని అందచందాలకుఆకర్షితురాలైంది పురూరవ చక్రవర్తి కూడా ఆమెయందు అనురక్తుడై ఎన్నో సంవత్సరాల అక్కడేగడిపివేశాడు ఒకనాడు దంపతులిద్దరూ పుష్పక విమానంలో భూరు విహారానికి బయలుదేరారు అప్పుడు పురూరవుడు సింహాద్రిని ఊర్వశికి చూపించాడు. అందమైన ఆ కొండ చుట్టూవున్న సుందర ప్రదేశాలు చూసి ఇద్దరూ క్రిందికి దిగారు రమణీయమైన ఆనుందర స్థలాన్ని చూసి వారిద్దరూ తమ జీవితాలను అక్కడే గడిపివేయ్యాలని నిశ్చయించుకున్నారు అక్కడున్న నదిలో వారిద్దరు పు రు ఆలయమడ్డి ఉకితో స్వామిని అర్చించారు భక్తి తత్పరులై దంపతులిద్దరూపూరా పాయోపవేశము చేయ తలపెట్టారు మూడవరోజు నాడు నృసింహస్వామి అతని కలలో కనబడి తాను పలాన దగ్గర కప్పబడి వున్నట్లు చెప్పాడు, రాజు తదనంతరమాది నుండి లేచి ఆస్థలానికి వెళ్ళి పూజలు చేశాడు అయినా అతనికి దైవదర్శనము కాలేదు అప్పుడాకాశవాణి యిలా చెప్పింది "చందనపుపూత కలిగిన స్వామి విగ్రహము తప్ప స్వామి ఎవ్వరికి కనబడడు."

చందనయ తనాడు స్వామి నిజరూప సందర్శనార్థము వేలకొలది భక్తులు సింహాచలము వెళ్ళుదురు దేవాలయ ప్రాంగణంలో గోడలపై పురూరవుని కథ ప్రహ్లాద చరిత్ర చెక్కినవున్న బొమ్మలున్నవి

ఈ దేవాలయంపై వచ్చిన ఆదాయముతో అనేక పాఠశాల ఒక ఆస్పత్రి, ఒక అనాథ శరణాలయము నడుపబడుచున్నవి యాత్రికులు బెంగాల్ ఒరిస్సా నుండి కూడా అధికసంఖ్యలో వచ్చి సింహాచల అప్పన్న దర్శనము చేసుకుంటారు విశాఖపట్టణానికి వచ్చిన టూరిస్టులు అప్పననిరిగా సింహాచలము వచ్చి దేవుని దర్శనము చేసుకొని ప్రకృతి రమణీయత తిలకించి వెళ్తారు.

దేవాలయములోని కళ్యాణమండపము ముఖ్యమైనది పిల్లలులేనివారు ఈ కళ్యాణమండపము ... స్థలాన్ని కౌగలించుకుని దేవ ప్రార్థనచేస్తే పిల్లలు కలుగుతారను నమ్మకము ... వున్నది కళ్యాణమండపములో ... అదు శిల్పకళాఖండములుగల స్తంభాలున్నవి దేవాలయంలో కళ్యాణమండపంలోని ... స్వామికి కళ్యాణోత్సవములు జరుగును గర్భగుడి పైభాగం శిల్పవైభవము కొనియాడదగినది ఇప్పుడున్న అవతారములన్ని అందంగా చెక్కబడియున్నవి

దేవాలయములో అనేకములరూపాయల విలువగల బంగారు నగలున్నవి విజయనగర ప్రభువైన శ్రీకృష్ణదేవరాయలు స్వామికి సమర్పించిన బంగారు కవచము రాళ్ళన్ని ఎంతోవిలువైనవి



పెండ్లి ఆభరణాలు
అందమైనవి, ఆకర్షణీయమైనవి

అత్యధికశ్రేణిలో రాళ్ళుపొదిగిన గాజులు, పెండాంట్స్ గొలుసులు నెక్‌లెస్‌లు,
మీకు నచ్చే వాటిని ఎన్నుకోండి
మా గ్యారంటీని నమ్మండి
MUSADDILAL TIBARUMAL
JEWELLERS
BASHIRBAGH CROSS, HYD.29. PHONE: 32282
CHARKAMAN, HYD.2, PHONE: 4187



5-3-1972 నుండి 11-3-1972 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి ఎం. ఏ. మేనేజింగ్ డైరెక్టర్, ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ (రిజిష్టర్డు) చిక్కడపల్లి మెయిన్‌రోడ్- హైదరాబాద్-20

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1; ఏప్రిల్ 15 నుండి మే 15 వరకు):-

మీ ఆర్థికస్థితి ఈవారంలో మీకు తప్పక సంతృప్తి నిస్తుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది.

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేస్తూనే ఉంటుంది.

మీరీవారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు విజయవంతం కాగలవు.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2, మే 15 నుండి జూన్ 14 వరకు):-

మీకుటుంబ వాతావరణం ఈ వారమంతా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేస్తూనే ఉంటుంది. వారమధ్యంలో మీగృహానికి బంధువులు విచ్చేసారు.

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం అవుతాయి. ఉన్నత స్థాయిగల మీమిత్రుల సహాయం లభిస్తుంది.

మీఆర్థిక స్థితి మీకు సంతృప్తిని అందజేస్తూనే ఉంటుంది. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 నుండి జూలై 14వరకు)

ఈవారమధ్యంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్నిఅయినా విజయవంతం కాగలవీలున్నది. కాని మీరు మీఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది.

మీఆర్థిక స్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈవార మధ్యంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది.

మీకుటుంబ వాతావరణం కూడా ఈ వారంలో మీకు మనశ్శాంతినీయగలదిగానే ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు):-

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది. ఈవారాంతంలో మాత్రమే మీ చేతికి కొంత డబ్బు అందుతుంది.

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీయగలదిగానే ఉంటుంది. కాని మీపిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం

మీరీవారాంతంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగలవీలున్నది

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1; ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు):-

మీకుటుంబవాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతిని చేకూర్చగలదిగానే ఉంటుంది. ద్వితీయార్థంలో మాత్రం మీపిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీరీవారారంభంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగల్గుతాయి.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1,2, సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 14వరకు)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని వారమధ్యంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. మిగతా దినాలు మీకంతగా అనుకూలం కాదు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

ఈవారపు ఆద్యంతాలలో మీకుటుంబ మందలి వ్యక్తులతో తగాదాలు ఏర్పడకుండా జాగ్రత్త పడటం అవసరం.

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3 అక్టోబరు 15 నుండి నవంబరు 14 వరకు)

ఈవారమంతా మీచేతికి ఏదోరీతిగా డబ్బుఅందుతూనే ఉన్నా అది ఎక్కువ మొత్తాలలో ఉండదు. ఖర్చులు మాత్రం చాలా హెచ్చుగానే ఉంటాయి.

మీకుటుంబ వాతావరణం ఈవారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

ఎంతో శ్రమమీదగాని మీకార్యక్రమాలలో విజయం సాధించే వీలుండదు.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 నుండి డిసెంబరు 14 వరకు):-

మీకుటుంబ వాతావరణం ఈ వారమధ్యంలో మాత్రమే మీకు మనశ్శాంతి నీయగల్గుతుంది. మిగతా దినాలలో మీరు మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించటం అవసరం.

మీరీవారమధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు మాత్రమే కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి.

మీఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1, డిసెంబర్ 15 నుండి జనవరి 13 వరకు)

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతంకాగలవీలున్నది. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయక తప్పదు.

మీ ఆర్థికస్థితి మీకీవారంలో సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

మీకుటుంబ వాతావరణం మీకు ఆనందోత్సాహాలను అందచేస్తుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14 నుండి ఫిబ్రవరి 14 వరకు)

మీ ఆర్థిక స్థితి ఇదివరలోకంటె ఇప్పుడు మెరుగుగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది.

మీకుటుంబవాతావరణం మీకు మనశ్శాంతిని, ఉత్సాహాన్ని అందజేస్తుంది. వారాంతంలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీరీవారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగలవు.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 ఫిబ్రవరి 15 నుండి మార్చి 14 వరకు)

మీకుటుంబ వాతావరణం ఈవారంలో మీకెంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుంది. ఈవారపు ద్వితీయార్థంలో మీగృహంలో ఏవైనా శుభకార్యాలు జరిగే వీలున్నది.

మీ కార్యక్రమాలు చాలాభాగం విజయవంతమే అవుతాయి.

మీ ఆర్థికస్థితి కూడా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి, మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు):-

మీరీ వారాంతంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగల్గుతాయి. మీరు మీఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

మీకుటుంబ వాతావరణం ఈ వారాంతంలో మాత్రమే మీకు ఉత్సాహాన్ని అందజేయగల్గుతుంది. మిగతా దినాలలో మీపిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీ ప్రశ్నకు జవాబు

1. ఆర్. శివన్న, సికిందరాబాద్:-
మీడబ్బు ఖర్చుకాకుండా నిలువగా ఉండాలంటే మీచేతికి ఎంత డబ్బు అందినా దాన్ని వెంటనే మీ భార్య పేరట బ్యాంకులో వేయటం ఒక్కటే ఉచితమైన మార్గం ఈ సంవత్సరం మీకు కొన్ని శుభాలు చేకూరుతాయి.

2. పి రామస్వామి, సికిందరాబాద్:-
అడుగడుగునా అనుమానంతో వ్యవహరిస్తే జీవితంలో సాధించేదేమీ ఉండదు. ఆత్మవిశ్వాసమూ, కార్యదీక్ష అన్నిటా విజయాన్ని చేకూరుస్తాయి.

3. సి. హెచ్. అవధ్ర మనపురం:- ఈ సంవత్సరం ఆఖరులోగా మీ అమ్మాయి వివాహం అవుతుంది.

ఆవిష్కరణము

యస్.వి. వేణుగోపాలాచారి

నాంపల్లి బస్సుస్టాండు దగ్గర నిల్చున్నాను. ఎవరో నాచేతికొక కరపత్రం అందిచ్చాడు. అందుకొన్నాను. "నేడు సాయంత్రం6-30 గంటలకు ఫలానచోట, ఫలానవారి 'భారత భాగ్య చంద్రోదయం" అను కావ్యావిష్కరణ: ఫలాన ఫలానవారు ఉపన్యాసకులు ఫలానివారు అధ్యక్షులు ప్రారంభికులు ... సరే వెళ్లాలనుకొన్నాను.

* * *

సభా మందిరం జనంతో కిటకిటలాడుతున్నది. ఇంకా ముఖ్య అతిథి రా లేదు. ఆయనకోసం జనం నిరీక్షిస్తున్నారు. కొందరు సిగరెట్లు కాలుస్తూ కాలంగడుపుతున్నారు. కొందరు తాంబూలములను నోటియందు నెమరు వేస్తున్నారు మరి కొందరు చాపాసము చేస్తున్నారు. 6-45 కావస్తున్నది. ఐనా ముఖ్య అతిథిరాలేదు. అంతేకద మర్యాద, ఎంత లేటుగావస్తే అంతఘనత, అదేగొప్ప.

నిరీక్షించి నిరీక్షించి కొందరు విసుక్కొంటున్నారు."ఎవడ్రా ఆయన్ను ఆహ్వానించింది? టైం ఎంతైందీ తెలియనట్లుంది" అంటున్నాడొకతడు. "అయ్యో...అయ్యో.. ఆయన కెన్నిపన్లు." అనుకొంటున్నారు మరి కొందరు తమలో తాము.

ఇంతలో కార్లు హారన్ వేసుకొంటు ఒకదాని వెనక ఒకటి వచ్చాయి అందరు గబగబ ఆకార్లలో వచ్చే అతిథివైపు వెళ్ళి స్వాగతం చెప్పి లోనికి తీసుకొస్తున్నారు. అందరు వందనాలు పెట్టుతున్నారు. అందరికి ఆయన నవ్వుతు ప్రతి నమస్కారాలు చేస్తున్నాడు. అంతా లోనికి పోయినారు.

"లేడీస్ అండ్ జంటిల్‌మెన్ యూ ఆర్ అటెంషన్ ప్లీజ్ "ఇప్పుడేమనముఖ్య అతిథిగారువచ్చారు. మరికొన్ని నిమిషాలలో మన కార్యక్రమం ప్రారంభమౌతుంది. దయచేసి అందరు లోపల కూర్చొన ప్రార్థన, అంటున్నారు మైకులో.

స్టేజిపైన అటూఇటూ హడావుడిగా లైట్లు అరెంజిచేసేవాళ్ళు, ఆహ్వానసంఘ కార్యకర్తలు తిరుగుతున్నారు.

మెల్లగా తెరఎత్తినారు. స్టేజిని చాలా హంగుగా అలంకరించినారు. ఒక వైపున సరస్వతి ఫొటో పెట్టి పూలమాలలువేసి ఊదుబత్తీలు, దీపాలు, ఆరతులు మొదలగునవి పెట్టినారు. ఒక ప్రక్క ముఖ్యఅతిథికి ప్రారంభోపన్యాసకులకు ఉపన్యాసకులకు, కవిగారికి ఉన్నతాసనములు ఏర్పాటు గావించినారు.

ఒకతడు మైకుముందుకువచ్చి "సభాసదులారా" మిత్రులారా! నేడు మనము ఇచ్చట "భారతభాగ్యచంద్రోదయ" మహాకావ్యావిష్కరణకు సమావేశమైనాము.అనుకోకుండా లేటైనందులకు నేను ఆహ్వాన సంఘముద్వారా క్షమాపణలు చెప్పుకొనుచున్నాను. ఇప్పుడు ఈ కార్యక్రమానికి గౌరవనీయులైన విద్యాశాఖామాత్యుల వారిని అధ్యక్షతవహించవలసిందిగా కోరుచున్నాను. వారిని వేదికపైకి రావలసినదిగా ప్రార్థించుచున్నాను. వారువెళ్ళి ఆసనమలంకరించినారు. ఇప్పుడు మన కావ్యావిష్కరణ కర్తలను గౌరవనీయులను విద్యాశాఖామాత్యులను వేదికపైకి రావలసినదిగా ప్రార్థించుచున్నాను" వారువెళ్ళి ఆసనమాక్రమించినారు. ఇప్పుడు మన ప్రారంభోపన్యాసకులకు శ్రీ వరాహశ్రీ గారిని వేదికపైకి రావలసినదిగా ప్రార్థన. మన కావ్య రచయితలగు శ్రీ రసమూర్తిగారిని వేదికపైకి ఆహ్వానించుచున్నాను. కావ్యము అంకితము పుచ్చుకొను శ్రీయుత మార్కండేయుల వారిని వేదికపైకి ఆహ్వానించుచున్నాను. శ్రీయుతులు లంబోదరస్వామిగారిని మహిశేశ్వరప్రసాద్ గారిని వేదికపైకి ఆహ్వానించుచున్నాను. అని ఒక్కొక్కరిని ఆహ్వానించగా ఒక్కొక్కరు వేదిక సలంకరించారు. వేదికపైన వారి కందరికి పెద్ద పెద్ద ఎర్రగులాబీ పూలమాలలు వేసినారు. సభలో ఉన్నవారు చప్పట్లు కొట్టుతున్నారు.స్టేజ కన్నులపండుగగా ఉన్నది. ఫొటోలు తీసేవారు తీస్తున్నారు.

ఇంతలో అధ్యక్షులవారు లేచి "నేడు మనము శ్రీయుత, రసమూర్తిగారు నామిత్రులు వ్రాసిన కావ్యావిష్కరణము జరుపుకొన బోవుచున్నాము. నన్ను ఈ సభకు అధ్యక్షత వహించవలసినదిగా మిత్రులు శ్రీయుత రసమూర్తిగారు కోరినారు. కాని "నేను ఎందులకోజంకి నేనెందుకండీ అధ్యక్షులు"గా అన్నారు వారు వినలేదు

నేను ఒప్పుకోక తప్పలేదు. కాని ఇట్టి మహోత్సవానికి అధ్యక్షత వహించుట నా పూర్వజన్మ సుకృతభాగ్యము. నేను శ్రీయుత రసమూర్తిగారిని చాలా కాలంగా ఎరుగుదును. వీరు వ్రాసిన ఎన్నో పద్యములను అప్పుడప్పుడు చూచేభాగ్యం నాకు గల్గినది. ఆ పరిచయమువలననే కావచ్చు నన్ను ఈ మహాసభకు అధ్యక్షుని చేసినారు.

నేనెంతో గర్విస్తున్నాను. ఎందుకంటే ఇట్టి కావ్యాలు అరుదు. ఇట్టి కావ్యమునకు నేను అధ్యక్షత వహించి ఆవిష్కరింపజేయుచున్నాను. ఇట్టి కావ్యాలు ఇంకా రావాలి. అని నేను కోరుతున్నాను. ఇప్పుడు మన శ్రీయుత వరాహశ్రీగారు ప్రారంభోపన్యాసమిస్తారు. అని కూర్చున్నారు.

వరాహశ్రీగారు మైకుముందుకు వచ్చి గొంతు సవరించుకొని, కళ్ళజోడు తీసి ఒకసారి ధోతితో తుడిచిపెట్టుకొని, సవరించుకొని, క్రాపును ఎడమచేతితో దువ్వి "అధ్యక్షా....

ఆర్యులారా......అటూ ఇటూచూచి... మన సుప్రసిద్ధ కవి శ్రీ రసమూర్తిగారు కావ్యావిష్కరణకు నన్ను ప్రారంభోపన్యాస మియ్యవలసినదిగా కోరినారు. నేను ఆశ్చర్యమునందు మునిగిపోయినాను. నేనేమిటి? ఇంత ప్రసిద్ధ కవీంద్రుని కావ్యావిష్కరణోత్సవమునందు ప్రారంభోపన్యాసమిచ్చుట మాటలా? అనుకొని ఆశ్చర్యపడ్డాను. కాని నాకు మహానందముకూడా గల్గినది. ఇట్టి కవిచంద్రుని కృతికి ఆవిష్కరణము జరుగుచున్నదని విని నేనెంతో ఉప్పొంగిపోయినాను. ఈ కవి మీద నాకుగల ప్రేమతో, వారి బలవంతముతో నేను ఒప్పుకోక తప్పలేదు. కాస్త మళ్ళీ ఇటూ అటూ చూచి......పిడికిలిని, బుర్రగామూని నోటిదగ్గర పెట్టుకొనిదగ్గి... ఎడమచేత్తో తల నిమురుకొని...నాకు ఈ కవిగారికి ఎంతో దగ్గరి పరిచయమున్నది. వీరు తరుచు తమ ఇంటికి నన్ను తీసికొని వెళ్ళి. వారి పద్యములను రచనలను నాకు విన్పించుచుండెడివారు. నేను అప్పుడేవీరిని మీరు ఎంతో గొప్పకవీంద్రులు కావలసినవారండి అన్నాను. కాని ఆయన నవ్వి ఆ? నేనేమి కవినండి, నన్ను మించినవారెందరో ఉన్నారు...అనేవారు... నేను ఊరోలేదు...పట్టుబట్టి... మీరిట్లనకూడదు... ఏదైనా ఒక కృతి తప్పక రచించండి అన్నాను...నామాటలు కాదనలేక ఆనాటి నుండి ఈ"భారతభాగ్యచంద్రోదయము"ను ఈ కృతిని ప్రారంభించి ఎంతో శ్రమించి, రేయింబగళ్ళు తదేక ధ్యానముతో వ్రాసినారు...అని కూర్చున్నారు...

తర్వాత అధ్యక్షులు "ఇప్పుడు మన గౌరవనీయులగు విద్యాశాఖామాత్యులు కావ్యాన్ని ఆవిష్కరిస్తారని" చెప్పినారు.

మంత్రిగారులేచి, చొక్కా చేతులు సవరించుకుని, కళ్ళజోడు సవరించుకొని, మైకుముందుకు వచ్చి దానిని అటూ ఇటూ ఊగించి. మైకును బట్టుకొని, "అధ్యక్షా:... ఈనాడు... నేను శ్రీయుత రసమూర్తిగారు రచించిన ... భారత ... భాగ్య ... చంద్రోదయ ... మహా ... కావ్యాన్ని ఆవిష్కరించుటకు నేనెంతో సంతోష పడుతున్నాను. ఎందుచేతనంటే... రసమూర్తిగారు మా మావాడు ... అంటే మా జిల్లావాడు...వారి ఊరు మా ఊరు ప్రక్క ప్రక్కనే... అంతేకాక రసమూర్తిగారిని...ఈ ఆంధ్రదేశమందు... ఎరుగని వారులేరు. వారి కవిత్వాని గ్రోలనివారులేరు...నేను కూడా అప్పుడప్పుడు వేదికలమీద వీరి కవిత్వాన్ని వినేభాగ్యం నాకు దక్కింది. కాని స్వయముగా వారి మహా రచనను ఆవిష్కరించే భాగ్యం నాకు కల్గుతుందని...నేను అనుకోలేదు... కాని ఈనాడు నాకు అది సిద్ధించినది... అని పలికి...కవిగారు అందించిన పచ్చని పట్టుబట్టయందు అందముగా కట్టబడియున్న ఏరని సిల్కురిబ్బనులను విప్పి పుస్తకమును పైకితీసినారు...అందరికి చూపించినారు...ఫోటోలు చకచక తళతళమనిపించినవి...కవిగారువేదికపైన గల వారికి తలా ఒక పుస్తకము ఇచ్చినారు...

మంత్రిగారు తమ ఉపన్యాసమును కొనసాగించుచు "రసమూర్తిగారు ఎంతో గొప్పకవి, వీరు ఎంతో శ్రమపడి ఈ మహాకావ్యాన్ని వ్రాసారు. ఇలాగే ఆవిష్కరణలు జరుగాలి, అన్నింటికిన్నే ఆవిష్కరణలకు విలువాలని నేననటంలేదు....

సభలో నవ్వులు...... ఇటువంటి రచనలు గావించిన వీరికి ప్రభుత్వమునుండి ఏదైనా సహాయం లభించే ఏర్పాటు ఉంటే నేను చేయగలనని మనవిచేస్తున్నాను......వీరికి భగవంతుడు ఆయురారోగ్యములిచ్చి ఇట్టి కావ్యాలెన్నో వ్రాయించాలని కోరుతున్నాను అని ముగించారు.

వారి తర్వాత అధ్యక్షులు కవిగారిని ఆహ్వానించారు. కవిగారులేచి తనకావ్యము నుండి కొన్ని మధుర పట్టములను చదివి వినిపించినారు. తన కావ్యాన్ని శ్రీయుత మార్కండేయులగారికిఅంకితముఇచ్చుచున్నానని చెప్పి, వారికి బొట్టుపెట్టి అత్తరు పన్నీరులు. పూలుపండ్లు, దోవతులు ఉత్తరీయములు ఇచ్చి తన కన్యను. అనగా కావ్యమును వారి హస్తములందుంచి, వారిని గట్టిగా కౌగలించుకొన్నారు.

మార్కండేయులగారు కూడ తాము ఆ కావ్యాన్ని శ్రీయుత రసమూర్తిగారి నుండి అంకితము పొందుచున్నందుకు ఎంతో అదృష్టవంతుడనని చెప్పి, తన మామగారికి అనగా కవిగారికి తిరిగి చందన తాంబూలములను, సువాసన ద్రవ్యములను, ఫలములను, దోవతులు ఉత్తరీయములను ఇచ్చి సత్కరించినారు.

పిమ్మట కవిగారినిగూర్చి, వారి రచనలనుగూర్చి, వారి కావ్యమునుగూర్చి, వారి కావ్యమును అంకితము పొందిన మార్కండేయులనుగూర్చి శ్రీ లంబోదర స్వామిగారు, శ్రీ మహీశ్వరప్రసాద్ ఎం. ఏ. గారు ప్రసంగించినారు

పిమ్మట కవిగారి తాలూకు బావమరిదో, మేనల్లుడో కార్యక్రమమును నిర్వహించిన అధ్యక్షుని దగ్గరనుండి ఉపన్యాసకులకు ఉపన్యాసములు విన్నవారికి వరుసగా కృతజ్ఞతలు చెప్పినాడు...తర్వాత...జనగణమన రికార్డు పెట్టినారు.

సభ ముగిసింది. అందరు వెళ్ళిపోయినారు. కాని నాలోని దుఃఖము ఆగుటలేదు. పైకి ఏడ్చే ధైర్యములేదు. ఏడ్వలేక ఉండలేకపోయినాను...నా కన్నీళ్లు ఎవరుచూడకుండా నేనే తుడుచుకున్నాను. ఆ రోజు మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించేస్తు... రైలులో బెర్త్‌పైన పడుకొని మధ్య మధ్యన సరిచూచుకొని బెర్త్‌పైనపెట్టి ... రైలుదిగే హడావుడిలో మర్చిపోయిన నా "భారత విజయమే ఈ భారత భాగ్యచంద్రోదయ మని ఎవరితో చెప్పను.

ఏమని ఏడ్వను......

మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం

హైదరాబాద్ మరియు ఎన్నికల అధికారి

నెం: ఎ డి ఎమ్ (హెచ్) బి / 2 / 72 తేదీ: 2-3-72

ప్రకటన

హైదరాబాద్ ఎగ్రికల్చరల్ మార్కెట్ కమిటీకి ఒక వ్యాపార ప్రతినిధి ఎన్నికకు (11-2-72 తేదీన సియాసత్‌లోను, 12-2-72 తేదీన క్రానికల్‌లోను, 13-2-72 తేదీన ఆంధ్రభూమిలోను) ప్రచురించిన యీకార్యాలయం 10-2-72తేదీ ప్రకటన ననుసరించి దిగువ తెల్పిన కార్యక్రమం ప్రకారం ఎన్నిక నిర్వహించబడును:

1. వోటర్ల తుది జాబితా తేదీ ఇంతకుముందు ప్రచురించినది	28-2-72
2. నిబంధన 9 (1)లో ప్రచురించిన ప్రకటన తేది	2-3-72
3. నామినేషన్ తీసుకొనే తేది	13-3-72
4. స్క్రూటినీ తేది	14-3-72
5. విరమించుకొనుటకు తేది	17-3-72
6 చెల్లుబడి అయ్యే నామినేషన్ల ప్రచురణ తేది	20-3-72
7. పోలింగ్ తేది	29-3-72
8. లెక్కించి, ఫలితాల తీర్మానించే తేది	30-3-72

ఏవైన ఇతర వివరాలు దిగువ తెల్పిన వారినుండి ఆఫీసు పని రోజుల్లో పని గంటలలోను లేదా సెక్రెటరీ, మార్కెట్ కమిటీ, హైదరాబాద్ (కొత్త ఉస్మాన్ గంజ్ ఆఫీసు) నుండి పొందవచ్చును

పైన పేర్కొన్న కార్యక్రమానికి సంబంధించిన ప్రకటన హైదరాబాద్ కొత్త ఉస్మాన్ గంజ్, మార్కెట్ కమిటీ కార్యాలయం నోటీసుబోర్డుపైన మరియు వాటి సబ్ ఆఫీసులు, సికిందరాబాద్, జాంబాగ్ మీరాలం మండి, సబ్జీమండి, దాంద్రాయణ గుట్టలలోను ప్రచురించబడినది

ఎన్నిక అధికారి

అజీర్ణముతో బాధపడుతున్నారా?
ఈ సులభమైన ఉపాయముతో స్వస్థత పొందండి
మీకు చికాకు కలిగించే అజీర్తిక్యత, కడుపునొప్పి. వికారము లేక వరిజాముకుం వంటి చిహ్నములు కనిపించగానే మెక్లీన్ బ్రాండ్ ఇన్‌డైజేషన్ పౌడరును వేసుకోండి. అది "మెక్లీన్స్ కార్బొనేట్స్". మరియు "అల్యూమినియం హైడ్రాక్సైడ్" లతో తయారైన మిశ్రమము. ఈ విశేషమైన పౌడరు మీకు వెంటనే శాశ్వతమైన స్వస్థత చేకూరుస్తుంది. మెక్లీన్ బ్రాండ్ ఇన్‌డైజేషన్ పౌడరు అజీర్తిక్యతను తగ్గించటమే కాకుండా ఎక్కువ అమ్లమును కంగరిపేయును.

మెక్లీన్ బ్రాండ్
ఇన్‌డైజేషన్ పౌడరు
శుద్ధమైనదని నిశ్చయము చేసుకొనుటకు యీ సంతకము ఉన్నదా అని చూడండి.
Alex. C. Maclean
9400 R

విజేతల పేర్ల ప్రకటన!
హార్లిక్స్ హేపీ హోమ్ పోటీ
1001 బహుమానములు మొత్తము రు. 1 లక్ష
1వ బహుమానము-ఒకయిల్లు!
రు. 25,000 వరకు ఖరీదు చేసేది లేక రొక్కము
జీ. లక్ష్మి
C/o పెయ్యప్ప మోటార్ స్టోర్స్, 259 అవనాశి రోడ్, కోయంబత్తూరు-18

3. రెండవ బహుమానములు:
గోద్రెజ్ 255-లీటర్ల రెఫ్రిజెరేటర్ ధర ఒక్కింటికి రు. 3,300.
1. బొడ్డు సుబ్బారావు, హైదరాబాదు-33
2. వి. భాగ్యలక్ష్మి, ఇడైపాడి పోస్ట్, సేలం
3. వివేక్ నైనాన్ జాకబ్, ముల్లామల్ పోస్ట్, కేరళ స్టేట్

5. మూడవ బహుమానములు:
గోద్రెజ్ స్టోర్‌వెల్ స్టీల్ కప్‌బోర్డ్ ధర ఒక్కింటికి రు. 800.
1. షాలిని రంగస్వామి, మైసూర్
2. మంగిపూడి సరోజిని, అన్నవరం (ఎన్.పి.ఒ.), ఆంధ్ర ప్రదేశ్
3. ఎస్. వీరబాహు, పుత్తూర్, ట్రిచీ-17
4. ఎస్. త్రెస ఫ్లోర, ట్రిచీ-1
5. కె. భానుమతి, పాల్‌ఘాట్-1, కేరళ స్టేట్

10. నాల్గవ బహుమానములు:
మెరిట్ కాలి కుట్టు మెషిన్ ఎన్‌వి టేబుల్ మీద అమర్చబడినది. ధర ఒక్కింటికి రు. 350
1. అముదొన్స్, ట్రిప్లికేన్, మద్రాసు-5
2. ఇ. వి. రాధాకృష్ణ, కాకినాడ 3 ఆంధ్ర ప్రదేశ్
3. శాంతలక్ష్మి, శ్రీరాముపురం, బెంగుళూరు-21
4. ఇ. వి. గోపాలకృష్ణ, హైదరాబాదు-4
5. వి. జానకి బాయ్, వి. కొత్తకోట పోస్ట్, ఆంధ్ర ప్రదేశ్
6. వి. జి. గీత, మద్రాస్-38
7. డి. మారిముత్తు, ఇడప్పాడి, సేలం జిల్లా
8. కుమారి ఎస్. నిర్మలాదేవి, 7/4 అరుండేల్ పేట, గుంటూరు
9. జి. కామేశ్వరి, గుండల, విజయవాడ-5
10. డా॥ ఎస్. సీతమ్మ, విశ్వేశ్వరపురం, బెంగుళూరు-4

5 వ. మరియు 6 వ. మెరిట్ బహుమానములను గెలుచుకొన్న ప్రతి ఒక్కరికి ఫలితము పోస్ట్‌ద్వారా తెలియపరచబడుతుంది.
ఈ పోటీలో పాల్గొని, ఎంతో జయప్రదము గావించిన పోటీదారులకు యీ అవకాశము పురస్కరించు కొని హార్లిక్స్ తయారీదారులు కృతజ్ఞతలు తెలుపు కొంటున్నారు.


'హార్లిక్స్'-మంచి పుష్టికరమైనది
'హార్లిక్స్' అనే పేరు రెజిస్టరుచేయబడిన ట్రేడ్ మార్కు.
HL-3423

పురుష చిత్రం

(3వ పేజీ తరువాయి)

అక్కడా అందాళ్లు మగవాళ్ళ పెట్టెలో ప్రయాణం చెయ్యకూడదని లేదా" గుణవతి ఆశ్చర్యంగా అతనికేసి చూసింది

"మరెతే ఆంధ్రస్త్రీలు మగపురుషుల పెట్టె మీద దాడి చెయ్యవచ్చునని ఉందా?" తెల్లద్దాల యువకుడు హేళనగా ప్రశ్నించి మటూ నిలుచున్నవాని ముఖాల వైపు నిగర్వంగా చూశాడు.

"-వల్ రైట్! బలే ప్రశ్న వేశావు బదర్!" అన్నాడు ఫుట్‌బోర్డుమీద నిలబడి ఆ అమ్మాయి వెళ్ళుమానూగులుటలు వేసూన్న మరో విరుడు

"మిస్టర్ తెల్లద్దాల భాయీ! నీ ప్రశ్న చిన్న పిల్లవాడు వెయ్యదగింది 'ఆడవాళ్ళు మగవారి కంపార్ట్‌మెంట్‌లో ఎక్కాలి' అనే నిబంధన ఉండనవసరం లేదు. ఒక నంప్రదాయం చిరకాలంగా ప్రజల్లో అమలులో ఉన్నప్పుడు అది చట్టరీత్యా నిషేధించబడకపోతే చాలు. ఆ నంప్రదాయం యథాతథంగా ఉండవచ్చుననే దాని తాత్పర్యం"

"ఓహో! అలా అయితే ఇలాచూడు ఇక్కడ నోటీసుబోర్డులో "బండిలో ఉమ్మి వెయ్యరాదు" అని ఉంది. నరి "బండిలో పొయ్యరాదు" అని లేదే. నువ్వు అన్నట్లు బండిలో నిషేధించబడలేదు కనుక ఆపని చెయ్యొచ్చుగా మిత్రమా!"

"హియర్! హియర్! వన్స్‌మోర్ ప్లీజ్!" ఈమూలనుంచి అరుపులు వినవచ్చాయి

"హియర్ మీ మైడియర్ ఫ్రెండ్! ఈ నా మిత్రుడు నా వాదనలో నిగూఢార్థమే గ్రహించుకొని తన వాదాన్ని నమర్థించుకోబోతున్నాడు. అది తప్పు. ఒక ఆచారం ప్రజలో అమల్లో ఉండగా దాన్ని నిషేధించకపోతే ఆ ఆచారం యథావిధిగా కొనసాగవచ్చుననే దాని తాత్పర్యమని ఇంతకుముందే మనవి చేశాను. కనుక ఇంతకుముందు-అంటే 'బండిలో ఉమ్మి వెయ్యరాదు' అనే నిషేధపు తర్వాతి శాసనముందు బండిలో ఈ నామిత్రుడు ఒంటికి పోసుకునే అలవాటు ఉందా? అని అడుగుతున్నాను. నా మిత్రుడే కాదు ఎవ్వరూ-అలా సిగ్గుమాలినపని చెయ్యరు. అంటే అది ప్రజల్లో ఆచారంగా ఎప్పుడూ లేదనే కదా అర్థం? కనుక మరి పొంత్రి దాయకంగా రూపులే. దానికి నిషేధం ఎందుకు? ఉమ్మి వెయ్యటమన్నారా? ఆ రోగం చాలామందిలో ఉంది. అది చెడ్డది. అందుకే అది నిషేధించబడటం అవసరమైంది. అంతేకాని 'ఉమ్మి వెయ్యకూడదు' అంటే ఒంటికి పొయ్యవచ్చుననే తాత్పర్యం ఎలా వస్తుందో నాకు గోచరం కావటంలేదు. చిన్న తర్కం చెయ్యవద్దు. చెప్పనేరని చెయ్యవచ్చునని ఎవరైనా అర్థం చేసికే వాడిని విశ్వసనీయత లేక వచనమటు ద 'అమ్మా! భిక్షం వెయ్యి' అని బిచ్చగాడు అడిగితే ఈ యింటి యజమాని ఇండిపని 'ఒకరు వచ్చి భిక్షం వెయ్యమన్నాడిని' రేపు పిల్లాన్ని పెళ్ళాలాటావు. అందుకని భిక్షం వేసేది లేదిపో అన్నాడట. ఇలా ఉంది తెల్లద్దాల వారి మెట్ట వేదాంతం"

పెట్టెలోని ప్రయాణీకులంతా గొల్లుమన్నారు. ఈ వాద వివాదాలతో ఇరికాట గాఉన్నా ప్రయాణీకులకు బాగా కాలక్షేపమైంది. తెల్లద్దాల వాడికి అర్థాంతం మయింది. తుడుచుకుని నెపంతో మౌనముద్ర వహించాడు

"నెక్స్ట్" అనీయండి తల్లద్దాలా మిస్టర్! మీవంతు తీసుకోండి" ఎం కె టెల్ చేశాడు ఫుట్‌బోర్డుమీది యువకుడు

"ఇంకేముంది! పోనాదా! పోయెనయ్యా ఇపుడెనునుకానీ" అని ఒకడు. "ఏదీ గతి నాకూ ర గారం గా! అని ఇంకొకడు. "చదివే సోదరత్ నరుణు" అని శ్రీరాగంలో మరొకడు అందుకొని రాగాలు తియ్యటంతో కంపార్ట్‌మెంటంతా ఒకటే గోల! కొందరు పొట్టచెక్కలయ్యేలా నవ్వుతున్నారు

బెర్తుమీద యువతి ఒళ్ళు తాళ్లుచేసుకొని ప్రత్యర్థివాదాన్ని వెతుకుతున్న యువకుణ్ని పరిశీలించటంలో మునిగిపోయింది ఒకసారి యాదాలాపంగా అతడు తనదృష్టిని ముందున్న యువతి ముఖం మీదికి ప్రసరింపజేశాడు. అమె శరీరం జలదరించింది

అతిన్నెయెదలో ఆయువకుణ్ణిగూర్చి ఏలాంటి మధురభావాలు పొంగి ఉప్పొంగి పరవళ్లు తీశాయో వర్ణించటం కష్టం.

మహనీయమైన గాయని మహాలియా జాక్సన్

మహాలియా జాక్సన్ మరణంతో ఇంత కాలం సంగీత ప్రపంచాన్ని ఓలలాడించిన ఒక మహాగాంధర్వ కంఠం మూగబోయింది

ఆమె ఒక మహాగాయని. తన కాలంలోని గొప్ప గాయనీమణులలో ఒకరు అయి దేశ్య చివ్వరి వయస్సు నుంచి పాడటం ప్రారంభించి అటుపుటినేలదేశంలోను ఇటు చిటిన దేశాలలోను అరుగులేని "గాస్పెల్ గాయనీరాణి" అని పించుకొన్నది

జీవితాంతం ఒక మహాలక్ష్యం అమెను నడిపించింది గానానికి ఆత్మార్పణ గావించుకొని తన వళలను సేవించడంలో హృదయాంకోర్పణ చేసుకోవాలనే తపన అమెను ముందుకు తీసుకువెళ్లింది "ఎవరో ఒకరికి నేను ఏదోకొంత చేస్తున్నప్పుడు నాకు హాయిగా ఉంటుంది" అని ఆమె చెబుతుండేది

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవలనే మిస్ జాక్సన్ మరణవార్త విన్నప్పుడు అమె నిజంగా చలించిపోయినట్లు కనబడింది.

గత సంవత్సరం న్యూఢిల్లీలో తమ కలయిక స్మరణకు తమ్ముళని అసా ఇట్లు అన్నది "మహాలియా జాక్సన్ నమ్మోహన శక్తిగల గాయని. నంగీతానికి అంకితమైన వనిత. అమె గొంతు పలువురకు ఆనందాన్ని ఇచ్చింది. హాయిని కూర్చింది. ఆమెను తెలుసుకొన్న వారిని ఎంతో ఎక్కువ ఆకట్టుకొన్నది అమె వ్యక్తిత్వంలోని ఉజ్జ్వలమైన అర్ద్రత"

మిస్ జాక్సన్ తన ఇండియా పర్యటన "నిజంగా చిరస్మరణీయమైన"దని భావించింది. ఇండియా సందర్శించినందుకు తనకు ఎంతో ఆనందం కలిగిందని ఆమె చెప్పింది. "ఆధ్యాత్మిక సంప్రదాయం యుగయుగాల భారతత్వంలో వెలగొందే అద్భుత దేశం, ఇక్కడి ప్రజల ప్రేమాదరణలు నన్ను ముంచెత్తాయి" అని అంటూ "చూడండి ఇటువంటి అద్భుత దేశాన్ని నేను ఇన్ని నంవత్సరాలుగా చూడలేకపోయాను నేనిక్కడకు 20 ఏళ్ళ క్రితం వచ్చి ఉండాల్సింది" అన్నారామె

భారతీయులు కూడా అమె పట్ల విశేషంగా ప్రేమాభిమానాలను గుమ్మరించారు. మిస్ జాక్సన్ వారిలో చెరగని ముద్రవేసింది అమె కచేరీలు వినడానికి జనం గుంపులు గుంపులుగా వచ్చారు, ఆమె గానాన్ని మెచ్చుకున్నారు.

సంగీత విమర్శకులు ఇంతగా మా ఆనంద పరవశులైనారు. "టెమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక "మహనీయమైన మహాలియా" అని పేర్కొన్నది. అమె కచేరీలను గూర్చి "స్టేట్స్‌మన్" పత్రిక "ఆత్మానందకరమైన స్వరవేశం" అని, ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రిక "నిజంగా గాఢ మనోల్లాస కరమైన సాయంత్రం" అని వ్రాశాయి. మిస్ జాక్సన్ "అత్యంత భావ ప్రేరితమైన తన సంగీతంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది" అని హిందూ పత్రిక వ్రాసింది

మిస్ జాక్సన్ ఇండియా పర్యటనలో ప్రధానమైంది ఢిల్లీలో అమె జరిపిన కచేరికి పరాని శ్రీమతి ఇందిరాగాంధీ వంటి ప్రముఖులు అనేకులు హాజరైనారు. హాలు కిటకిటలాడిపోయింది. శ్రీమతి గాంధీ కచేరీ కొనసాగినంతవరకు ఉండిపోయారు. శ్రోతలు కరతాళ ధ్వనులతో మిస్ జాక్సన్‌ను మళ్ళీ పాడమని అభ్యర్థిస్తుండగా, కారుదాకా వెళ్ళిన అమె మళ్ళీ తిరిగి వచ్చింది

మిస్‌జాక్సన్ శ్రోతలతో ఇట్లా అన్నది "42 సంవత్సరాలుగా భక్తిగీతాలు పాడుతున్నాను ముందుముందు ఇది 50 సంవత్సరాలు కావచ్చు. 62 కావచ్చు. అయితే నేడు మీ ప్రధానమంత్రివంటి గొప్పవారు నాగానం వినడానికి వచ్చారంటే, భగవంతుని కృపవలనే అనుకొంటాను"

భారతీయుల భజనలు జానపద గీతాలకు మిస్‌జాక్సన్ మెచ్చిపోయింది. కలకత్తాలో పూరదాస్ అనే గాయకుడు పాడిన బంగాలీ బౌల్ జానపద గీతాలు అమెను ప్రత్యేకించి ఆకట్టుకొన్నాయి. "నేను స్వదేశం తిరిగివెళ్ళినప్పుడు అతని పాటలు పాడతాను... పాడలేకతాను. నేను కోరేదల్లా వాటిలో విపరీత మాత్రమే. నేను పాడే దాంట్లో నాకొకసారి నమ్మకం కుదిరాకే గాని నాఆత్మ అందులో లీనమైపోతుంది" అని అన్నారామె

భారతీయ ఆధ్యాత్మిక వారసత్వం తనను విశేషంగా ప్రభావితం చేసిందని ఆమె చెప్పారు. "డాక్టర్ మార్టిన్‌లూథర్ కింగ్, అనేక నియర్లవలె పరిమితులు ఆయన సందేశం మహాత్మాగాంధీలో ఇండియాలో పుట్టిందని మీకు తెలుసిందే" అని అమె అన్నది

మిస్‌జాక్సన్ భక్తిగీతాలు మినహా మరేమీ పాడనంగీకరించేది కాదు. గనుక శాంతిస్వేచ్ఛలకై తపిసిస్తేది గనుక. అమెను తరచు "అమెరికా అంతరంగ గాయని" అని వర్ణిస్తారు. చిన్నవాళ్లనుండి అమె అన్నట్టు "నేను ఏకాకిని" గనుక మిస్ జాక్సన్ పాడుతుండేది. 1911 అక్టోబరు 26న న్యూఆర్లియన్స్‌లో జన్మించింది

అరేళ్ళ కతల్లిలేనిపిల్లఅయింది. ఆరుగురు ఉండలో అమె మూడవది. తండ్రి దేవాలయం లో పురోహితుడు. రాత్రులు మంగలి అది కారాలు ముట్టుగురుపులు చేశారు. జాజ్ బూస్‌వంటి నంగీత రీతులకు న్యూఆర్లియన్స్ పుట్టినిల్లే అయినా అమె ప్రఖ్యాత గాయకులు బెస్సిస్మిత్, మాకాక్స్ మారేయిని పాడిన 'బూస్' నంగీత రికార్డులను వినేది. ఇంటిలో పెద్దవారు భక్తిసంగీతాన్ని తప్ప మిగతా వాటిని నిరసించేవారు. ఈ రీతిగా గాస్పెల్ నంగీతంపట్ల అమె జీవితాంతం వరకు ఉన్న భక్తిభావం ప్రారంభమైంది

ఎనిమిదవ తరగతితో చదివి సంతరువాత అమె బడి మానివేసింది. 16ఏళ్ళ వయస్సులో రోజుకు 10 గంటల చొప్పున వంటమనిషిగా, గుడ్డలు ఉతుకుతూ, బిడ్డలను ఆడిస్తూ ఎడతెరిపిగా పని చేసింది. 16వ ఏట అమె షికాగోలో ఒక హోటల్ పనికత్తెగా చేరింది. అక్కడ ఉండగానే అమె బాప్టిస్ట్ చర్చిలో చేరింది. అంగున మోగిగే అమె గొంతుక పదిమందితో కలిసి బృందగానం చేస్తున్నా తక్కినవారి కంఠాలు మరుగుపడేటట్లు చేసి తేటగా వినవచ్చేది దీనితో అమె "సోలోయిస్టు" అయింది. నీగ్రో ప్రజల మన్ననలనుబడయసాగింది అమె మొదటి రికార్డు 1934లో వెలువడింది. దానిమీద వచ్చిన డబ్బుతో సౌందర్య పోషక వస్తువుల షాపు, పూలషాపు పెట్టింది

మరో ప్రముఖ నీగ్రో గాస్పెల్ గాయకుడైన జేమ్స్ క్లీవ్‌లాండ్, తాను వార్తాపత్రికలు అమ్మే పిల్లవాడుగా ఉన్నప్పటి పన్ని వేళలు స్మరిస్తూ అమె ఇంటిలో పత్రిక వడవేస్తూ అమె పాటలు వినేందుకే అమె వెంటబడేవాడినని చెప్పేవారు "తలదువ్వుకొంటూ అమె కూనిరాగాలు తీసుండేది, నేను అక్కడే నిలబడి వినేవాణ్ని" అని అన్నారాయన. ఆ తర్వాత ఆయన మహాలియా జాక్సన్ బృందగాయకుల్లో ఒకరైనారు

అమె కీర్తి వ్యాప్తమైనకొద్దీ నీగ్రో చర్చి వర్గాలవారి నుండేగాక ఇతరుల్లో కూడా అమె అనుచరవర్గం పెరుగుతూ వచ్చింది. అమె మొదటి పాటకచేరీ న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ అకాడమీలో జరిగింది. ఆ తర్వాత 1950లో కార్నెగీ హాలులో పాడింది. కొద్దికాలంపాటు "ఇమిటేషన్ ఆఫ్ లైఫ్", "సెయింట్‌లూయీ బ్లూస్" సినిమాలలో కూడా పని చేసింది కానీ సొంతంగా కచేరీలు జరిపి, రికార్డులివ్వడమే అమె అభిమానించింది. "సైలెంట్ నైట్ (నిశ్శబ్ద రాత్రి)" అనే అమె రికార్డు డెన్మార్క్‌లో చాలకాలంపాటు అత్యధికంగా అమ్ముడైనవాటిలో ఒకటిగాఉన్నది

1961లో వాషింగ్టన్ అధికారులు హాలు ఎకాన్‌స్టిట్యూషన్ హాలులో జరిగిన కచేరీ మరుపునకు రానిది ఇదే హాలులో రెండు దశాబ్దాల క్రితం మరో నీగ్రో గాయని మేరియన్ యాండర్సన్‌కి అనుమతి నిరాకరింపబడింది

అపాన రాజుతోనమ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆహ్వానంమీద ఆమె గానం చేసింది. అత్యాంత ప్రెసిడెంటు కెనెడీ పదవీ స్వీకారోత్సవంలో ఆమె పాడింది తర్వాత జరిగిన పౌరహక్కుల ప్రదర్శనలో వాషింగ్టన్‌లో లింకన్ మెమోరియల్ దగ్గర 2,00,000 మందితో కలిసి నమైక్య ఉద్యమానికి అనుకూలంగా అమె గొంతెత్తి పాడింది

గాస్పెల్ గానం బానిసత్వంలో మగ్గిన ఆఫ్రో-అమెరికన్ల ఆవిర్భవించిం దని మిస్ జాక్సన్ స్వయంగా ఒకసారి మనమధ్య వారికి అందుబాటు ఇతర విధాల సంగీతం వెలువడలేవు. ఆఫ్రికా ఆలాపం నర్మవాయిద్యం నుస్కృత ప్రభువులు ఉపయోగించేవారు. అయితే వారి సంగీతం నేరుగా గుండెలనుండి దూసుకు వచ్చింది. తరతరాలుగా గానం చేసే నీగ్రోలు తమ కష్టాలనుండి గట్టెక్కించే దుకు ఒక ఆశా సందేశాన్ని వినిపించింది. దీనినుండే అమెరికా నీగ్రో ప్రజల ముసల మతరహిత సంగీతమైన "జాజ్" పుట్టింది

అమె జానపదపాటలు "స్వేచ్ఛాగీతాలు" పాడినా అమెను జాజ్ లేదా బ్లూస్ గాయని చేసేందుకు లూయీ ఆర్మ్‌స్ట్రాంగ్ వంటి ప్రఖ్యాత జాజ్ గాయకులు పడిన పాట్లన్నీ వృథాపోయింది. బ్లూస్ నిరాశాగీతాలు భక్తిపాటలు అనికూ. భక్తిగీతం పాడితే మనదుఃఖాలనే వాటికి ఓకొత్త పరిచయమేదో లభించినట్లు అనిపిస్తుంది. అయితే బ్లూస్ వింటుంటే మనలను స్వాంతన పరిచేది అందులో ఉండదు" అని అన్నారామె

సంగీత ఉపకార వేతనాలకు డబ్బు పోగుచేసేందుకు, ఇతర అనేక వాటి నంబంధించిన నిధి వసూళ్ళకు అమె చక్కగా తన కాలాన్ని వెచ్చించింది

మహాలియా జాక్సన్ మనమధ్య లేదు. చీకాకులతో సతమతమవుతున్న ప్రపంచానికి అమె సందేశానికి ఇంకా విశ్వజనీనమైన శక్తి ఉన్నది. అమెను ఎరిగినందువల్ల ప్రపంచం కాసయినా మెరుగైంది

సుగంధి

(3వ పేజీ తరువాయి)

దాన్ని. తన్మయత్వాన్ని కలిగిస్తోంది

"ఎంతఅందంగా వున్నావు" అన్నాడు అతను తన కళ్ళలోకిచూస్తూ.

"నిజంగానా?" అంది తను.

"ఔను నాకంటే- యీ ప్రపంచంలో వున్న మానవులందరికంటే అందంగా ఉన్నావు" అన్నాడతను

తను గర్వంగా నవ్వింది

"అబ్బ! అలా నవ్వాకు నీ అందాన్ని భరించలేకపోతున్నాను" అతడు తనని మరింత దగ్గరకు తీసుకున్నాడు "నామధుర దేవతా! ఈ దానుడి కోరిక తీరుస్తావా?"

"ఏమిటా కోరిక?"

"నువ్వు... నువ్వునాలో లీనమైపోవాలి నువ్వు నా అర్ధాంగివి కావాలి నేను నిన్ను గాఢంగా ప్రేమిస్తున్నాను"

అతనంటున్న ప్రతి మాట అమృతవృష్టిలా ఉంది తనకు కనురెప్పలల్లార్చుతూ "నిజంగానా?" అంది

"నిజం! ఈ ముదుసాక్షిగా..." అంటూ తనమెత్తని పెదవులను గాఢంగా చుంబించేడు.

ఆ మాధుర్యానికి, అతనిలోని ప్రేమ తీవ్రతకి తట్టుకోలేకపోయింది తను. పెదవుల్ద్వారా అతనందించిన ఆ మధువు ఆలూరు మైకం తన శరీరంలోని నరనరాలోకి ప్రాకిపోయి అతని నిశ్చేష్టురాలిని చేసింది.

అలా మతుగా నిలబడిపోయిన తను కొద్దిక్షణాలు గడచేక కళ్ళుతెరిచి చూసేసరికి అందమైన ఆయువకుడి బదులు తను ఒక భయంకరమైన రాక్షసుడి చేతులలో యిమిడి ఉంది. నిప్పులు గక్కే కళ్ళు విశాలమైన నోరు, గుబురుగా పెరిగిన పెద్దనోరు గెడ్డం, గాలికి ఎగురుతున్న తల వెంట్రుకలు-అన్నిటికన్న ఎక్కువగా ఆ ముఖంలో స్పష్టంగా కనపడుతున్న క్రౌర్యరేఖలు. అన్నిటినీచూసి కెవ్వున కేకవేసింది తను

"తరళా! లేలే! ఏమిటలా కేకవేసేవు!" అంటూ తట్టిలేపాడు మోహన్.

గుడ్డిగా వెలుగుతున్న కిరసనాయిలు దీపం వెలుగులో మోహన్ ముఖాన్ని గుర్తుపట్టిన తరళ "అన్నయ్యా" అంటూ చేతులు రెండూ చాచి అతని మెడమీదవేసింది

"పిచ్చితల్లీ! ఏమయిందమ్మా! పీడకల వచ్చిందేమిటి! లే! లేచి కాసిని మంచినీళ్ళు తాగిపడుకో" అన్నాడు మోహన్.

ఆరాత్రి మళ్ళీ చాలాసేపటి వరకు తరళకు నిద్రపట్టలేదు. ఆకలనే మరలమరలా తలచుకుంటూ గడిపింది.

(ఇంకా ఉంది)

జిల్లా పరిషత్, హైదరాబాద్

టెండర్ ప్రకటన

నెం: ఇ 3/394/72. తేదీ: 1-3-72

హైదరాబాద్‌జిల్లా, జిల్లా పరిషత్ హైస్కూళ్ళకు లైబ్రరీపుస్తకాల సరఫరాకు దిగువ సంతకంచేసినవారి పేర కవరులో సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఉత్తర్వు సుమారు విలువ రు: 8,000/- [ఎనిమిది వేల రూపాయలు].

టెండర్లు హైదరాబాద్ జిల్లాపరిషత్ కార్యదర్శికి 15-3-72 మధ్యాహ్నం 3-00 గంటలలోపు అందజేయవలెను. నదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు జిల్లాపరిషత్ చైర్మన్‌సమక్షంలో కార్యదర్శిచే తెరువబడును. నియమనిబంధనల వివరాలుగల అనుబంధం మరియు పుస్తకాల జాబితాతో టెండర్ ఫారం జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వయంగా రు: 2/-చెల్లించి, 6-3-72 నుండి 14-3-72 వరకు పని వేళల్లో పొందవచ్చును. పోస్టు ద్వారా టెండరుఫారాలుపంపుటకురిక్వెస్టులు మరియు యీ అవసరానికి మనియార్డరు ఫారాలు అనుమతించరు.

(సం) (ఎమ్. ఎన్. భార్గవ)

కార్యదర్శి, జిల్లాపరిషత్, హైదరాబాద్

లంసా
చాకొలెట్ టీ
లాసా
స్పెషల్ టీ
ఒకసారి ప్రయత్నించి
రుచి చూడండి
మళ్ళీ వదలి పెట్టరు.





నీలగిరి టీ ఎంపోరియం

ప్రపంచంలోని రోడ్లపైన
ఈ రోజు
ఎట్లాస్
సైకిళ్ళు

5000000

ఎట్లాస్ ఇండియాలో శ్రేష్ఠమైన సైకిళ్ళ ఉత్పత్తిఅమ్మకందార్లే గాక
60,00,000 సైకిళ్ళ ఉత్పత్తికి ప్రథమ స్థానం కూడా పొందారు.
ఎట్లాస్ సైకిళ్ళు 30 దేశాలకు పైగా ఎగుమతి అగుచున్నవి.
ఎట్లాస్ ఇండియాలో అధికంగా అమ్మకం జరుగుచున్న సైకిల్

నవజీవన
నవ్యోత్సాహాన్ని
పొందుటకు



డాక్టర్
ఎమ్.ఐ.చౌదరి
(గవర్నమెంట్
రిజిష్టర్డ్)తో
సంప్రదించండి.

సంప్రదింపు సమయాలు: ఉ. 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు

రాయల్ డిస్పెన్సరీ
నవరంగ్‌టాకీస్ ఎదుట జాంబాగ్‌రోడ్ హైదరాబాద్.

అవును-
శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
తలనొప్పి, ఫ్లూ, పంటినొప్పి,
ఒళ్లునొప్పులని
వెంటనే పోగొడ్తాయి
శాలోఫెన్‌లోని ఔషధాలు డాక్టర్లు సిఫార్సు చేసేవే!
శాలోఫెన్ ఉన్నచోట బాధ ఉండదు.

ఐది అమృతాంజన్ లిమిటెడ్‌వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి

FDSAS1664TE

35సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
శ్రీ అండ్ క్రో ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదురుగ,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

తామర, ఎక్జిమా వంటి
పొక్కులు, ఎతలెట్స్
ఫుట్, మొటిమలా?
నేడే
నిక్సోడర్మ్ వాడండి.



2 సైజులలో దొరుకును

REV.1

కొత్త
మైమరపించే
లవెండర్



మురిపించే
సుగంధ
మాధుర్యాలు

లక్మే
లవెండర్
బ్యూటీ టాల్క్‌తో

పరవశింపచేసే వాసనా లహరులు, లవెండర్‌తోనే అది కల్పిస్తుంది ఆధునిక పరిమళాలు. లక్మే లవెండర్ బ్యూటీ టాల్క్-సుతి మెత్తనిది, అతి చక్కనిది, అత్యంత తాజాదనం కల్గించేది. ప్రతిరోజూ లక్మే లవెండర్ టాల్క్ లోగాలలో తేలిపోండి. అది ఒక నూతనానుభవం... నేటికి...ఎప్పటికీ...

లక్మే టాల్క్, 5 ఉత్తేజకర సువాసనలలో దొరుకుతుంది. లవెండర్, వెటివర్, విర్వాణ్, సాండల్ మరియు ఫ్లోరల్ మిస్ట్

ASP/L-82

ఇంకో బిడ్డ కావాలనుకొనే ముందు
ఆలోచించండి

ఇప్పుడున్న బిడ్డ
సంరక్షణ గురించి
శ్రద్ధ వహించరూ?

జీవితంలో అడుగుపెడుతున్న బాబుకు అన్ని సదుపాయాలు కలుగజేయండి. బాబుకు మీరు యివ్వదలచుకునేవన్నీ అందేలా చూడండి. కాని, యింతలోకే మరో బిడ్డ కలిగితే అవన్నీ సాధ్యం కాకపోవచ్చు. అలా జరక్కుండా చూడలేరా?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు సరిగ్గా అదే చేస్తున్నారు. అన్ని విధాలా నంసిద్ధులయేవరకు, మరో బిడ్డ కలుగకుండా వాయిదా వేసుకొంటున్నారు. మీరు కూడా నిరోధ్ సహాయంతో వారివలె చేసుకోవచ్చు. పురుషులు వుపయోగించే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సంతాన నిరోధక రబ్బరు తొడుగు యిది. కుటుంబ నియంత్రణలో నిరోధ్ ఎంతో సురక్షితమైన, సుళువయిన సాధనం—తరతరాలుగా విశ్వాసపాత్రమైనది. అందువల్ల, మీరుకూడా నిరోధ్‌ను వుపయోగించకూడదూ?

అన్నిచోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమౌతున్నాయి. ప్రభుత్వ సహాయంద్వారా దీని ధర తక్కువగా వుంచబడింది.



ఇంకో బిడ్డ కావాలనుకొనేవరకూ,
నిరోధ్ వాడండి.
లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన,
సుళువైన సంతాన నిరోధక తొడుగు.
చిల్లర కొట్లు, కిరాణ దుకాణాలు, మందుల షాపులు, కిళ్లీ కొట్లు-
ఈ అన్నిచోట్ల నిరోధ్ లభ్యమవుతుంది.

davp 71/460

నేడే చూడండి

కవిచిత్రఫిలిమ్స్ సమర్పించు

మొనగాడొస్తున్నాడు జాగ్రత్త

(ఈస్ట్‌మన్‌కలర్)

కృష్ణ, జ్యోతిలక్ష్మి, రాజసులోచన

రోజూ 3 ఆటలు: 2-30, 6-00 9-30

సాగర్ - హైదరాబాద్

15 వ సంయుక్త వారం

భార్యాబిడ్డలు

సత్య విజయలక్ష్మి

అల్వాల్ అమీర్ పేట

రోజూ 3 ఆటలు: 2-30 6-00 9-30

వెంకటేశ్వర - సంగారెడ్డి

నేడే చూడండి

Ramakrishna 70 mm Air Conditioned

"ఫరోహా"

ఈస్ట్‌మన్‌కలర్ థియేటర్‌స్కోప్



రోజూ 3 ఆటలు: 3-30, 6-30 9-30

నేడుమ. 12-30 కు ప్రత్యేక ఆట

రేపే అడ్వాన్సుబుకింగ్ ప్రారంభం

ఉ: 11-00 నుండి 1-00 గంట

సా: 4-00 నుండి 6-00 గంటలు

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

10-3-72 శుక్రవారం విడుదల

Ramakrishna 70 mm

ప్రపంచమంతటా వినూత్న ఉత్సాహాన్ని సృష్టించిన చిత్రం

పాటన్



ప్రత్యేకాకర్షణ:

"యు. ఎన్. ఐ. ఎస్"

పెయిర్ పెర్ఫ్యూమేటర్స్

14 నిమిషాల కలర్ డాక్యుమెంటరీ

Prabhat

నేడు 11-30కు ఆట

భాగ్యరేఖ

తా॥ ఎన్ టి రామారావు జమున

రేపటి నుండి: భలే కోడలు

సుదర్శన్

ఏయిర్ కూల్డ్ - హైదరాబాద్

నేడే చూడండి

ఉదయం 11-30 గం

"అవేకళ్ళు"

(ఈస్ట్‌మన్‌కలర్)

తా॥ కృష్ణ, పద్మనాభం, గీతాంజలి, కాంచన నాగభూషణం, రాజనాల

స్త్రీలకు ప్రత్యేక తరగతి 60 పై

రేపటి నుండి దేవత

3వ సంయుక్తవారం

రాజశ్రీ ప్రొడక్షన్స్ (ప్రై) లిమిటెడ్

ఉపహార్

(ఈస్ట్‌మన్ కలర్)

రామకృష్ణ 35 ఎమ్.ఎమ్. హైదరాబాద్

రోజూ 3-30 6-30 9-30

ఉన్నత తరగతులకు

అడ్వాన్సు బుకింగ్

ఉ॥ 10-00 నుండి 1-00 గం॥

Sangeet AIR CONDITIONED 70 mm

తెలుగులో ప్రథమంగా ఉదయం ఆటలు ప్రదర్శిస్తున్నారు

మార్చి 6, 7, 8, 9 తేదీలు

రోజూ ఉ: 11-15 గంటలు

భట్టివిక్రమార్క

ఎన్ టి రామారావు, ఎస్.వి రంగారావు, రేలంగి, కాంతారావు, నాగభూషణం, మిక్కిలినేని, అంజలి.

రేట్లు: రు: 2-00, 1-50, 1-00, 0-50.

నేడే చూడండి

వీనస్ పిక్చర్స్

రఖ్‌వాలా



దర్శకత్వం: ఏ సుబ్బారావు

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

ధర్మేంద్ర లీనా చందావర్కార్

నేడు 4 ఆటలు;

నోబుల్ ఎస్టేట్

సులేవట నయాపూల్

మ: 12-00, 3-15, 6-30, 9-30

సుభాష్ - ముషీరాబాద్

3-00, 6-15, 9-30

8వ సంయుక్త వారం



సుదర్శన్ స్వామి

ఫిరోజాబాద్ సనత్‌నగర్

రోజూ 3 ఆటలు: 2-30 6-00 9-30

అభిషేకం — శ్రీ విద్యా పిక్చర్స్ కలిత

పిల్లావిడుగా?

పి. ఎన్. ఆర్. పిక్చర్స్‌వారి "పిల్లావిడుగా" పేరునుబట్టి తెలుస్తున్నట్టు ఆడపిల్ల చుట్టూరా అల్లిన స్టంటుకథ. ఇందులో జ్యోతిలక్ష్మి కథానాయిక అందుచేత అంగాంగ వైభవ ప్రదర్శన అమితంగా ఉంటుందని ఆశించవచ్చు. దానికితోడు నాట్యతార విజయశ్రీ, బొంబాయి నాట్యగత్తెలు హెలన్, టి.జయశ్రీ కూడవున్నారు. వీరంతా కూడా నామమాత్రపు దుస్తులు ధరించి తమ అవయవ సౌష్ఠవాన్ని శక్తివంచనలేకుండా పంచారు. ఈ పంపిణీకి అనుపానంగా ఎల్లారీశ్వరి గానంచేసింది. చిత్రంలో పాటలు వ్రాసిన కవులు అనేకంగా ఉన్నా గాయని ఒక్కతే. పాటల సాహిత్యం కూడా ఈ వాతావరణానికి అనుగుణంగా ఉన్నది. ఖచ్చితంగా చెప్పాలంటే "కాముడో కాముడో కలలోయ్" అన్న పాటలో, "సిగ్గుతెర తీస్తానోయ్ చిందులాడిస్తానోయ్" అన్న పాటలో ఒక మెట్టు పైకే వెళ్ళింది. సత్యం పాతబాణీలలో కొత్త ఊపు చూపారు.

ఈ చిత్రానికి కె. యస్. ఆర్. దాస్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహించారు. స్టంటుసీనులో ఎవరు ఎవరినికొట్టిందీకూడా కనిపించనంత వేగంగా ఆయన నడుపుకొనిపోయారు. కందస్వామి కూర్పు చేదోడు వాదోడుగా ఉంది. కె.యస్ రెడ్డి నృత్యాలుకూడా అదే ఊపులో రూపొందించారు. దేవరాజ్ ఇందుకు తోడ్పడే విధంగా ఛాయాగ్రహణ దర్శకత్వం వహించారు. రంగులు బాగున్నాయి.

ఇటువంటి చిత్రాలలో కథకోసం, కథా కాలంకోసం ఎవ్వరూ చూడరు. సాధ్యాసాధ్యాలగురించి యోచించరు. భుజం భుజం కలిపి నిల్చున్న ఇద్దరు వ్యక్తులలో ఒకరు పిస్తోలుతో ఎదురుగా నేలపై పడి ఉన్న మరో పిస్తోలును కాలిస్తే ఆ దెబ్బకు ఎదురు తిరిగి ప్రక్కవాడి చేతిలో వచ్చి పడుతుంది. వీటన్నిటినీ ఆడపిల్లల వంపుసొంపులలో దాచగలమని నిర్మాతల ధీమా.

ఈ చిత్రంలో గుర్రాన్ని నడుపుతూపట్టుక వెళ్ళే హీరోగా రామకృష్ణ, దుష్టులు రాజ, భీకు, గంగూలుగా సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, ఆనందమోహన్ పాత్రోచితంగా నటించారు. తన్నులు తిని పరిగెత్తినా, ప్రాణాలు పోతున్నా "ఒరే నేను నాలుగంటే నాలుగే, మూడంటే మూడేరా" అని హుంకరించే గంగూ డైలాగు మళ్ళీ ఊతపదాలకు ప్రాముఖ్యాన్ని కల్పించవచ్చు.

* * *

ఎన్నికల నియమాలు

ఎన్నికల నియమాలు, వోటర్ల విధులను తెల్పుతూ ఎన్నికల కమిషన్‌వారు ఒక డాక్యుమెంటరీ నిర్మించారు. దాని పేరు 'అసలు పాలకుడు' అంటే వోటరు అన్నమాట.

మహిళలకు మనవి

జెనీవివ్ కాయ్‌పెయాన్ 100/సి. సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్‌లో కాంటినెంటల్ కాస్మోటాలజిస్ట్‌చే శిక్షణ పొందిన శ్రీమతి అయిషానూరైచే మార్చి 6 తేదీ నుండి అనుభవంతమైన బ్యూటీట్రీట్‌మెంట్ టెలిఫోన్: 74468: ఉ: 10-00 నుండి సా: 6-00 గంటలు:

ఉచితంగా సంప్రదించవచ్చును.

1972 మార్చి 7 నుండి మే 7 తేదీ వరకు

వినండి

జెమినివారి

రేడియో ప్రోగ్రాం

5-3-72 ఆదివారం

రాత్రి 9-30 గంటలకు

వివిధ భారతిలో

కలెక్టర్ జానకి

ప్రత్యేక కార్యక్రమం

నేడే చూడండి

శశి ప్రొడక్షన్స

'వరలక్ష్మీ వ్రతం'

కాంతారావు కృష్ణకుమారి రాజనాల బాలకృష్ణ మీనాకుమారి

రీగల్ - ఖైరతాబాదు

ఆటలు: 2-30, 6.00 9-30

సుధ - కాలిబండ

నేడే చూడండి

ఉదయం 11.30 గం॥ఆట

రాజు-పేద

ఎన్. టి రామారావు. ఎస్. వి. రంగారావు ఆర్ నాగేశ్వరరావు, లక్ష్మీరాజ్యం, రేలంగి

చిత్రభూమి

'కాలంమారింది'కి ప్రముఖుల సమక్షంలో ముహూర్తం

బొంబాయి ఆంగ్ల పత్రిక "స్టార్ అండ్ స్టైయిల్" మదరాసు విలేకరి అయిన శ్రీవాశిరాజు ప్రకాశం ఒంగోలుకు చెందిన ప్రముఖవ్యాపారి శ్రీబొమ్మిశెట్టి హనుమంతరావు సంయుక్తంగా ఆరంభించిన మధితా ప్రొడక్షన్స్ వారి తొలిచిత్రం "కాలం మారింది" షూటింగ్ యిటీవల వీనస్‌స్టూడియోస్‌లో జరిగింది.

ఫిలిం పరిశ్రమకు చెందిన ప్రముఖులందరూ వచ్చి హృదయపూర్వకమైన శుభాభినందనలు తెలియజేశారు. ముఖ్య అతిథిగా ప్రముఖ నిర్మాత, దర్శకులు శ్రీ బి.యన్. రెడ్డి వచ్చారు. లక్ష్మీ ఫిలింస్ అధినేత బి. శివరామకృష్ణయ్య "క్లాప్" కొట్టారు. ప్రసిద్ధనిర్మాత డి.వి.యస్. రాజు కెమెరా స్విచ్‌ఆన్ చేశారు.

మొదటిషాట్‌ను చంద్రమోహన్, పొట్టి ప్రసాద్‌లపై చిత్రీకరించారు. దర్శకులు విశ్వనాథ్. నాలుగురోజులపాటు జరిగిన మొదటి షెడ్యూలులో చంద్రమోహన్, బ్రహ్మచారి నిలయానికి సంబంధించిన హాస్య సన్నివేశాలను చిత్రీకరించారు.

"కాలం మారింది" చిత్రానికి విప్లవాత్మకమైన కథను ఎన్నుకోవటం జరిగిందని నిర్మాతలు చెప్పారు. "కులమత భేదాలన్న వాటిని మానవుడే చిరకాలంగా పెస్తున్న వృత్తి అవసరాలకోసం సృష్టించుకున్న అడ్డుగోడలేగాని, సృష్టిలో స్వతహాగా ఏర్పడిన ప్రతిబంధకాలు మాత్రం కావు" అన్న సత్యాన్ని నిరూపిస్తారట. మహాత్మునికి ఈ చిత్రాన్ని అంకితం చేస్తారు.

రెండు విభిన్నమైన పాత్రలను నాయికా నాయకులయిన శారద, శోభన్‌బాబు పోషిస్తున్న యీ చిత్రంలో ఇతర ముఖ్యభూమికలలో యస్.వి. రంగారావు, చంద్రమోహన్, సాక్షి రంగారావు, పొట్టి ప్రసాద్, అంజలీదేవి, గీతాంజలి, సూర్యకాంతం ప్రభృతులు ఉన్నారు. రెండు అతిథి పాత్రలను అల్లు రామలింగయ్య, రావి కొండలరావు పోషిస్తున్నారు. బొల్లిముంత శివరామకృష్ణ రచన, రాజేశ్వరరావు సంగీతం, దేవులపల్లి, దాశరథి, నారాయణరెడ్డి గీతికలు, అశోక్‌కుమార్ ఛాయాగ్రహణం, కళాధర్ కళాదర్శకత్వం తాలిసారిగా ఒక ఫిలిం జర్నలిస్టు అధ్వర్యంలో తయారతునున్న "కాలం మారింది" జూన్ మాసాంతానికి సిద్ధమవుతుంది.

* * *

సంపూర్ణ రామాయణం షూటింగ్ పూర్తి

బాపు దర్శకత్వంలో నిడమర్తి పద్మాక్షి నిర్మిస్తున్న లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ వారి ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం సంపూర్ణ రామాయణములో శ్రీరామ వనవాసానికి సంబంధించిన దృశ్యాలెన్నో ఇటీవల రంపచోడవరం అడవి ప్రాంతంలో చిత్రీకరించారు. లేళ్ళతో సెలయేళ్ళతో, పచ్చికబీళ్ళతో సహజమైన వర్ణదృశ్యాలోకూడిన ఈ రమణీయమైన ప్రకృతిలో శ్రీరామ వనవాసాన్ని మహర్షి వాల్మీకి రామాయణంలో చిత్రీకరించినట్టు చూపడానికి యత్నించారు. ప్రత్యేకంగా ఆశ్రమాల్ని నిర్మించి సహజసుందరమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పించారు. శబరీ ఆశ్రమం, గుహుడిగూడెం, మారీచ ఆశ్రమం, వేదవతి ఆశ్రమం, పంచవటి, పర్ణశాలలను వ్యయప్రయాసలతో నిర్మించి వేదవతిశాప మారీచు నివృత్తాంతం సీత మాయలేడిని కోరటం, లక్ష్మణ రేఖ, సీతాపహరణం ఘట్టాలను చిత్రీకరించారు దేవులపల్లి శబరిపాట, కొసరాజు వ్రాసిన గుహుడిపాట, సి.నారాయణరెడ్డి రచించిన శూర్పణఖ పాటలుగూడా చిత్రీకరించారు దానితో సంపూర్ణరామాయణం చిత్రనిర్మాణం దాదాపు పూర్తయిందనుకోవచ్చు.

ఈ షూటింగ్ కార్యక్రమంలో శోభన్‌బాబు, చంద్రకళ, ఎస్. వి. రంగారావు, నాగరాజు, అర్జా జనార్ధనరావు, పండరీబాయి, జయకుమారి పాల్గొన్నారు. వీరుగాక గుమ్మడి, నాగయ్య, చంద్రమోహన్ ధూళిపాళ, మిక్కిలినేని, సత్యనారాయణ, ముక్కామల, మాధవపెద్ది సత్యం, వి వెంకటేశ్వరరావు, పెమ్మసాని రామకృష్ణ జగ్గారావు, జమున, కృష్ణకుమారి, హేమలత, జూనియర్ రంజని ఛాయాదేవీ రుష్యేంద్రమణి ఈ చిత్రంలో నటిస్తున్నారు.

ఆరుద్ర, ముళ్ళపూడి వెంకటరమణరచన చేసిన ఈ చిత్రానికి నారాయణరెడ్డి, దేవులపల్లి, కొసరాజు ఆరుద్ర, దాశరథి పాటలు వ్రాశారు పద్యాలు గబ్బిట వెంకటరావు రచించారు. కె. వి. మహదేవన్ సంగీతాన్ని సమకూర్చారు. వర్ణచిత్ర దృశ్యీకరణకు అఖిలభారతస్థాయిలో అవార్డులు పొందిన కె.యస్. ప్రసాద్ ఫొటోగ్రఫీని, రవికాంత్ నగాయిచ్ ట్రిక్ ఫొటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.

తదితర సాంకేతిక వర్గం: కూర్పు, సంజీవి, కళ: ఎ.కె. శేఖర్, అలంకరణ వాలి నృత్యాలు: పసుమర్తి వెంపటి చిన సత్యం, స్టూడియో: ప్రసాద్ ఏ.వి.యం, విక్రమ్, లక్ష్మీఫిలింస్‌వారు దీన్ని విడుదల చేస్తారు.

"అంతా మన మంచికే" ఏప్రిల్‌లో విడుదల

నటిగా, దర్శకురాలిగా కథారచయిత్రిగా, అఖిలభారత ప్రసిద్ధిని పొందిన భానుమతి భరణి సంస్థ పతాకం క్రింద నిర్మిస్తున్న 19వ చిత్రానికి "అంతా మన మంచికే" అని నామకరణం చేశారు.

సమాజంలో కుట్ర, కపటం ద్వేషం, మోసం పేరుకుపోయి స్వార్థపరుల తృష్ణకు, అతిశయానికి అమాయకులుబలిఅవుతున్నా ఒసీ, కాలం మారినా "స్త్రీ" వ్యక్తిత్వంపట్ల సమాజం దృష్టి అంతగా మారలేదనీ ఈ చిత్రం చెప్పదలచినది సృష్టికి మూలకారకులైన స్త్రీసమాజాభివృద్ధికి సమాజ వికాసానికి ప్రముఖ పాత్ర వహిస్తూనే అనామకురాలైన స్త్రీ ఈపరిస్థితులలో ముందుకువచ్చి తన విలువల్ని తన హక్కుల్ని కాపాడుకోవడం, సమాజంలోని కుళ్ళును కడిగి, స్వార్థపరుల ఉచ్చులనుండి అమాయకుల్ని రక్షించటం, సమాజంలో నవచైతన్యం కల్గించి దేశాభివృద్ధికి సంఘటితపరచటం ఆమె కర్తవ్యమనీ కూడా చెబుతుంది. సాంఘిక, ప్రయోజనమే ప్రధాన ఇతివృత్తమైన ఈచిత్రంలో పెను తుపానులవంటి కష్టాలు, అతి క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొని గుండెలో అగ్ని పర్వతాలు రగులుతున్నా చిరునవ్వుతో వాటిని ఎదుర్కొని చక్కిలిగింతలు పెట్టే హాస్యంతో, సున్నితమైన వ్యంగ్యంతో స్త్రీ వ్యక్తిత్వాన్ని నిలబెట్టిన ప్రధాన భూమికను శ్రీమతి భానుమతి నిర్వహిస్తున్నది.

ఉగాదికి విడుదల చేయటానికై చురుకుగా నిర్మాణం జరుపుకుంటున్న ఈసంగీత ప్రధాన చిత్రంలో కృష్ణ, నాగభూషణం, నాగయ్య, మిక్కిలినేని, పద్మనాభం, ధూళిపాళ కుమారి పద్మిని, సూర్యకాంతం, ఛాయాదేవి, మాలతి, క్రొత్తనటిరాజ్యలక్ష్మి, సంధ్యారాణి, కృష్ణంరాజు, పొట్టిప్రసాద్ సాక్షిరంగారావు మొదలగువారు నటిస్తున్నారు.

సిమి చెప్పిన రహస్యం

"సీమా" చిత్రనటి సిమి ఇటీవల హృషీకేశ్‌లో ఔట్‌డోర్ షూటింగ్‌లో పాల్గొని వచ్చినది. కోన్రాడ్ రాన్స్ దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో ఆమెసిద్ధార్థుడిని ప్రేమించి ఆయనకు ఒక కుమారుడినికన్న నర్తకి పాత్రను నిర్వహిస్తున్నది సిద్ధార్థుడుగా శశికపూర్ నటిస్తున్నాడు.

నిర్విరామ షూటింగ్ కార్యక్రమంలో పాల్గొంటూఉన్నా సిమి అందం ఏమాత్రం వాలిపోలేదు ఆమె తాజాగా హుషారుగా ఉండటంలో రహస్యమేమిటని ప్రశ్నించగా ఆమె ఇందులో రహస్యమేమీ లేదన్నది నటనావృత్తిలో చర్మ సౌందర్యానికి చాలా ప్రాముఖ్యంఉంది. స్టూడియోలో లైట్లవేడి, అవుట్‌డోర్‌లో ఎండతాకిడివల్ల, మేకప్ పూతవల్ల చర్మం నలిగి నల్లబడిపోతుంది

నులివెచ్చని నబ్బునీటితో మేకప్ తొలగించన తర్వాత ల్యూర్‌హెక్సాకోలమైన ముఖానికి రాచుకుంటే అది చర్మాన్ని నున్నగా, మెత్తగా ఉంచుతుంది. చిన్న పొక్కులను కూడా రానీయదు అని ఆమె చెప్పారు. అదీ రహస్యం ల్యూర్‌హెక్సాకోలమైన్.

గోటేటికి సన్మానం చేయడానికి సంఘం

జర్నలిస్టులరచయిత అయిన శ్రీగోటేటి రామారావును సన్మానించడానికిమద్రాసులో రాజబాబు ప్రధాన పోషకుడు. నిర్వాహకుడుగా ఒక కమిటీ ఏర్పడినది. గోటేటి మధురవాణి సంపాదకుడు కుంతల తదితర నవలలు వ్రాశారు. "భామాకృష్ణ" అనేనృత్యనాటకం వ్రాశారు. విద్యావిశారద బిరుదం పొందారు.

బుల్లెట్ బుల్లోడు

గురుదేవప్రొడక్షన్స్‌వారి "బుల్లెట్ బుల్లోడు" క్రైమ్ చిత్రం అని పేరే చెబుతున్నది. నటవర్గం పేర్లను చూచిన వారికి డబ్బింగ్ చిత్రమని కూడా చెప్పకనే తెలిసిపోతుంది. అయినా ఇది ఈ మధ్య వచ్చిన క్రైమ్ చిత్రాలవలెగాక కొంత కొత్తదనం కలిగిఉన్నదని చెప్పాలి.

ఆస్తికోసం కావలసిన వారిని చంపబూనడం కొత్తకాదు ఎవరో ఒకరి సంతానాన్ని రక్షించడానికి తన సంతానాన్ని బలిచేసుకోవడం కూడా సినీ కథలలో అసామాన్యమైనదికాదు. అయితే దీనికి దర్శకత్వం వహించిన టి.ఎస్. బాలు చిత్రీకరించినతీరులో కొత్తదనం ఉన్నది. తీసుకున్న లొకేషన్స్ కొత్తవి. కె. యస్. ప్రసాద్ రంగుల ఛాయాగ్రహణం ముచ్చటగా ఉన్నది. జలపాతం దృశ్యాలను కొండలు, లోయలను చక్కగా ఉపయోగించుకున్నారు.

నటన ఉన్నత స్థాయిలో ఉన్నది. విలన్‌గా నటించిన మనోహర్ బాప ప్రకటనా విధానం చెప్పుకోదగినదిగా ఉన్నది. హీరోగా నటించిన రవిచంద్రన్, శిఖానాయిక భారతి, విలన్ జంటనత్తె విజయలలితకూడా ప్రతిభావంతంగా నటించారు. ఫిరంగి బొమ్మ దుస్తులలో భారతి ఆడుతూ పాడుతూ నాట్యంచేసే దృశ్యం మనోహరంగా ఉన్నది.

నాగేష్ తమ సహజధోరణిలోహాస్యాన్ని అందించారు. ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీతం పర్వాలేదు. డబ్బింగ్ చాలా బాగుండటంవల్ల ఇది డబ్బింగ్ చిత్రమన్నమాట స్ఫురణకురాదు.

* * *

'జీత్' షూటింగ్ దాదాపు పూర్తి

"పూల రంగడు" ఆధారంగా బాబూ మూవీస్ హిందీలో నిర్మిస్తున్న "జీత్" షూటింగ్ దాదాపు పూర్తయినది. ఇటీవల హైదరాబాద్‌లో 15 రోజులపాటు జరిగిన షూటింగ్ కార్యక్రమంలో దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు మూడు పాటలను బబితా. రణధీర్‌కపూర్‌పై చిత్రీకరించారు. క్లయిమాక్స్ దృశ్యాలలో రాజేంద్రనాథ్, జీవన్, అన్వర్ హుస్సేన్‌కూడా పాల్గొన్నారు.

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం కూర్చుతున్న యీ చిత్రం ఏప్రిల్‌లో విడుదల కాగలదని తెలుస్తున్నది.

"వంశోద్ధారకుడు నిర్మాణం దాదాపుపూర్తి"

కన్నప్రేమ-పెంచిన ప్రేమల మధ్య సంఘర్షణే ఉదాత్తమైన ఇతివృత్తాన్ని ఆధారంగా తీసుకుని-మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న "వంశోద్ధారకుడు" చిత్రంలో రెండుపాటలు ఆచార్య ఆత్రేయ అమృత లేఖినినుండి వెలువడ్డాయి. స్వర చక్రవర్తి శ్రీ ఘంటసాల స్వరలహరిలోఅలకరించారు. మొదలుపాట- శోభన్‌బాబు, బేబీ డాలీలమీద, రండోపాట ఎస్.వి.రంగారావు బేబీ డాలీలమీద హృద్యంగాఇటీవల చిత్రీకరించారు దర్శకులు శ్రీ వి సాంబశివరావు

దాదాపు నిర్మాణం పూర్తయిన యీ చిత్రంలో శోభన్‌బాబు, యస్.వి.రంగారావు కాంచన, బేబీడాలీ, ప్రసన్నరాణి, రావికొండలరావు, రావుగోపాలరావు, మాడా వెంకటేశ్వరరావు, తదితరులు నటించారు.

శ్రీ కె.యస్. ప్రకాశరావు, శ్రీమతి అంజలీదేవి అతిథినటులు.

సాంకేతికశాఖలు: సంభాషణలు: ఎన్. ఆర్.నంది, పాటలు: ఆత్రేయ, కొసరాజు, డా.సి. నారాయణరెడ్డి, సంగీతం: ఘంటసాల వెంకటేశ్వరరావు, కెమెరా: బి.యస్. ఆర్. స్వామి, ఎడిటింగ్: కోటగిరి గోపాలరావు, కళ: సూరన్న, అసోసియేట్ డైరెక్టర్: జి.సి శేఖర్: దర్శకుడు: వి. సాంబశివరావు, నిర్మాత: ఎ.యస్.ఆర్. ఆంజనేయులు.



సెంట్రల్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్

హైదరాబాద్

దిగువ తెల్పిన పనికి 17-3-72 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు సి. పి. డబ్ల్యు. డి. ఆమోదించి, అర్హులైన కంట్రాక్టర్లు మరియు ఎమ్. ఇ. ఎస్. రైల్వేలు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. జాబితాల్లో వున్నవారి నుండి రాష్ట్రపతి తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్: హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం: 1 సి. పి. డబ్ల్యు. డి. సుల్తాన్‌బజార్ హైదరాబాద్ వారు సీల్డ్ ఐటమ్ రేటు టెండరు కోరుచున్నారు.

పుణ్యకాపు టెక్నాలజీకి వసతి అదనపు కిట్టడాలు మార్పులు సి. టి. ఐ వర్క్సు షాపులో కోరబడినవి.

అంచనా ఖరీదు: రు. 28.283/-

ధరావతు: రు. 707/-

టెండర్‌ఫారం ఖరీదు రు. 5/-

టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-30కు తెరువబడును

ధరావతు పైకం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి: చలాన్ రసీదు: టెండరు వెంట జతపరుచవలెను లేదా షెడ్యూల్‌బ్యాంకు కాల్ రసీదు రూపంలో చెల్లించవలెను. పైన పేర్కొన్న ప్రకారం ధరావతు పైకం చెల్లించని కంట్రాక్టర్ల టెండర్లు పూరిగా నిరాకరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
హైదరాబాద్, సెంట్రల్ డివిజన్,
నెం. 1 సి.పి.డబ్ల్యు.డి
హైదరాబాద్-1.

150 సంవత్సరాలనుండి!

సంప్రదించండి

డాక్టర్ మాలిక్ ఆర్ ఎమ్ పి

జలము. శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగానున్న ప్రత్యేకంగాను నయంచేయగల నిపుణులు. వైద్యవృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి

సంప్రదించు వేళలు

ఉ: 9-00 నుండి 1-00 గంట

సా: 5-30 నుండి 8-00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ

మినర్వా అండ్ సు. వెంకటేశ్ టాకీస్ ప్రక్కన నారాయణగూడ హైదరాబాద్-29

ఫోన్: 8540

(B.A.P.)

ట్రయినింగ్ షిప్ "మేఖల" విశాఖపట్నం

ఈ ఎస్టాబ్లిష్‌మెంట్‌కు 1972-73 సంవత్సరానికి దిగువతెల్పిన (ప్రొవిజను) సర్వీసుల సరఫరాకు భారత రాష్ట్రపతి తరఫున 13-3-72 వరకు స్థానిక కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(1) ట్రయినీసరు డ్రైప్రొవిజన్సు (2) ట్రయినీసరు ప్రెష్‌బజార్ (3) ట్రయినీసరు యూనిఫారాలు (4) లాండ్రీ వర్క్సు.

కావలసిన వస్తువుల షెడ్యూల్, నియమ నిబంధనలు కలిగివున్న టెండర్ ఫారాలు ఉచితంగా క్యాప్టన్ సూపరింటెండెంట్ టి. ఎస్. "మేఖలా" విశాఖపట్నం-1నుండి అభిలాషగల కంట్రాక్టరు బోనఫయిడ్ ఆసుటకు కొంత డాక్యుమెంటరీ ఆధారాన్ని రుజువుపరచి పొందవచ్చును

DAVP—621(120)71

Grams: BHARATELEC

టెలిఫోన్: 69194.

టెలెక్స్: 212

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

యూనిట్: హెవీపవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్

రామచంద్రాపురం: హైదరాబాద్-32.

రిజిష్టర్డ్ ఆఫీసు: 5. పార్లమెంట్‌వీధి, న్యూఢిల్లీ)

టెండర్ నోటిఫికేషన్ నెం: ఎమ్ఆర్/013/72 తేదీ: 28-2-72

బొగ్గు వాగన్ల అన్‌లోడింగ్‌కు మా టెండరు నెం: హెచ్‌పి ఇపి/డి/10/72/05289 పేర్కొంటూ సీల్డు కొటేషన్లు 21-3-72 మధ్యాహ్నం 2-00 గంటల వరకు కోరబడుచున్నవి

పని పద్ధతి:- బొగ్గు వాగన్ల అన్‌లోడింగ్ మరియు బాయిలర్‌హౌస్ మరియు, ప్రొడ్యూసర్ గాస్‌ప్లాంట్‌కు బొగ్గువేయుట మరియు బూడిదతీసివేయుట.

గమనిక:- గెలుపొందిన టెండరుదారు రెండు సంవత్సరాలు పనికి ఎగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

జనరల్:

1. టెండర్ డాక్యుమెంట్లు ఖరీదు (వాపసు యివ్వరు) ఎకౌంట్స్ ఆఫీసర్, భారత్ హెవీఎలక్ట్రికల్స్ లిమిటెడ్: యూనిట్ హెచ్‌పిఇపి, హైదరాబాద్-32 వారికి రొఖ్కం లేదా మనియార్డరు ద్వారా ఆఖరు తేదీకి వీలయినంత ముందుగా చెల్లించవలెను. మనియార్డరు ఫారంలో టెండరు నెంబరు, పూర్తి పోస్టల్ అడ్రసు పేర్కొనవలెను.
2. టెండరు డాక్యుమెంట్లు స్వయంగా మార్కెట్ రీసర్చ్ ఆఫీసర్‌నుండి పనిరోజున ఉదయం 8-00 నుండి మధ్యాహ్నం 2-00 గంటలకు శనివారం ఉదయం 8-00 నుండి 12-00 గంటల వరకు పొందవచ్చును.
3. టెండర్లు గడువు తేదీన మధ్యాహ్నం 14-00 గంటలవరకు తీసికొని, అదేరోజు మధ్యాహ్నం 15-00 గంటల వరకు హాజరయ్యేవారి సమక్షంలో తెరువబడును.
4. పోస్టల్ ఆలస్యానికి భారత్‌హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌వారు బాధ్యతవహించరు. టెండరు డాక్యుమెంట్లు పొందని పక్షంలో టెండరుదార్లు ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు చేయకూడదు
5. ఏ కారణం చూపక ఏ ఆఫరయిన అంగీకరించుట లేదా నిరాకరించుటకు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌వారు హక్కు కలిగివున్నారు.

మెటీరియల్స్ మేనేజర్.

ఇంతకు ముందెన్నడూ లేనంత తగ్గింపు అమ్మకం

వివాహాలకు ప్రత్యేకం

అత్యంత అందమైన సమూనాల

చీరెలు

తగ్గింపు

సిల్కు, చేనేత పైన 10%

కుర్తాలు, బెల్‌బాటమ్స్ పైన 20%

నూలు, మిల్ వస్త్రాల పైన 5%

ఆలస్యం కాకుండా వెంటనే విచ్చేయండి

TP Totaram Papalal

అబిద్ రోడ్ : హైదరాబాద్—ఫోన్ · 55670

(..A.)

రాజస్థాన్, మధ్యప్రదేశ్ బీహార్‌లలో కాంగ్రెసుకు మెజారిటీ లేకపోవచ్చు

న్యూఢిల్లీ, మార్చి 4 (పి. టి. ఐ)

దేశమంతటా శ్రీమతి ఇందిరాగాంధీ అనుకూల వాతావరణం అలుముకొని యున్న దృష్ట్యా రాష్ట్రాల స్థాయిలో కూడా అధికారకాంగ్రెస్ కేంద్రంలో మాదిరిగానే బలాన్ని పుంజుకొనె సూచనలు కానవస్తున్నాయని పి.టి.ఐ ప్రత్యేకప్రతినిధి తెలియజేశాడు.

ఇటీవల పాకిస్తాన్ యుద్ధంలో విజయం సాధించి బంగ్లాదేశ్ అవతరణకు దోహదం చేసిన దృష్ట్యా ప్రజలలో విశేషమైన పలుకుబడి సాధించుకున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్రాలలో కూడా పెద్దమెజారిటీలో కాంగ్రెస్‌ను గెలిపించి సుస్థిర ప్రభుత్వాలు నెలకొల్పాలని నిర్విరామంగా ప్రచారోద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

మొత్తంమీద కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకత చాలా తక్కువ స్థాయిలోనే ఉన్నా ఉత్తరాది రాష్ట్రాలలో జనసంఘం ఏకైక ప్రముఖ ప్రతిపక్షంగా ఉండటంవల్ల కాంగ్రెస్ అన్ని రాష్ట్రాలలోనూ మెజారిటీ సాధించుకొనగల్గుతుందని చెప్పటం కష్టమే ముఖ్యంగా రాజస్థాన్, మధ్యప్రదేశ్ బీహార్, పశ్చిమబెంగాల్‌లలో కాంగ్రెస్‌కు మెజారిటీ లభ్యం కాకపోవచ్చు.

జనసంఘ్, ప్రతిపక్షకాంగ్రెస్ ముఖ్య పోటీదారులుగా ఉన్న రాష్ట్రాలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతిపక్షాల బలహీనతను గురించి తడవతడవకూ ప్రసంగిస్తూ ప్రచారం చేస్తుండగా కాంగ్రెస్‌కు గుత్తాధిపత్యం లభింపచేస్తే ప్రజలకు కలిగే నష్టాలను గురించి జనసంఘ్, ప్రతిపక్ష నాయకులు తమకు హెచ్చుగా పలుకుబడి ఉన్నచోట్ల ప్రచారంచేస్తూకాంగ్రెస్‌కువోటు చేయరాదని ప్రజలను హెచ్చరిస్తున్నారు.

అయినా 1967 లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గాల పరిస్థితిని గమనించిన ఉత్తర రాష్ట్రాల ప్రజలపై కాంగ్రెస్‌పార్టీ మాత్రమే సుస్థిర ప్రభుత్వాలనేర్పాటు చేయగలుగుతుందనే శ్రీమతి ఇందిరాగాంధీ వాదన ప్రభావం ఏకొంతయినా ఉండకపోదని భావించవలసి వస్తున్నది.

అదలా ఉండగా-కాంగ్రెస్‌లో చీలికల అనంతరం అనేక రాష్ట్రాలలో ఇంకా బలహీనంగానే ఉన్న కాంగ్రెస్‌పార్టీఇప్పుడు ఆ పార్టీ సభ్యులే కొంతమంది తిరుగుబాటు దారులై ఇండిపెండెంట్లుగానో మరో పార్టీ [illegible] కూడా ఎదుర్కొనవలసివస్తున్నది.

కాంగ్రెస్‌పార్టీ తిరుగుబాటుచేసిన సభ్యులను ఇంత హెచ్చు సంఖ్యలో అతి స్వల్ప కాలంలో పార్టీ నుండి బహిష్కరించటం కాంగ్రెస్ చరిత్రలో ఇదివరకెన్నడూ జరగలేదు.

కాంగ్రెస్ పార్టీలోనే వర్గ-రాజకీయాలకూ, పార్టీకంటె వ్యక్తులపట్లనే అభిమానాలకూ కేంద్రాలైన రాష్ట్రాలలో ప్రథమ స్థానం సంపాదించుకున్న ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 233 మందిని కాంగ్రెస్‌పార్టీ బహిష్కరించగా వారిలో 218 మంది ఇండిపెండెంట్లుగా ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

కాంగ్రెస్‌పార్టీ నుండి సభ్యుల బహిష్కరణ కార్యక్రమంలో రెండవస్థానం సంపాదించుకున్న మధ్యప్రదేశ్‌లో మొత్తం 123 మంది బహిష్కరణకు గురికావటమే కాక, ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేథీ తనకు పూర్వం ముఖ్యమంత్రిగాఉన్న శ్రీ శ్యామ్ చరణ్ శుక్లాను ప్రతిపక్షాలకంటె తీవ్రంగా విమర్శిస్తూ ప్రచారం చేస్తున్నారు.

ఇదేరీతిగా కాంగ్రెస్‌పార్టీ రాజస్థాన్‌లో 64 మందినీ, మహారాష్ట్రలో 43 మందినీ మైసూర్‌లో 30 మందినీ, హర్యానాలో 30 మందినీ, పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకించిన కారణంగా పార్టీనుండి బహిష్కరించటంవల్ల వారితో కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో పోటీ చేయవలసివస్తున్నది.

కాంగ్రెస్‌కు ఘనవిజయం లభించనీయకుండా చూడాలని ప్రయత్నిస్తున్న తిరుగుబాటుదారుల పలుకుబడి, బలం వివిధ రాష్ట్రాలలో లేర్వేరుస్థాయిలో అనేక ఇతర విషయాలపై కూడా ఆధారపడిఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ లభిస్తుందనటంపట్ల ఎవరికి సందేహం ఉండదుకాని ఎంతఅధికంగా మెజారిటీ లభిస్తుందనేదే వేచిచూడవలసిన విషయంగా ఉన్నది.

వివిధ జాతీయస్థాయి ప్రతిపక్షపార్టీల ప్రముఖ నాయకులు దేశమంతటా పర్యటిస్తూ తమ ప్రచారోద్యమంలో తమకు ప్రధాన ప్రత్యర్థియైన కాంగ్రెస్‌ను తృణీకరించి ప్రసంగిస్తూ ఎన్నికలలో తమ విజయావకాశాలను వృద్ధిచేసుకుంటున్నప్పటికీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపట్ల ప్రజలలో ఏర్పడిన అభిమానం చెక్కుచెదరకుండానే ఉన్నది

కాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికల ప్రసంగాలకు హాజరవుతున్న లక్షలాది ప్రజలూ ఆమెపట్ల అభిమానం ప్రదర్శించటమేకాక ఆమె పార్టీకి ఓటుకూడా తప్పనిసరిగా వేస్తారా ,అనే విషయంపట్ల ఇంకా పరిశీలన అవసరం.

కాంగ్రెస్‌పార్టీ మొత్తంగా ప్రతిరాష్ట్రంలోనూ కేవలం శ్రీమతి ఇందిరాగాంధీ మీదనే ఎంతగా ఆధారపడి ఉన్నదో "కాంగ్రెస్‌పార్టీ రాజకీయంగా లాభపడాలంటే అందుబాటులో ఉన్న ఒకే ఒక మూలధనం శ్రీమతి ఇందిరాగాంధీ" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల తన ప్రసంగాలలో ప్రకటించటంద్వారా స్పష్టమౌతున్నది.

దాదాపుగా అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ నాయకులనుండి ఇట్టి ప్రకటనలే వినవస్తున్నాయి

ఈ ఎన్నికలకై వివిధ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలను ప్రకటించినప్పటికీ ఆ ప్రణాళికలలోని ప్రచారోద్యమానికీ ఏ మాత్రమూ పొంతనలేకుండా పోతున్నది.

అప్పుడప్పుడు ఏదోముఖ్య విషయాన్ని గురించి చర్చకు వచ్చినప్పుడు మినహా ఎన్నికల ప్రణాళికగాని, స్థానిక సమస్యలుగాని ప్రస్తావనకే రావటంలేదు.

ప్రజల అభిమానాన్ని చూరగొనాలనే అభిలాషతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇతర ప్రముఖ కాంగ్రెస్ నాయకులు జాతీయ అంతర్జాతీయ సమస్యలను గురించె ప్రసంగిస్తున్నారు తప్ప రాష్ట్ర సమస్యలను గురించి ముచ్చటించకుండా దాటవేస్తూ ఉండటం వివిధ ప్రతిపక్ష నాయకుల విమర్శలకూ గురిఅవుతున్నది.

జనసంఘ్, ప్రతిపక్షకాంగ్రెస్‌మార్క్సిస్టు స్వతంత్రపార్టీల నాయకులు తమ కుబాగా పలుకుబడిఉన్న ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్నారు.

జనగామ మున్సిపల్ సిబ్బంది ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

జనగామ, మార్చి 4

జనగామ 12వ వార్డు యువజన సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ చిన్నం యాదగిరి అధ్యక్షతన మున్సిపల్ సిబ్బంది సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది.

1972 సంవత్సరానికిగాను అధ్యక్షులుగా శ్రీ చిన్నంయాదగిరి కార్యదర్శిగా శ్రీ జిల్లా వెంకట నారాయణ ఎన్నికైనారు.

శ్రీయుతులు కుందారం నర్సయ్య, చెర్యాల నర్సయ, తోకల కొమురయ్య, బండ్ల యాదులు, కుందారం నర్సమ్మ చింతల బుచ్చమ్మ, తూడి లక్ష్మి, జాలం నర్సమ్మ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

పాకిస్తాన్‌కు అమెరికా నుండి 3 కోట్ల డాలర్ల సహాయం

త్వరలో ఒప్పందంపై సంతకాలు జరుగనున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4 (యు.ఎన్.ఐ)

పాకిస్తాన్ అమెరికా నుండి 30 మిలియన డాలర్ల సహాయం పొందటానికై త్వరలో ఒప్పందం కుదుర్చుకుంటుందనీ, ఉభయదేశాలూ త్వరలో ఒప్పందంపై సంతకాలు చేస్తాయనీ వాయిస్ ఆఫ్ అమెరికా నేడు తెలియజేసింది.

ఈ ఒప్పందంక్రింద పాకిస్తాన్‌కు అమెరికా నుండి గోధుమలు, వంటనూనె, ప్రత్తి, పొగాకు లభిస్తాయి.

పాకిస్తాన్‌లో ఈ సంవత్సరం పంటలు నష్టమైన కారణంగా ఈ సహాయం ఏర్పాటైనదని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నిన్న వాషింగ్టన్‌లో పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

బంగ్లా అభాగినులను వివాహమాడేందుకు యువకుల సంసిద్ధత

ఢాకా, మార్చి 4 (పి. టి. ఐ.)

పాకిస్తాన్ సైనికుల చేతుల్లో అత్యాచారాలకు గురైన యువతులకు పునరావాసం కల్పించే నిమిత్తం, వారిని వధువులుగా స్వీకరించాలని ప్రధాని షేక్ ముజీబ్ చేసిన విజ్ఞప్తిని అందుకొని అనేక వందలమంది యువకులు వారిని వివాహమాడేందుకు ముందుకు వచ్చారు.

ఇలా ముందుకు వచ్చినవారిలో పట్టభద్రులు కూడా ఉన్నారు. బంగ్లాదేశ్ మహిళల పునరావాస కార్యక్రమాల జాతీయ బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. ఎం. సుభాన్ ఈ విషయం వెల్లడించారు.

ఈ యువకుల ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఒక కమిటీని నెలకొల్పుతామని ఆయన తెలియజేసారు.

అయితే ఆయా యువతుల నుండి సమ్మతిలభిస్తేనేకమిటీ,వారివివాహంగురించి నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు.

విశాఖనుండి వెయ్యి మంది శరణార్థులు బంగ్లాదేశ్ ప్రయాణం

విశాఖపట్నం, మార్చి 4 (యు ఎన్. ఐ)

-ఒకవెయ్యి మందికిపైగా శరణార్థులు రెండవ దఫాగా బంగ్లాదేశ్‌లోని ఖుల్నాకు నేడు ఇక్కడనుండి ఓడలో ప్రయాణమై వెళ్ళారు

మధ్యప్రదేశ్‌లోని మానా శిబిరంనుండి ప్రత్యేక రైలులో వారు ఇటీవల ఇక్కడకు చేరుకున్నారు.

పెకింగ్ చర్చలపై మన రాయబారికి రోజర్స్ వివరణ

వాషింగ్టన్, మార్చి 4 (పి.టి.ఐ)

పెకింగ్‌లో జరిగిన శిఖరాగ్ర చర్చల గురించి స్థూలంగా వివరించే నిమిత్తం ఇక్కడి భారత రాయబారి ఎల్. కె. ఝాను అమెరికా విదేశాంగమంత్రి రోజర్స్ ఆహ్వానించారు.

రోజర్స్‌తో సోమవారంనాడు ఝా సమావేశం కావచ్చని తెలుస్తున్నది.

పెకింగ్ చర్చల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో భారతదేశం గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర నిరసనకు గురియైనాయి.

పెకింగ్ చర్చల సందర్భంలో భారత ఉపఖండం గురించి జరిగిన సంభాషణల తీర్పు గురించీ, సంయుక్త ప్రకటనలో భారతదేశాన్ని గురించి వ్యాఖ్యానాలు చేయడానికి కల కారణాల గురించీ సోమవారం సమావేశంలో శ్రీ ఝా తెలుసుకొంటారు. మావో-నిక్సన్ సమావేశానికి హాజరు కానప్పటికీ నిక్సన్ - చౌ ఎన్ లై చర్చలలో రోజర్స్ చాలావరకూ పాల్గొన్నారు. చైనా విదేశాంగమంత్రితోకూడా ఆయన సమావేశమైనారు. అందువల్ల పెకింగ్ చర్చలకు సంబంధించిన కొన్ని అంశాల గురించి రోజర్స్ వివరించగల అవకాశం ఉన్నది.

భారత ప్రభుత్వంతో చర్చలు జరపడం అవసరమని అమెరికా ప్రభుత్వం తన వైఖరి వెలిబిన అనంతరం ఉభయ దేశాలమధ్య కొంత సంభాషణలు జరిగినప్పటికీ, నిక్సన్ చైనాపర్యటన ఏర్పాట్లలో వైట్‌హౌస్ నిమగ్నమైఉన్న దృష్ట్యా సమగ్రంగా చర్చలు జరుగలేదు ఇప్పుడు ఆ పర్యటన పూర్తి అయినందువల్ల భారత ప్రభుత్వంతో చర్చలకు నిక్సన్ ప్రభుత్వం పూనుకుంటున్నది. ఆ చర్చలు ఎరపాలని అమెరికా ఎంతగా వాంఛిస్తున్నదో రానున్న వారాలలో స్పష్టమవుతుంది.

ఒక కొత్త దేశం అవతరించి, ప్రాంతీయ రాజకీయాలలో మౌలిక మార్పులు జరిగిన దక్షిణాసియాపట్ల అమెరికా అనుసరించబోయే నూతన విధానంపై నిక్సన్ చైనాయాత్ర ప్రభావం పడడం ఖాయమని పరిశీలకులు భావిస్తున్నారు.

నిరాయుధీకరణపై చైనావైఖరి యధాతథం

సోవియట్ వార్తాసంస్థ టాస్ విమర్శ

మాస్కో, మార్చి 4 (పి.టి.ఐ)

వర్తమానకాలంలో అత్యంత ముఖ్యమైన సమస్యగా పరిణమించిన 'నిరాయుధీకరణ' పై పెకింగ్ సమావేశంలో చర్చించలేదని నిక్సన్ చైనా యాత్ర సందర్భంగా వెలువడిన సంయుక్త ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ టాస్ విమర్శించినది.

అయుధ పోటీని అరికట్టే విషయంపై చర్చలు జరపడానికి చైనా విముఖంగా ఉన్నట్టు దానినిబట్టి తేటతెల్లమౌతున్నదని వాసిలీ ఖారోనోవ్ అనే వ్యాఖ్యాత విమర్శించారు. ఐక్యరాజ్య సమితిలో ప్రవేశించిన అనంతరం కూడా నిరాయుధీకరణపట్ల చైనా తన విధానాన్ని మార్చుకోలేదు. సంఖ్యారీత్యా ప్రపంచంలో చైనాకే సైనికబలం అధికంగా ఉన్నది. సాయుధ బలాల సంఖ్యను తగ్గించడానికి కూడా చైనా సంసిద్ధత ప్రకటించలేదని ఆయన విమర్శించారు.

సుశీలాగాంధీకి పాస్‌పోర్ట్ నిరాకరణ

దక్షిణాఫ్రికా శ్వేతజాతి ప్రభుత్వ చర్య

బొంబాయి, మార్చి 4 (పి.టి.ఐ)

మహాత్మాగాంధీ రెండవకోడలు శ్రీమతి సుశీలా గాంధీని దక్షిణాఫ్రికా ప్రభుత్వం "విదేశ పౌరసత్వములేని వ్యక్తిగా" ప్రకటించినట్లు బొంబాయికిఅందిన సమాచారం వల్ల తెలిసింది.

భారతదేశం సందర్శించేందుకు ఆమెకు పాస్‌పోర్ట్ ఇవ్వడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరాకరించింది.

శ్రీమతి సుశీల స్వర్గీయ మణిలాల్‌గాంధి సతీమణి.

వర్ణ వివక్షత విధానంవల్లదక్షిణాఫ్రికా ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

సంప్రదింపులకు భారత, జపాన్‌ల అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 4 (పి.టి.ఐ)

ఆసియా పరిస్థితి శీఘ్రగతిన మార్పు చెందుతున్నదనీ ఉభయ దేశాలకూ ఆసక్తికల అంశాలపై దౌత్యస్థాయిలో పరస్పరం సంప్రదింపులు జరుపుకుంటూఉండాలని భారత్, జపాన్‌లు అంగీకరించాయి.

ఉభయదేశాలమధ్యఅన్ని స్థాయిలలోను సంబంధాలను పెంపొందించుకోవడం అవసరమని ఉభయదేశాలూ అంగీకరించాయి.

అమెరికా, చైనా చర్చలు ముగిసిన సందర్భంలో భారత్, జపాన్ వార్షికసమావేశం జరగడం గమనార్హమని పరిశీలకులు అన్నారు. గత డిసెంబరులోనే ఈ చర్చలు జరగవలసిఉన్నది. రెండునెలల పాటు వాయిదాపడడంవల్ల ఆ చర్చలు ఇప్పుడు జరిగాయి.

అత్యుత్తమ గ్రామసేవకులకు జాతీయ స్థాయి బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 4

అత్యుత్తమ గ్రామసేవక్, అత్యుత్తమ గ్రామసేవిక, అత్యుత్తమ గ్రామాలకు బహుమతులనిచ్చే పథకంవల్ల మంచి ఫలితాలు కన్పించిన దృష్ట్యా, ఈ సంవత్సరం 25వ స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా అత్యుత్తమ గ్రామపంచాయితీకి బహుమతినిచ్చే కొత్త పథకాన్ని భారత ప్రభుత్వం ప్రకటించింది.

అయితే అత్యుత్తమ పంచాయితీగా నిర్ణయించడానికి నాలుగు ప్రమాణాలను నిర్దేశించారు. అవి ఏమంటే ప్రయోజనకరంగా 25ఏళ్ళుగా పంచాయితీ కృషి చేస్తూ వుండాలి, ముఠాలు, తగాదాలు లేని పంచాయితీ అయిఉండాలి, ఎన్నికలు సక్రమంగా జరుగుతూ ఉండాలి. గ్రామాభివృద్ధికి సాధ్యమైనంత మేరకు వనరులను సమకూర్చ గలిగి ఉండాలి.

మొదట్లో ఈ పోటీ రాష్ట్రస్థాయిలోనూ, తర్వాత జాతీయ స్థాయిలోనూ నిర్వహిస్తారు. జాతీయస్థాయిలో మొదటి బహుమతి రూ. 5వేలు, రెండవ బహుమతి రూ. 3వేలు ఇస్తారు. రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వెయ్యిరూపాయలు, రెండవ బహుమతి రూ. 5వందలు, మూడవ బహుమతి రూ. 3వందలు ఇస్తారు. కేంద్ర పాలిత ప్రాంతంలో మొదటి బహుమతి వెయ్యిరూపాయలు, రెండవ బహుమతి రూ. 5వందలు ఇస్తారు.

కరాచీ రేవు కార్మికుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, మార్చి 4 (యు.ఎన్.ఐ)

సమ్మెచేస్తున్న ఓడరేవుకార్మికులు, డాక్ కార్మికులు నేటి ఉదయంనుండి మరల పనికి హాజరైనారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

మాములుగా ఓడలకు సరుకు ఎక్కించడం ఓడలనుండి సరకులు దించడం ఇత్యాదికార్యక్రమాలు తిరిగిప్రారంభమైనాయని పాక్ రేడియో తెలియజేసింది.

కరాచీ ఓడరేవు, డాక్ కార్మికులు దాదాపు 15 వేల మంది ఈనెల 1 నుండి సమ్మెచేస్తున్నారు.

శ్రీకృష్ణ ద్వైపాయన ఆశ్రమంలో యజ్ఞం

హైదరాబాద్, మార్చి 4

కూకట్‌పల్లిలోని శ్రీ జగద్గురు శ్రీకృష్ణ ద్వైపాయన ఆశ్రమములోని శ్రీ తిరుమల వేంకటపద్మావతీ ఆలయంలో గతనెల 6వ తేదీనుండి యీనెల 17వతేదీ వరకు యజ్ఞం జరుగుతున్నది.

ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యం సాగిస్తున్నదని గోపాలన్ ఆరోపణ

విజయవాడ మార్చి 4 (యు. ఎన్. ఐ)

"కాంగ్రెస్ సాగిస్తున్న గుండాయిజం, పోలీసుల దౌర్జన్యంవల్ల అనేక ప్రాంతాలలో ఎన్నికల వాతావరణం కలుషితమైనదని పశ్చిమ బెంగాల్‌లో వారి చర్యలు దాదాపు ఫాసిస్టు రూపంగా ఉన్నాయని" మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ విమర్శించారు.

తాను మైసూరు, మహారాష్ట్ర, బీహార్, బెంగాల్ రాష్ట్రాలలో పర్యటించానని ఈ చోట్ల ఎన్నికలు స్వేచ్ఛాయుతంగాను, న్యాయమైన రీతిలోను జరగగుండా [illegible] ఒడిన పరిస్థితులపట్ల తనకు ఎంతో ఆందోళన కలిగిందని శ్రీ గోపాలన్ అన్నారు.

ఓటర్లను కొనుగోలుచేసేందుకు కాంగ్రెస్ డబ్బు విపరీతంగా ఖర్చు చేస్తున్నదని సారాపోయిస్తున్నదని ఆయన ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఛాత్రా పరిషత్, (విద్యార్థి కాంగ్రెస్) యువజన కాంగ్రెస్, సి.ఆర్.పి. దళాలు "దాదాపు ఫాసిస్టులవలె వ్యవహరిస్తూ భీతావహాన్ని సృష్టిస్తున్నాయని" ఆయన అన్నారు

"దాని క్రూరంగా దాడులు సాగిస్తున్నప్పటికీ మేము ఆత్మవిశ్వాసంతోఎన్నికలలో పాల్గొంటున్నాం. కేవలం పశ్చిమ బెంగాల్, త్రిపురలలో మాత్రమే కాంగ్రెస్ గట్టి సవాల్ ఎదుర్కొంటోందని" ఆయన అన్నారు.

"నల్గొండజిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటర్లను తుపాకులతో బెదిరిస్తున్నారని, తమ పార్టీ కార్యకర్తలను కొడుతున్నారని తెలిసినపుడు తనకు ఆశ్చర్యంకలిగినదని" ఆయన చెప్పారు

పాలేరు, మధిర నియోజకవర్గాలలో కాంగ్రెస్ గుండాయిజం గురించి, పోలీసులు అన్యాయంగా వ్యవహరించడం గురించి గంధసిరి, గుడిమళ్ళ గ్రామం ప్రజలు తమపార్టీ ఎన్నికల ప్రచారం సందర్భంగా తనకు తెలియజేసారని ఆయన వివరించారు

పశ్చిమబెంగాల్‌లో గతనాలుగుసంవత్సరాలలోను దాదాపు 700 హత్యలు జరిగాయని, హత్యచేయబడినవారిలో ఎక్కువమంది మార్క్సిస్టుపార్టీ అనుచరులేనని ఆయన అన్నారు.

హత్యలు సాగించే విధానాన్ని, అపకారవాదాన్ని అనుసరిస్తున్నదికాంగ్రెస్‌పార్టీయే గాని, మార్క్సిస్టుపార్టీ కాదని బెంగాల్‌లో జరిగిన సంఘటనలురుజువు చేసాయని ఆయన అన్నారు.

ఇతర దేశాలలో విద్యాభ్యాసానికి రోటరీ స్కాలర్‌షిప్

హైదరాబాద్, మార్చి 4

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని రోటరీ క్లబ్బులతో కూడిన రోటరీ 315వ జిల్లా, ఒకసంవత్సరంపాటు విదేశాలలో గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసానికై ఉపకారవేతనం మంజూరు చేయడానికి ఒక అభ్యర్థిని ఎంపిక చేస్తుంది.

జిల్లా గవర్నర్ శ్రీ వి. శ్రీనివాస్ (నాగపూర్) యీ విషయం ప్రకటిస్తూ అంతర్జాతీయ సదవగాహన పెంపొందించడమే యీ ఉపకారవేతనం ప్రధాన లక్ష్యమనిచెప్పారు. ఎంపిక చేసిన అభ్యర్థి ఒక సంవత్సరం పాటు ఇతర దేశాలలో విద్యాభ్యాసం చేస్తారు. ఈకాలంలో ఆయన ఉభయదేశాల మధ్య సుహృద్భావం పెంపొందించడానికి దోహదం చేస్తారని శ్రీ శ్రీనివాసన్ అన్నారు.

20-28 సంవత్సరాల మధ్య వయస్సుగల గ్రాడ్యుయేట్లు యీ నెల 15వ తేదీలోగా యీ ఉపకార వేతనం కోసం సమీపంలోని రోటరీక్లబ్‌కు దరఖాస్తు పంపించుకోవచ్చు. రానుపోను ప్రయాణ ఖర్చులు, ట్యూషన్‌ఫీజు భోజనం వసతి, పైఖర్చులకు అయ్యే మొత్తాన్ని రోటరీక్లబ్ చెల్లిస్తుంది. రిజర్వుబ్యాంక్ ఆమోదించిన ఏ విద్యారంగంలో నైనా విదేశాలలో విద్యాభ్యాసానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు పంపించవచ్చు.

రోటరీజిల్లా కమిటీ అభ్యర్థిని ఎంపిక చేస్తుంది.

ఎమ్.ఎ. ఫైనల్ పరీక్షలు ఏప్రిల్ 17వతేదీకి వాయిదా

హైదరాబాద్, మార్చి 4

ఈనెల 18, 27 తేదీలనుండి ప్రారంభంకావలసియున్న ఎమ్. కామ్. ఎం.బి.ఎ. ఎం. ఏ. (ఫైనల్) పరీక్షలు వాయిదా వేశామనీ వాటి నన్నింటినీ ఏప్రిల్ 17 నుండి ప్రారంభమౌతాయనీ ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్ష నిర్వహణ విభాగం తెలియజేసింది.

దొంగ కరెన్సీనోట్ల కేసు కొట్టివేత

భీమవరం, మార్చి 4

1969వ సంవత్సరములో సేవపరిశోధక శాఖ పెద్ద ఎత్తులో పట్టుకొన్న దొంగ కరెన్సీ నోట్ల కేసు యిటీవల నర్సాపురం సబ్‌జడ్జి కోర్టులో కొట్టివేశారు. ఈ కేసులో మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ సుంకర శ్రీరామమూర్తి, ఆకుల మహంకాళి, తోట రంగారావులపైన కేసు నమోదు చేయబడింది క్రింది కోర్టులో కొంతమంది సాక్షులు ప్రోసిక్యూషన్‌కు వ్యతిరేకముగా సాక్ష్యము యిచ్చారు.

శస్త్ర చికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు



బలహీనత, మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తినుకొనుట వలన అబ్బు వయముగాక విసుగు చెందిన యెడల వెంటనే 20 సంవత్సరముల అనుభవంతో ప్రఖ్యాతి గాంచిన డా రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) స్వీయ ఒనును సంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు

నరముల యొక్క బలహీనత మందు వల్లనే గాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా బాగు చేయబడును దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు సంప్రదించు సమయం ఉదయం గం 8-00 నుండి 1-00 సాయంత్రం గం. 4-00 నుండి 9-30 వరకు

DR. RAI

రాయ్ మెడికల్ హాల్

(1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్ మనోహర్ టాకీస్ సమీపమున)

సికిందరాబాద్ ఫోన్: 72184

పోయిరాగదవమ్మ, పోయిరావమ్మ తల్లడిలు నీపతి దాహము తీర్చ.

మీ అద్దము యొక్క కుడి మూల
ఈ స్కోర్ కార్డు అంటించండి.
సూపర్ స్విష్ బ్లేడు మీ కిచ్చిన క్షవరాలను
దానిపై గుర్తు పెట్టండి.

1	2	3	4	5	6
7	8	9	10	11	12
13	14	15	16	17	18
19	20	21	22	23	24
25	26	27	28	29	30

ఏ ఇతర పోల్చదగిన బ్లేడు కంటే కూడా సూపర్ స్విష్ ఎక్కువ క్షవరముల నిస్తుందని మీకే తెలుస్తుంది... నున్నగా కూడా.



సూపర్ స్విష్ అంత ఘనమైనది కావటానికి కారణమేమిటి?

బ్లేడ్ టెక్నాలజీలో రెండు అమోఘమైన విజయాలు:

న్యూటెక్స్ 5

కరకు తనాన్ని తొలగించే అద్భుతమైన క్రొత్త రసాయనిక పదార్థము యొక్క పూతను బ్లేడు అంచులపై స్ప్రే చేసే ప్రత్యేక విధానము అవలంబించబడింది. తత్కారణంగా ప్రతి క్షవరములో తరగని మెత్తదనాన్ని సూపర్ స్విష్ బ్లేడు ఇస్తుంది.

హార్డెక్స్ 2

ఈ విప్లవాత్మకమైన సాంకేతిక విధానం బ్లేడు లోహములో అణుసముదాయపు ప్రత్యేక నిర్మాణమూ మరియు మ్యాట్రిక్స్ ట్రాన్స్‌ఫార్మేషనుకు కారణమైంది. తత్ఫలితంగా బ్లేడు అదనపు గట్టితనం కలిగి బ్లేడు అంచులు దెబ్బ తినకుండా ఉంటాయి. అందుచేత సూపర్ స్విష్ బ్లేడు మీకు దీర్ఘకాలం నున్నని క్షవరాలను ఇస్తుంది.

SUPER Swish STAINLESS STEEL

ఉత్పత్తి చేయువారు: పెంటాన్ శేవర్ బ్లేడ్ కం.

పంపిణీదారులు: హోమ్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ సర్వీస్, 18, వాల్‌చంద్ హీరాచంద్ మార్గ్, బొంబాయి-1.

MCM/CL/48 tel

10-3-72 శుక్రవారం రోజు గొప్ప విడుదల

కడుపుబ్బ నవ్వించే హాస్యరస చిత్రం

ఆర్.ఎస్. ప్రొడక్షన్స్

'యార్ మేరా' (ఈస్ట్‌మన్‌కలర్)

జితేంద్ర, తాజీ, నాజిమ, హెలెన్,
మన్‌మోహన్ జయంత్. అరుణసబ్‌దేవ్
నానాపాల్సీకర్

దర్శకత్వం: ఆత్మారాం
సంగీతం: శంకర్ జైకిషన్

దిల్షాద్ లిబర్టీ సుధ
హిమాయత్‌నగర్ బషీర్‌బాగ్ కాచిగూడ

సంగీత్ - సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్:
నేటినుండి దిల్షాద్: ఉ॥ 11-00 నుండి 1-00 గంట లిబర్టీ: ఉ॥ 11-00 నుండి 1-00 గంట 3-00 నుండి 8-00 గంటలు
రేపటినుండి సంగీత్, సుధ: ఉ॥ 11-00నుండి 1-00గంట సా॥ 4-00 నుండి 6-00 గంటలు

—నోవా ఫిలిమ్స్ రిలీజ్

నేడే అడ్వాన్సుబుకింగ్ ప్రారంభం
సుదర్శన్ ఉ: 11-00 నుండి 1-00 గంట సా: 4-00 నుండి 6-00 గంటలు
ఆటల వేళల్లో

రేపు అడ్వాన్సుబుకింగ్ ప్రారంభం
శ్యామ్, అంజలి : ఆటల వేళల్లో

10-3-72 శుక్రవారం ఉదయం ఆటతో ప్రారంభం

జెమిని సమర్పించు

కలెక్టర్ జానకి

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత, దర్శకుడు: ఎస్. ఎస్. వాసన్: సంగీతం: కుమార్ జమున, జగ్గయ్య. రమాప్రభ, నాగభూషణం, జయంతి-

శుక్ర, శని, ఆది 4 ఆటలు:

సుదర్శన్ (హైదరాబాద్) శ్యామ్ (హైదరాబాద్) అంజలి (సికింద్రాబాద్)
ఉ: 11-30 2-45, 6-15, 9-30 ఉ: 10-30, 2-15 6-15, 9-30

జెమినీ పిక్చర్స్ సర్క్యూట్ (ప్రై) లిమిటెడ్: రిలీజ్

విదేశీ జోక్యాన్ని సహించబోమని ప్రధాని పునః ఘాటన

పాట్నా, మార్చి 4 (పి.టి.ఐ)

భారతదేశం తన అంతరంగిక వ్యవహారాలలో ఏ విదేశం జోక్యాన్ని సహించబోదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనిన్న పునరుద్ఘాటించారు.

ఇతరదేశాలనుండి సూటిగాను, అన్యాపదేశంగాను బెదరింపులు యిప్పటికీ వినబడుతున్నందున, దేశానికి ముప్పుయింకా తొలగలేదనీ, అందువల్ల ప్రజలు సమైక్యంగా ఉండాలని శ్రీమతి గాంధీ ఉద్బోధించారు

ప్రధాని నేటి ఉదయం కలకత్తానుండి బీహార్‌కు వచ్చిన అనంతరం, పూర్నియా, భాగల్‌పూర్, మోంఘీర్, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, మోతిహరి, మరికొన్ని పట్టణాలలో బహిరంగసభలలో ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు

ఇటీవలి యుద్ధంలో పాకిస్తాన్‌పై సాధించిన విజయంవల్ల దేశ ప్రతిష్ఠ పెంపొందినదని చెబుతూ, విజయానికి అల్పసంఖ్యాక వర్గాలవారు తోడ్పడ్డారని ఆమె ప్రశంసించారు.

భారతదేశానికి సహాయంపై మే నెలలో పరిశీలన.

వాషింగ్టన్, మార్చి 4 (పి.టి.ఐ)

భారత దేశానికి సహాయం అందజేసే విషయంపైన, ఋణ భారాన్ని తగ్గించే విషయంపైన మేనెలలో భారత సహాయకసంస్థ చర్చించనున్నట్టు తెలుస్తున్నది.

అప్సర - లాల్‌దర్వాజ
6, 7, 8, 9 తారీఖులు
ఉదయం 11-30 గం.

స్త్రీ జన్మ

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, అంజలి, ఎల్. విజయలక్ష్మి గీతాంజలి, కృష్ణ, కాంతారావు, పద్మనాభం

బాలాజీ - ముషీరాబాద్
నేడే చూడండి
ఉదయం 11-00 గంటలకు

ఉక్కు పిడుగు

తా: కాంతారావు, రాజశ్రీ విజయలలిత, రాజనాల

రేపటి నుండి మర్మయోగి

అగ్రవర్ణాలవారి ఉద్వాసన లక్ష్యంకాదు

బలహీనవర్గాలకు అధిక ప్రాతినిథ్యం ఇవ్వడంపై బ్రహ్మానందరెడ్డి వివరణ

బెంగుళూరు, మార్చి 4 (పి.టి.ఐ)

బలహీనవర్గాలకు అధికంగా ప్రాతినిథ్యం ఇవ్వటం అగ్రవర్ణాలను రాజకీయ రంగం నుండి తొలగించి వేయడానికై ఉద్దేశించినదికాదని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

అగ్రవర్ణాలైన రెడ్డి, కమ్మకులాల అవ్వడంవల్ల కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్లు నిరాకరించటంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ విజయావకాశాలు కుంటుపడతాయనే భావన సరియైనదికాదని ఆయన అన్నారు.

ప్రభుత్వ అధికారాలలో బలహీన వర్గాలకు సరియైన ప్రాతినిథ్యం కల్పించటమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యమని ఆయన అన్నారు

బెంగుళూరు సమీపంలో తెలుగువారు హెచ్చుగా ఉన్న ప్రాంతాలలో అనేకచోట్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికల సభలలో ప్రసంగించి ఇక్కడికి వచ్చారు.

తెలంగాణా ఉద్యోగులకు ప్రత్యేక సచివాలయం అవసరం'

టి. ఎన్. జి. వోల సంఘం అధ్యక్షుని సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 4

తెలంగాణా ఉద్యోగుల సర్వీసు సమస్యలపట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉపేక్షాభావం, అనిశ్చితవైఖరివల్ల ఈ ఉద్యోగులు ఎంతో ఆందోళన చెందుతున్నారని తెలంగాణా ఎన్.జి.వోల సంఘం అధ్యక్షుడు శ్రీ కె రామకృష్ణారెడ్డి అన్నారు. ముల్కీ-నిబంధనలు చెల్లుబాటు అయినంతకాలం ప్రభుత్వం వాటిని అమలు జరపడానికి యత్నించనేలేదని ఆయన అన్నారు

1969లో ప్రజా ఆందోళనకు తెలంగాణా ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్న విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరవి పోకూడదని ఆయన అన్నారు. ఇటువంటి ఆందోళనలు తిరిగి తలఎత్తకుండా ఉండాలంటే ప్రభుత్వం తెలంగాణా ఉద్యోగుల సమస్యలను సక్రమంగా పరిష్కరించాలని ఆయన అన్నారు.

ప్రాంతాలవారీగా సర్వీసుల విభజన విషయంలో నిర్మాణాత్మకమైన చర్చలు గైకొనడంలేదని ఆయన విమర్శించారు

తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్ర ఉద్యోగులను బదిలీలగురించి పరిశీలిస్తామని అంటున్నప్పటికీ ఈ విషయంలో ఇంతవరకు ఏమీజరగలేదని ఆయన అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగులు ఒకే సచివాలయంలోను, ఒకే డైరెక్టరేట్‌లోను పని చేయటం అసాధ్యమని అందువల్ల తెలంగాణ ఉద్యోగులకు ప్రత్యేక సచివాలయాన్ని ప్రత్యేక డైరెక్టరేట్‌లను, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు అలా కాని పక్షంలో తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక తెలంగాణా ఏర్పాటే మార్గమని తెలంగాణా ఉద్యోగులు భావించవలసివస్తుందని ఆయనఅన్నారు

మినార్‌పల్లిలో 'అమీర్‌అలీనగర్'కు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 4

బోధన్ తాలూకాలోని మినార్‌పల్లి గ్రామంలోనిర్మించిన "అమీర్‌అలీనగర్" కాలనీకి ఈ నెల 1 వ తేదీన లక్ష్మీపూర్ పెట్టె ప్రభుత్వ సమ్మతితో శ్రీ ఎన్ భగవాన్‌దాస్ ప్రారంభోత్సవం చేసారు. ఈ కాలనీకి స్థలాలను అమీర్ అలీ అనే పంచాయితీరాజ్ ఇంజనీరింగ్‌సూపర్‌వైజర్‌నర్వే చేస్తున్నప్పుడు కొందరు ఆక్రమణదారులు ఆయనను హత్యచేసారు. అమీర్ అలీ స్మృత్యర్థం కాలనీకి ఆయన పేరు పెట్టారు

ఈ కాలనీని షెడ్యూల్డ్ కులాలు, తెగలు వెనుకబడిన తరగతుల సహకార గృహ నిర్మాణ పథకం క్రింద నిర్మించారు

వచ్చే ఏడాది ఈ పథకానికి మరిన్ని నిధులను కేటాయించేందుకు శ్రీ భగవాన్‌దాస్ వాగ్దానం చేసారు

ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 10 కోట్ల రూపాయల ఖర్చుతో 55 వేల ఇళ్ళు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో 29 వేల గృహాలను తెలంగాణాలో నిర్మిస్తారు నిజామాబాద్‌లో 1600 గృహాలు నిర్మిస్తారు సహకార గృహ నిర్మాణ సంఘాల సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె.ఆర్ వేణుగోపాల్ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె ఎ. సూర్యకూడా ఉత్సవానికి హాజరయ్యారు శ్రీ లాలయ్య అతిథులకు స్వాగతం చెప్పారు

బొంతపల్లి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవం

హైదరాబాద్, మార్చి 4

మెదక్‌జిల్లా నర్సాపూర్ తాలూకాలోని బొంతపల్లి వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 5వ తేది నుండి 12వ తేదీ వరకు జరుగుతాయి

5వ తేదీన ధ్వజారోహణం 6వ తేదీన అశ్వవాహనసేవ 7వ తేదీన హంసవాహనసేవ 8వ తేదీన గజవాహనసేవ 9వ తేదీన భృంగీశ్వరసేవ, 10న బిల్వదళోత్సవం, 11నరథోత్సవం లంకాదహనం, 12నదోపసేవ జరుగుతాయి

ప్రతిరోజు శివగీతా పారాయణం, హరికథలు సంగీత కచేరీలు కూడా ఏర్పాటు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ [illegible] న్నారు.

నేడే చూడండి నేడే చూడండి

జుగల్ ప్రొడక్షన్స్ సమర్పించు

"ఖోజ్" (ఈస్ట్‌మన్‌కలర్)



నిర్మాత దర్శకుడు: జుగల్‌కిషోర్ సంగీతం: ఉషాఖన్నా

ఫరీదాజలాల్ దీపక్‌కుమార్. శత్రుఘ్నసిన్హా. జయశ్రీ. టి. కె ఎన్ సింగ్, మాస్టర్ హీరాలాల్.

నేడు 4 ఆటలు: 12-30 3-30, 6-30 9-30

లత (హైదరాబాద్) బసంత్ (కాచిగూడ) అప్సర (కాలిబండ) కల్పన (కవాడిగూడ) మినర్వా (సికింద్రాబాద్)

అడ్వాన్స్ బుకింగ్
లత: ఉ: 11-00 నుండి 1-00 గంట సా: 4-00 నుండి 6-00 గంటలు
ఇతర థియేటర్లలో ఆటల వేళలో

రషీద్ మెహతా అండ్ కంపెనీ రిలీజ్

35వ సంయుక్త వారం

బాలాజీ చిత్రమందిర్
ముషీరాబాద్
రోజూ: 2-30 6-00 9-30

ఆనంద్ (సిర్పూర్ కాగజ్‌నగర్) శ్రీనివాస్ (జనగామ) శ్రీనివాస్ (రామవరం)

ప్రత్యేకాకర్షణ:
మద్రాసులో ప్రేమనగర్ శతదినోత్సవ సందర్భంలో నటీనటులు సాంకేతిక బృందం పాల్గొన్న ఫీచర్ ప్రదర్శిస్తున్నారు.

ఆకాశవాణి

సోమవారం 6-3-1972

హైదరాబాద్-ఎ
405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 ఎస్.బాలచందర్-వీణ 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులోవార్తలు 7-15 దేశభక్తిగేయం 7-20 వార్తావ్యాఖ్య 7-30 సంస్కృతపాఠం 7-45 చిత్రసీమ 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 షేక్ హుస్సేన్ సాహెబ్:క్లారినెట్ 9-00 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమం 1-10వాద్యగోష్ఠి 1-30 డి రామలింగం 1-59 వాతావరణ సూచన 2-00 ఆంగ్లంలో వార్తలు 2-10 ఉన్నత పాఠశాలలకు 2-30 సమాప్తి

ప్రసారము 3

సా॥ చల్లపల్లి సీతాదేవి 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామసీమలు 7-00 అనగఅనగ కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇల్లూ వాకిలి 7-30 మీరుకోరిన పాటలు 8-00 వినాన తరంగిణి 8-15 షేక్ హుస్సేన్ సాహెబ్:క్లారినెట్ 8-45హిందీలో వార్తలు 9-00 ఆంగ్లంలో వార్తలు 9-30 జానపద గేయాలు 9-45 రసమయి 10-00 గానసుధ 10-30జనగణమన ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి
217.4 M (1380 kHz)

ప్రసారము 1

6-30 వందేమాతరం 6-40 ఈశ్వర అల్లా తేరేనాం 7-00 హిందీలో వార్తలు 7-02 విరామ సంగీతం యువవాణి 7-05 రేడియో కళాశాల 7-30 నేటి కార్యక్రమం 7-35హిందూస్తానీ సంగీతం 7-50 సన్ను గురించిన నిజం ప్రసంగం 8-00 కర్ణాటక సంగీతం 8-15 విరామ సంగీతం 8-20 చిత్రసీమ 8-50 ఉర్దూలో వార్తలు 9-00 ఎ.ఎ మహారాజ్:సితార్ 9-30 ప్రసారసమాప్తి.

ప్రసారము 2

మ॥ 2-00ఓంకార్‌నాథ్‌ఠాకూర్ 2-10 హిందీలో వార్తలు 2-20 విల్మిగానే 2-30 మరాఠీ కార్యక్రమము 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5-30 హిందుస్తానీ సంగీతం 6-05 హిందీలో వార్తలు 6-10 పాశ్చాత్య సంగీతం 6-40 చిత్రసీమ 7-00 హిందీలో వార్తలు 7-02 మా కార్యక్రమము 7-05 జానపద గేయాలు 7-20 మణిపుంజరి తెలుగులో కదంబకార్యక్రమం 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 రసూలన్‌బాయి 8-25ఎ.ఎ మహారాజ్:సితార్ 8-45 హిందీలో వార్తలు 9-00 విల్మిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమము) 10-30 జనగణమన, ప్రసార సమాప్తి.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
4-3-72

తెల్లజొన్నలు	93-00	100-00
చప్పి "	84-00	85-00
పచ్చ "	80-00	82-00
పసుపు	140-00	180-00
కందులు	105-00	110-00
ఎర్రకందులువిస్సవి	95-00	100-00
పెసలు	155-00	160-00
మినుములు	170-00	180-00
శనగలు	103-00	108-00
ఉలవలు	68-00	71-00
బెల్లము	112-00	150-00
సజ్జలు	60-00	70-00
త్రైదలు	80-00	81-00
మొక్కజొన్నలు	74-00	75-00
మిర్చి	190-00	300-00
చింతపండు	95-00	165-00
ఎల్లిగడ్డ	55-00	70-00
ఉల్లిగడ్డ	35-00	42-00
గోధుమలు	96-00	110-00
కుసుమలు	90-00	93-00
నువ్వులు	240-00	300-00
ఇలాతి పలుకులు పెద్దవి	190-00	200-00
ఆముదాలు	119-00	120-00
పెద్ద కందిపప్పు	168-00	171-00
చిన్న కందిపప్పు	146-00	155-00
మినప పప్పు	253-00	255-00
పెసర పప్పు	204-00	208-00
శనగ పప్పు	130-00	132-00
సిరిశనగ పప్పు	210-00	220-00
ధనియాలు	130-00	155-00
ఇలాతికాయ	128-00	130-00
కొత్త సాంబలు	130-00	135-00
పాత సాంబలు	160-00	160-00

సంయుక్త వారం

ప్రభాత్ - హైదరాబాద్ అలంకార్ - సికింద్రాబాద్
రోజు 3 ఆటలు 2-30. 6-00 9-30
సుందర్ ఖమ్మం నటరాజ్ మహబూబ్‌నగర్ లక్ష్మీ వరంగల్ తదుపరి మార్పు: రమేష్ నిజామాబాద్

విజయవంతమైన 11వ సంయుక్తవారం

ఎన్నికల ముందు నాయకులు మీ యింటిముందు ఆ తరువాత మీరు వారి గేటు ముందు—తుగ్లక్

స్కైలైన్ (బషీర్‌బాగ్) ప్యారడైజ్ (ఏయిర్‌పోర్ట్, సికింద్రాబాద్) జి.ఆర్. టాకీస్ (హుస్సేనిఆలం) పిక్చర్‌ప్యాలస్ (నిజామాబాద్)
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—శ్రీ వెంకటేశ్వర మూవీస్‌రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి



ఎ ఎస్ ఆర్ పిక్చర్స్

పిల్లా-పిడుగా?

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత: పింజల నాగేశ్వరరావు
దర్శకత్వం: కె ఎస్ ఆర్ దాస్

రామకృష్ణ, జ్యోతిలక్ష్మి, హెలెన్, విజయశ్రీ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి



దీపక్ (హైదరాబాద్) శామ్ (హైదరాబాద్) చిత్రాణి (సికింద్రాబాద్)
నేడు, 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30.

దుర్గాకళామందిర్ (వరంగల్) వెంకటలక్ష్మి (ఖమ్మం) భారత్ (కరీంనగర్) భారత్ (మహబూబ్‌నగర్) తదుపరి మార్పు పిక్చర్‌ప్యాలెస్ (నిజామాబాద్)

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry